
శుక్రవారం
21•6•2019
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 8 • సంచిక 357
• పేజీలు: 16 + 16

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW.NTNEWS.COM
/NTDAILYONLINE








PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD



# ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకం భారతదేశానికి గర్వకారణం - తెలంగాణ వరదాయిని కాళేశ్వరం బహుళార్థ సాధక ఎత్తిపోతల పథకం





శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారు
గౌ॥ గవర్నర్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్



శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ గారు
గౌ॥ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర



శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు
గౌ॥ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

ముఖ్య అతిథులుగా పాల్గొంటుండగా

## శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

గౌ॥ ముఖ్యమంత్రి, తెలంగాణ గారు చేతుల మీదుగా

## కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నేడే ప్రారంభోత్సవం

తేది: 21 జూన్ 2019, సమయం: ఉదయం 10.30 గంటలకు,
స్థలం: మేడిగడ్డ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.

**శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ గారు సాగించిన భగీరథ ప్రయత్నం ఫలించి, బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టు నేడు ప్రారంభం కావడం తెలంగాణ ప్రజలందరికీ పండుగ రోజు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం నిర్మించిన రికార్డు సృష్టించడం భారతదేశానికి గర్వకారణం.

అంతర్రాష్ట్ర వివాదాలను స్నేహభావంతో పరిష్కరించుకుని,
కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు సాధించి,
అడ్డంకులన్నింటినీ చాకచక్యంతో అధిగమించి,
కేవలం మూడేళ్ళ అతి స్వల్ప వ్యవధిలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన
బహుళార్థ సాధక ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నేడే జాతికి అంకితం



### కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా...

- 45 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందుతుంది
- ప్రతీ ఇంటికి ప్రతీ రోజు సురక్షిత మంచినీరు అందించే 'మిషన్ భగీరథ' పథకానికి అవసరమైన నీటి సరఫరా జరుగుతుంది.
- కోటి జనాభా కలిగిన హైదరాబాద్ మహానగరానికి ప్రతీ రోజు మంచినీరు అందుతుంది
- రాష్ట్ర వ్యాప్తంగా వేలాది పరిశ్రమలకు కావాల్సిన నీటిని అందిస్తుంది
- జల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది

### భారతదేశ నీటి పారుదల రంగం చరిత్రలో కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టిస్తున్న కొత్త రికార్డులు

- ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 139 మెగావాట్ల గరిష్ట సామర్థ్యం కలిగిన పంపులు
- ప్రపంచంలోనే అతి పొడవైన 203 కిలోమీటర్ల సొరంగ మార్గం
- ఒక రోజుకు రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోయగలిగిన ప్రాజెక్టు మొత్తం ప్రపంచంలో కాళేశ్వరం ఒక్కటే. వచ్చే ఏడాది నుంచి మూడు టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి
- ఒకే ఒక ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు మంచినీరు, వందలాది పరిశ్రమలకు నీరు అందించడం ప్రపంచంలో ఇదే ప్రథమం
- గోదావరి నీటిని 92 మీటర్ల ఎత్తు నుండి వివిధ దశల్లో నీటిని ఎత్తిపోసి, ఎక్కడికక్కడ ఆయకట్టుకు నీరందిస్తూ, చివరికి 618 మీటర్ల ఎత్తు వరకు నీటిని పంపడం ఇదే ప్రథమం.

### 92 మీటర్ల నుంచి 618 మీటర్ల దాకా దశల వారీ ఎత్తిపోతలు

| ప్రాంతం | ఎత్తు (మీటర్లలో) | లిఫ్టు చేసే ఎత్తు (మీటర్లలో) | నీటి వినియోగం (టి.ఎం.సి.లలో) |
|---|---|---|---|
| మేడిగడ్డ | 92 | | 16.7 |
| ఎల్లంపల్లి | 148 | 56 | 75 |
| మిడ్ మానేరు | 318 | 170 | 25.873 |
| శ్రీరాం సాగర్ | 332.54 | 14.54 | 200 |
| మలక్ పేట్ | 432.50 | 127.5 | 8.6 |
| అనంతగిరి | 397 | 95 | 3 |
| రంగనాయక్ సాగర్ | 490 | 117 | 11 |
| మల్లన్న సాగర్ | 557 | 103 | 108 |
| కొండ పోచమ్మ సాగర్ | 618 | 120 | 29 |

నీటి పారుదల శాఖ
తెలంగాణ ప్రభుత్వం

జారీ చేయువారు: కమీషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


జై తెలంగాణ
జై కేసీఆర్
కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఆహ్వానం
తెలంగాణ జలస్వప్నం సాకారం..
సుస్వర స్వర్ణాభరణ శోభితం..
కాళేశ్వర ముక్తీశ్వరుడు మురిపెంగా మెరువంగా
ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించిన
అపూర్వ జలదృశ్యం ఆవిష్కరణ
ఇక తెలంగాణ బతుకుల్లో నిత్యమెతుకు పండుగ
తెలంగాణ కోటి ఎకరాల మాగాణంలో
కాళేశ్వరంతో మెరువగ
ప్రపంచ సాగునీటి ప్రాజెక్టుల చరిత్రలో
కాళేశ్వర ప్రాజెక్టు సరికొత్త రికార్డును సృష్టించి
నేడు ప్రారంభోత్సవం జరుపుకుంటున్న
శుభవేళ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు
జలహారతి, దేశ నలుమూలల నుండి
ఈ అపూర్వ ప్రారంభోత్సవానికి
విచ్చేస్తున్న అతిరథులకు
స్వాగతం-సుస్వాగతం
గౌ॥ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు,
C5
Infra Pvt. Ltd.
CHENNADI NISHANTH
Managing Director

శుక్రవారం
21•6•2019
కరీంనగర్

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

PUBLISHED FROM KARIMNAGAR | HYDERABAD | WARANGAL | KHAMMAM | NALGONDA | MAHABUBNAGAR | NIZAMABAD






గురువారం పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

## జమిలి ఎన్నికలు తక్షణావసరం

- ప్రతి పౌరునికి సాధికారత కల్పిస్తాం
- జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం
- అవినీతి ఏ రూపంలో ఉన్నా సహించం
- వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడి
- పార్లమెంట్‌నుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

8



## ఉద్యమ దశ, దిశ నిర్దేశకుడు

నేడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

ప్రత్యేక వ్యాసం 6వ పేజీలో

## రాజ్యసభలో టీడీపీ ఖల్లాస్

9

బీజేపీలో చేరిన నలుగురు ఎంపీలు

## నేడు నైరుతి రాక

7

మరో రెండ్రోజుల్లో రాష్ట్రంలో విస్తరించే అవకాశం

మూడ్రోజులపాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు



# కాళేశ్వర గంగ పొంగేది నేడే

- మేడిగడ్డ బరాజ్ వద్ద నీటిని విడుదల చేయనున్న సీఎం కేసీఆర్
- ఆపై కన్నెపల్లి పంపుహౌస్‌లో మోటర్ల ద్వారా నీటి విడుదల
- తాడేపల్లి నుంచి మేడిగడ్డకు నేరుగా ఏపీ సీఎం జగన్
- నాందేడ్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్
- వివిధ నిర్మాణాల వద్ద మంత్రుల పూజలు
- విలేజ్‌లుక్‌తో మేడిగడ్డ బరాజ్ హోమశాల
- బరాజ్‌లో రెండు అడుగులకు చేరిన నీటినిల్వ
- వెట్‌రన్ ప్రారంభానికి కన్నెపల్లి మోటర్లు రెడీ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు ఎర్రబెల్లి, ఈటల
- మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించిన సీఎస్ జోషి
- రామడుగు, మేడారం సందర్శించిన బ్యాంకర్ల బృందం
- వాడవాడలా సంబురాలకు సిద్ధమైన తెలంగాణ

### చారిత్రక ఘట్టానికి ముస్తాబైన గోదావరి తీరం



మేడిగడ్డ పంప్‌హౌస్



బాహుబలి మోటర్లు

**మరికొన్ని** గంటల్లో తెలంగాణ యవనికపై మహా జలదృశ్యం ఆవిష్కారమవుతున్నది. పాతాళ గంగమ్మ ఉరికురికి.. ఉబికుబికి.. పైపైకి ఎగిసిపడే క్షణంకోసం యావత్ తెలంగాణ సమాజం ఆత్రంగా ఎదురుచూస్తున్నది. ఏ నీళ్ల కోసం ఏండ్ల తరబడి కొట్లాడినమో.. ఆ నీళ్లను రెండున్నరేండ్ల స్వల్ప కాలంలోనే సాధించుకొన్న అపూర్వ సందర్భమిది. తడారిపోయిన తెలంగాణ బీడుభూములు గోదారమ్మ తాకిడితో పులకించిపోనున్నాయి. ఇక నీటికోసం తండ్లాట పడాల్సిన పనిలేదు. ఈరోజు తెలంగాణ సమాజానికి నిజమైన పండుగరోజు.. తెలంగాణ రైతు దశాబ్దాల తరబడి పడిన గోస తీరుతున్న రోజు. మన కాలపు భగీరథుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్వప్నించి.. అతి తక్కువ కాలంలోనే అనితర సాధ్యమైన ఆ స్వప్నాన్ని సాకారంచేసుకొని మన జాతికి భారీ ప్రాజెక్టును సమర్పణంచేస్తున్న అద్భుతఘట్టం మరికొన్ని గంటల్లోనే సాక్షాత్కరించనున్నది. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకం కాళేశ్వరం రికార్డుస్థాయిలో నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ఉదయం 10.30 గంటల సమయంలో గవర్నర్, ఇరుగుపొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో నీటిని విడుదలచేయనున్నారు. ఈ చారిత్రాత్మక సన్నివేశంలో యావత్ తెలంగాణ ప్రజానీకం సంబురంగా పాలుపంచుకుంటున్నది. గ్రామగ్రామాన రైతులు, ప్రజలు వేడుకలకు సిద్ధమయ్యారు.

**హైదరాబాద్/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**

తెలంగాణవ్యాప్తంగా నేడు చారిత్రక కాళేశ్వర సంబురం. సంవత్సరంలో అత్యధిక పగటి సమయం ఉండే రోజుగా ప్రసిద్ధి చెందిన ఈ జూన్ 21.. తెలంగాణ రైతాంగంతోపాటు దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైన రోజు. సీఎం కేసీఆర్ ముందుగా నిర్ణయించిన ప్రకారం శుక్రవారం ఉదయం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. గోదావరితీరం అన్నిరకాలుగా ముస్తాబైంది. జయశంకర్

మిగతా 4వ పేజీలో

## తెలంగాణ గడ్డపై గంగావతరణం

5



### గలగలా గోదారి కదలి వస్తుంటేను..

ప్రత్యేక కథనం
ట్యాబ్లాయిడ్ సెంటర్ స్ప్రెడ్‌లో









## కాళేశ్వరం.. తెలంగాణకు జీవధార



ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రూపకల్పన చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం. మూడు బరాజ్‌లు, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాళ్లు. 203 కిలోమీటర్ల టన్నెళ్లు, 20 లిఫ్టులు, 19 పంప్‌హౌస్‌లు, 20 రిజర్వాయర్లు మొత్తం 147 టీఎంసీల సామర్థ్యంతో 37 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు సాగునీరు అందిస్తుంది. తాగునీటిని 40 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాల కోసం 16 టీఎంసీల నీటిని అందిస్తుంది. సాగునీటి అవసరాలను తీర్చడమే కాదు.. ప్రాజెక్టు వల్ల ఇతరవర్గాల ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతాయి. పర్యాటకం, మత్స్యసంపద పెరుగుతుంది

- టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

## తెలంగాణలో కొత్తశకం



**ప్రాజెక్టులు** అంటే పెండింగ్, దశాబ్దాలపాటు సాగదీత అనే నిర్లక్ష్యాన్ని చెరిపేసి.. మూడేండ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరాన్ని పూర్తిచేసిన ఘనత సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభంతో తెలంగాణలో కొత్తశకం ప్రారంభం కాబోతున్నది. తెలంగాణ ముఖచిత్రం సమూలంగా మారబోతున్నది. భవిష్యత్ తరాలు కాళేశ్వరం ప్రాజెక్టుకు ముందు తెలంగాణ, తర్వాత తెలంగాణ అని గుర్తు చేసుకుంటారు. తెలంగాణ బిల్లు ఆమోదంపొందిన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి సంతోషం మళ్లీ ప్రాజెక్టు ప్రారంభమవుతున్న సమయంలో కలుగుతున్నది. తెలంగాణ గర్వించదగిన ప్రాజెక్టు ప్రారంభంకాబోతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు. ప్రాజెక్టు నిర్మాణంలో శ్రమించిన వారందరికీ ధన్యవాదాలు. - సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి



# కాళేశ్వరానికి ఇంధనం!

### విద్యుత్‌శాఖ భారీ ఏర్పాట్లు
### 100 పంప్‌లను నడిపేలా సబ్‌స్టేషన్లు

**139 మె.వా భారీ మోటర్లకు విద్యుత్ సరఫరా**

- రోజుకు 2 టీఎంసీల ఎత్తిపోత.. 4,992 మెగావాట్ల విద్యుత్ డిమాండ్
- భారీ ఎత్తిపోతలకు 'ఇరుసు'గా విద్యుత్
- 17 సబ్‌స్టేషన్లు.. 1025 సర్క్యూట్ కిలోమీటర్ల ఈహెచ్‌వీ లైన్ల ఏర్పాటు
- 114 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

(ఎక్కల్‌దేవి శ్రీనివాస్)

బీడుబారిన తెలంగాణ భూములను సస్యశ్యామలం చేసేందుకు నిర్మిస్తున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని చరిత్రలో నిలిచిపోయేలా ముందుకు నడిపించడంలో విద్యుత్ అత్యంత ముఖ్యమైన భూమికను పోషించనున్నది. అత్యంత భారీమోటర్ల ద్వారా మేడిగడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతం.. సముద్రమట్టానికి 618 మీటర్ల పైన నీటిని ఎత్తిపోసేందుకు రంగం సిద్ధమయింది. ఇందుకు కావాల్సిన 'ఇంధనం' అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లి. భారీ ఏర్పాట్లను పూర్తిచేసింది.

7 లింకులు, 28 ప్యాకేజీలతోకూడిన ఈ కాళేశ్వరం బృహత్ ప్రాజెక్టు.. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 500 కి.మీ. మేర విస్తరించి ఉన్నది. 1800 కి.మీ. పొడవైన కాలువలతో తెలంగాణ నేలను సస్యశ్యామలం చేయనున్నది. 90 రోజులపాటు రోజుకు 2 టీఎంసీల చొప్పున మొత్తం 180 టీఎంసీల నీటిని గోదావరి నుంచి ఎత్తిపోయడమే లక్ష్యంగా 3 బరాజ్‌లు 15 రిజర్వాయర్లు, 20 లిఫ్టులతో సిద్ధమయింది. ఆ కాళేశ్వరాన్ని నడిపేది.. నడిపించేది మాత్రం విద్యుత్‌శాఖే. ఆసియాఖండంలోనే అత్యంత భారీ మోటర్లను ఈ ప్రాజెక్టులో భాగంగా ఉపయోగించనున్నారు. ఇప్పటివరకు కేవలం 30 మెగావాట్ల సామర్థ్యమున్న మోటర్లను మాత్రమే నడిపించిన చరిత్ర ఉన్నది. ఇప్పుడు ఏకంగా 139 మెగావాట్ల భారీ మోటర్లను ఈ ప్రాజెక్టులో వినియోగించనున్నారు.

### రోజుకు 2 టీఎంసీలు.. 4992 మెగావాట్ల విద్యుత్..

మొదట రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు అవసరమైన 4,992 మెగావాట్ల విద్యుత్ సరఫరాకు అనుగుణంగా.. టీఎస్‌జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా, ఇటు దీర్ఘ, స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్ల మార్గాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏడాది జూలై నుంచి నవంబర్ వరకు అవసరమయ్యే 2000 మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించాల్సిందిగా ఎన్టీపీసీని కోరారు. అత్యంత భారీ మోటర్లు ఉపయోగించే.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అంతరాయంలేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా వ్యవస్థను రూ.2,890 కోట్లతో బలోపేతంచేశారు.



కాళేశ్వరం ప్రాజెక్టుకు విద్యుత్ సరఫరా కోసం ప్యాకేజీ 11లో ఏర్పాటుచేసిన విద్యుత్ సబ్‌స్టేషన్

### 100 పంపులు

ఈ ప్రాజెక్టులో భాగంగా అనేకదశల్లో నీటిని ఎత్తిపోయడానికి వీలుగా 21 మెగావాట్లు, 30 మె.వా., 40 మె.వా., 106 మె.వా., 134.8 మె.వా., 139 మె.వా. సామర్థ్యంతో ఉండే మోటర్లు, పంపులను నడపాల్సి ఉన్నది. దాదాపు 100 పంపులను నడిపించడానికి కావాల్సిన విద్యుత్ సరఫరాకు ట్రాన్స్‌కో అన్ని ఏర్పాట్లుచేసింది. ఇందులోనూ 100 మెగావాట్లకుపైగా సామర్థ్యమున్న పంపులు 22 ఉండటం గమనార్హం.

### 17 సబ్ స్టేషన్లు..
### 1025 కి.మీ. సరఫరా లైన్లు..

కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం పంపులను నిర్వహించేందుకు ట్రాన్స్‌కో 17 ఈహెచ్‌వి సబ్‌స్టేషన్లను నిర్మించింది. 400 కేవీ సబ్‌స్టేషన్లు 6, అలాగే 220 కేవీ సబ్‌స్టేషన్లు 9, ఇంకా 132 కేవీ సబ్‌స్టేషన్లు రెండింటిని.. మొత్తం 17 సబ్ స్టేషన్లను నిర్మించారు. వీటికితోడుగా.. 114 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు. 400/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 51, 220/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 55, 132/11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 8.. మొత్తం 114 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాన్స్‌కో ఏర్పాటుచేసింది.

కాళేశ్వరం ప్రాజెక్టులో వివిధ దశల్లో నీటిని ఎత్తిపోసే విధంగా పంపుహౌస్‌లను ఏర్పాటుచేశారు. సముద్రమట్టానికి దాదాపు 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తాల్సిఉంటుంది. అక్కడి నుంచి గ్రావిటీ కెనాళ్ల ద్వారా తెలంగాణలోని రైతుల భూములకు నీళ్లు చేరుతాయి.

### విద్యుత్ సరఫరా చిత్రం ఇలా..

**మేడిగడ్డ:** కాళేశ్వరం ప్రాజెక్టులో మొట్టమొదటి పంప్‌హౌస్ ఇదే. ఇక్కడ 40 మెగావాట్ల సామర్థ్యంతో నడిచే 11 పంపులను ఏర్పాటుచేశారు. ఇక్కడ మొత్తం 440 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా 220/11 కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు.

**అన్నారం:** ఇక్కడ 40 మెగావాట్ల సామర్థ్యంతో ఉండే 8 పంపులను ఏర్పాటుచేశారు. దాదాపు 320 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా.. 200/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు.

**సుందిల్ల:** ఇక్కడ కూడా 40 మెగావాట్ల సామర్థ్యంతో నీటిని ఎత్తిపోసే 9 పంపులను ఏర్పాటుచేశారు. మొత్తం 364 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా 400/220/11 కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు.

**మేడారం:** ఇక్కడ 124.4 మెగావాట్ల సామర్థ్యంతో ఉండే 7 పంపులను ఏర్పాటుచేశారు. మొత్తం 875 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా 400 కేవీ సబ్ స్టేషన్‌ను నిర్మించారు.

**రామడుగు:** ఆసియాలోనే అత్యంత భారీపంపులను..139 మెగావాట్ల సామర్థ్యంతో మొత్తం 7 పంపులను ఇక్కడ ఏర్పాటుచేశారు. ఇందుకు 977 మెగావాట్ల విద్యుత్ అవసరమని అంచనావేశారు. ఇందుకోసం 400 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు.

**తిప్పాపూర్:** ఇక్కడ 106 మెగావాట్ల సామర్థ్యంతో ఉండే 4 పంపులను ఏర్పాటుచేయగా.. వాటికి 428 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. ఇందుకోసం 400 కేవీ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు.

**చంద్లాపూర్:** ఇక్కడకూడా నాలుగు భారీ పంపులను 134.8 మెగావాట్ల సామర్థ్యం కలిగినవి ఏర్పాటుచేశారు. ఇందుకు 544 మెగావాట్ల విద్యుత్ అవసరం. దీని కోసం 400 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటుచేశారు.

**తుక్కాపూర్:** ఇక్కడ 43 మెగావాట్ల సామర్థ్యంతో పనిచేసే 8 పంపులను ఏర్పాటుచేశారు. ఇందుకు 348 మెగావాట్ల విద్యుత్ సరఫరాకోసం 400 కేవీ సామర్థ్యం ఉన్న సబ్‌స్టేషన్‌ను నిర్మించారు.

### కీలక పాత్ర విద్యుత్‌దే..



అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్టులో 139 మెగావాట్ల సామర్థ్యం ఉన్న భారీపంపులను నిర్వహించేలా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశాం. ఇదొక టీం వర్క్. కిందిస్థాయి కార్మికుడి నుంచి ఉన్నతస్థాయి వరకు అకుంఠిత దీక్ష, అహోరాత్రులు శ్రమ, సీఎం మార్గదర్శనం.. వెరసి బంగారు తెలంగాణ నిర్మాణంలో విద్యుత్ రంగానిది కీలక పాత్ర అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

- దేవులపల్లి ప్రభాకర్‌రావు, సీఎండీ, ట్రాన్స్‌కో, జెన్‌కో

### అహోరాత్రులు శ్రమించాం




సీఎండీ ప్రభాకర్ రావు నేతృత్వంలో మేమంతా అహోరాత్రులు శ్రమించి భారీప్రాజెక్టులోని అతి భారీ విద్యుత్ పంపులను నడిపేందుకు కావాల్సిన విద్యుత్ సరఫరా కోసం ఏర్పాట్లను పూర్తిచేశాం. 17 సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తయింది. ఇదంతా రికార్డు స్థాయిలో కేవలం 2 సంవత్సరాల్లోనే పూర్తిచేయడం మా టీం వర్క్‌కు నిదర్శనం.

- శివాజీ, అధ్యక్షుడు, తెలంగాణ విద్యుత్ ఇంజినీర్ల సంఘం

**ముహూర్తం**



సూర్యోదయం: 5.47 గంటలకు



సూర్యాస్తమయం: 6.49 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం, చతుర్థి రాత్రి 7.10 వరకు, తదుపరి పంచమి, నక్షత్రం: శ్రవణం సాయంత్రం 6.15 వరకు, తదుపరి ధనిష్ఠ, అమృతఘడియలు: ఉదయం 6.44 నుంచి 8.20 వరకు, రాహుకాలం: ఉదయం 10.40 నుంచి 12.18 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 8.23 నుంచి 9.15 వరకు, తిరిగి మధ్యాహ్నం 12.44 నుంచి 1.36 వరకు, వర్జ్యం: రాత్రి 10.44 నుంచి 12.20 వరకు.

# కాళేశ్వర గంగ పొంగేది నేడే

> ఐదోపేజీ తరువాయి...

భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బరాజ్, కన్నెపల్లి పంపుహౌజ్ వద్ద మహ ఘట్టానికి సన్నాహాలు పూర్తయ్యాయి. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడంతోపాటు మేడిగడ్డ, కన్నెపల్లి వద్ద హోమాలు నిర్వహించాలని సంకల్పించడంతో ఆ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా గవర్నర్ నరసింహన్ హాజరుకానున్నారు. మహారాష్ట్ర, ఏపీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొంటున్నారు. మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు కూడా హాజరవుతున్నారు. సీఎం కేసీఆర్ శుక్రవారం ఉదయం ఏడున్నర గంటలకు ఎర్రవెల్లి గ్రామం నుంచి నేరుగా హెలికాప్టర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బరాజ్ చేరుకొంటారు. ఏపీ సీఎం వైఎస్ జగన్.. తాడేపల్లి నుంచి ఉదయం 7.50 గంటలకు హెలికాప్టర్‌లో నేరుగా మేడిగడ్డకు వస్తారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉదయం 8 గంటలకు నాందేడ్ విమానాశ్రయం నుంచి బయలుదేరి బేగంపేట ఎయిర్‌పోర్ట్ చేరుకొని అక్కడినుంచి మేడిగడ్డ బరాజ్‌కు వెళ్తారు. ఉదయం 8.30 గంటలకు మేడిగడ్డ బరాజ్ వద్ద నిర్వహించే పూజాకార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. అనంతరం విశిష్ట అతిథి గవర్నర్ సమక్షంలో ముఖ్య అతిథులతో కలిసి ఉదయం 10.30 గంటలకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బరాజ్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి హెలికాప్టర్‌లో కన్నెపల్లి పంపుహౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 10.50 గంటలకు కన్నెపల్లి పంపుహౌస్‌లోని మోటర్ల ద్వారా నీటి విడుదలచేస్తారు. అనంతరం అతిథులతో కలిసి డెలివరీ సిస్టర్న్ వద్దకు వెళ్లి గోదావరిజలాలు పైపుల ద్వారా ఎగిసిపడే దృశ్యాల్ని వీక్షిస్తారు. ఆ తర్వాత కన్నెపల్లిలోనే సీఎం కేసీఆర్ అతిథులతో కలిసి భోజనంచేస్తారు. ప్రారంభోత్సవంలో భాగంగా కాళేశ్వరం పథకానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కూడా అతిథులు వీక్షిస్తారు.

### వివిధ ప్యాకేజీల్లో మంత్రుల పూజలు

సీఎం కేసీఆర్ మేడిగడ్డ బరాజ్‌తోపాటు కన్నెపల్లి పంపుహౌస్‌లో నీటిని విడుదలచేయనుండగా.. మిగతా కీలక నిర్మాణాల వద్ద రాష్ట్ర మంత్రులు పూజలు నిర్వహిస్తారు. గురువారం సాయంత్రానికే పలువురు మంత్రులు ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. అన్నారం పంపుహౌస్ వద్ద మంత్రి నిరంజన్‌రెడ్డి, సుందిల్ల పంపుహౌజ్ వద్ద మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్యాకేజీ-6లో భాగంగా నందిమేడారం పంపుహౌస్‌లో మంత్రి మల్లారెడ్డి, ప్యాకేజీ-8లో భాగంగా రామడుగు పంపుహౌస్‌లో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పూజలు చేస్తారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నెపల్లి పంపుహౌస్ వద్ద పూజలో పాల్గొంటారు.

### పూర్తయిన ఏర్పాట్లు

ప్రాజెక్టు ప్రారంభానికి ముందు మేడిగడ్డ, కన్నెపల్లి వద్ద నిర్వహించనున్న హోమాలకు తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. మేడిగడ్డ బరాజ్ వ్యూపాయింట్ వద్ద 30 మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పుతో హోమశాల నిర్మించారు. మట్టితో ఫ్లోరింగ్‌చేసి ఆవుపేడ కలిపి హోమశాలకు విలేజ్ లుక్ తెచ్చారు. వర్షం కురిసినా ఎలాంటి అంతరాయం కలుగకుండా హోమశాలపై కప్పువేశారు. దాదాపు గంటన్నరపాటు హోమం జరిగే అవకాశమున్నదని అధికారులు చెప్తున్నారు. కన్నెపల్లి వ్యూపాయింట్ వద్ద కూడా హోమశాల నిర్మాణం పూర్తయింది.

### ఐదు గేట్ల నుంచి నీటి విడుదల

మేడిగడ్డ బరాజ్ వద్ద నీటిని ఎత్తిపోసేందుకు ఏడు గేట్లు మూసివేసి గోదావరి జలాలను నిల్వచేశారు. దీంతో బరాజ్ వద్ద గోదావరిలో దాదాపు రెండడుగుల నీరు నిల్వ ఉన్నట్లు సాగునీటిశాఖ ఇంజినీర్లు తెలిపారు. సీఎం కేసీఆర్ మొదట హోమంలో పాల్గొన్న అనంతరం మేడిగడ్డ బరాజ్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం బరాజ్‌లోని ఐదు గేట్లు ఎత్తి గోదావరిలో నీటిని విడుదలచేస్తారు.

### కన్నెపల్లి వద్ద వెట్‌రన్

మేడిగడ్డ బరాజ్‌నుంచి గోదావరి జలాల ఎత్తిపోతకు కన్నెపల్లి వద్ద నిర్మించిన పంపుహౌస్‌లో మోటర్ల వెట్‌రన్ ప్రారంభం కానున్నది. ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ఇతర ప్రముఖులు మేడిగడ్డ బరాజ్ వద్ద కార్యక్రమం ముగిసిన తర్వాత హెలికాప్టర్ల ద్వారా కన్నెపల్లి పంపుహౌస్‌కు చేరుకొంటారు. ఇక్కడ హోమంలో పాల్గొన్న అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం ఇక్కడ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తారు. తర్వాత మోటర్లను ప్రారంభిస్తారు. కన్నెపల్లి పంపుహౌస్‌లో మోటర్ల పరీక్షలు నిర్వహించి వెట్‌రన్ ప్రారంభానికి సిద్ధంచేశారు. పంప్‌హౌస్‌ను అందులోని మోటర్లను సర్వాంగసుందరంగా అలంకరించారు. మోటర్ల వెట్‌రన్ మొదలయ్యాక ఇవి నీటిని ఎత్తిపోసే డెలివరీ సిస్టర్న్ వద్దకు ముఖ్యమంత్రి ఇతర అతిథులు చేరుకొంటారు. కన్నెపల్లి- అన్నారం గ్రావిటీ కెనాల్‌లో పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోత ద్వారా వచ్చే గోదావరి జలాలను పరిశీలిస్తారు. చివరగా కన్నెపల్లి పంపుహౌస్ వద్ద అతిథులతో కలిసి భోజనాలు చేస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన కన్నెపల్లి గ్రామస్థులకు ఇక్కడ భోజనాలు ఏర్పాటుచేశారు. కాళేశ్వరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లను చేశారు. అతిథుల రాకపోకల కోసం 17 హెలిప్యాడ్లను సిద్ధంచేశారు. రాష్ట్ర మంత్రులు ఈటల రాజేందర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. వరంగల్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తదితరులు కన్నెపల్లి పంపుహౌస్‌ను గురువారం సందర్శించారు. టీఆర్‌ఎస్ నేతలు చల్లా నారాయణరెడ్డి, జీ కేశవరావు, కల్లెపు రఘుపతిరావు తదితరులు మంత్రుల వెంటఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి బ్యాంకర్లతో కలిసి మేడిగడ్డ బరాజ్‌ను సందర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు మేడిగడ్డబరాజ్, కన్నెపల్లి పంపుహౌస్ వద్ద ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆర్ భాస్కరన్ భద్రతాఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.



విద్యుత్ వెలుగుల్లో మేడిగడ్డ బరాజ్



మేడిగడ్డ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు



హోమగుండం వద్ద ఏర్పాటు చేసిన దేవతామూర్తుల విగ్రహాలు

### తెలంగాణభవన్‌లో..

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభం సందర్భం తెలంగాణ భవన్‌లో భారీ ఎత్తున సంబురాలు జరపాలని టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సంబురాలు నిర్వహిస్తారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కళాకారులతో కలిసి పెద్ద ఎత్తున వేడుకలు జరుపుతారు.

## లోకం పోకడ






మేడిగడ్డలో ఏర్పాటుచేసిన హోమగుండం



హోమాల నిర్వహణ కోసం మేడిగడ్డలో ఏర్పాటుచేసిన హోమశాల

### రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం సంబురాలు

**కాళేశ్వరం** ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతులు సంబురాలు జరిపేందుకు సిద్ధమవుతున్నారు. కాళేశ్వరం ద్వారా 45 లక్షల ఎకరాలకు నీళ్లు అందనున్న నేపథ్యంలో ఆ సంతోషాన్ని సంబురంగా జరుపుకొనేందుకు ప్రజలు, రైతులు సిద్ధమయ్యారు. వారి ఆనందంలో టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కానున్నారు. వాడవాడనా, గ్రామగ్రామానా సంబురాలు జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకొంటున్నారు. పటాకులు పేల్చడం, మిఠాయిలు పంచడం, పాలాభిషేకాలు చేయడం వంటి అనేక రూపాల్లో ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తంచేయబోతున్నారు. కాళేశ్వరం ప్రారంభం సందర్భంగా భారీ బహిరంగసభ ఏర్పాటుచేయాలని ఆలోచించినప్పటికీ అక్కడున్న భద్రతా కారణాలు, స్థలం ఇతరత్రా కారణాలతో రద్దుచేసుకొన్నారు. రైతులు, ప్రజలు తమ గ్రామాల్లోనే వేడుకలు జరుపుకోవాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

### కాళేశ్వరం.. ప్రపంచ రికార్డు: మంత్రి ఈటల

**కాళేశ్వరం (జయశంకర్ భూపాలపల్లి):** తెలంగాణ కార్యసాధకుడు, సీఎం కేసీఆర్ పట్టువదలని విక్రమార్కుడిలా కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని, ఇది ప్రపంచంలోనే ఒక రికార్డు సృష్టించిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. రెండురోజులుగా కాళేశ్వరంలోనే మకాంవేసి కాళేశ్వరం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆయన గురువారం కన్నెపల్లి పంప్‌హౌస్‌తోపాటు అక్కడ నిర్మిస్తున్న యాగశాల.. ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలవకుండా ఉండాలనే మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి.. నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రపంచ రికార్డు సృష్టించారని చెప్పారు. మూడేండ్లలోనే ఎక్కడికక్కడ బరాజ్‌లు, పంప్‌హౌస్‌లు నూతన టెక్నాలజీని వినియోగించుకుంటూ పూర్తిచేసిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, ఇతర పార్టీ నాయకులు మంత్రి ఈటల వెంట ఉన్నారు.

**కన్నెపల్లిలో మంత్రి ఎర్రబెల్లి**

పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శించారు. పంప్‌హౌస్ వ్యూ పాయింట్ నుంచి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడినుంచి యాగశాల స్థలాన్ని పరిశీలించారు. పంప్‌హౌస్ వెట్‌రన్ అనంతరం డెలివరీ సిస్టర్న్ వద్దకు నీరు వెళ్లే పద్ధతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు ఇద్దరు గవర్నర్లు, మరో ఇద్దరు సీఎంలు వస్తున్నందున కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# తెలంగాణ గడ్డపై గంగావతరణం

- కడలిపాలయ్యే జలాలకు కాళేశ్వరం అడ్డుకట్ట
- గోదావరిలో వాటా జలాల వాడకానికి మార్గం సుగమం
- 100 టీఎంసీల నుంచి ఏకంగా 600 టీఎంసీలు పెరుగనున్న వినియోగం



కన్నెపల్లి పంప్‌హౌజ్




**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

తెలంగాణ నీటిపారుదలలో కాళేశ్వరం ప్రాజెక్టు చారిత్రక మలుపు. గోదావరి జలాల వినియోగంలో కాళేశ్వరానికి ముందు.. కాళేశ్వరానికి తరువాత అని చెప్పుకొనేలా సరికొత్త అధ్యాయానికి నాంది. తలాపునే వేల టీఎంసీల గోదావరిజలాలు పారుతున్నా.. వంద టీఎంసీల వినియోగానికి సైతం మొహం వాచిన తెలంగాణ రైతాంగం ఇప్పుడు 500–600 టీఎంసీల వినియోగానికి సమాయత్తమవుతున్నది. గోదావరి బేసిన్‌లో 954 టీఎంసీల వాటా జలాలున్నా పట్టుమని పదిశాతం వాడుకోలేని తెలంగాణ గడ్డ.. ఇప్పుడు ఏకంగా 60–70 శాతం వినియోగ లక్ష్యాన్ని సాధించబోతున్నది. కడలి వైపు సాగే జలాలకు కాళేశ్వరం వద్ద అడ్డుకట్టతో ఇది సాక్షాత్కారం కానున్నది.

**గోదావరిలో** తెలంగాణ వాటా 954 టీఎంసీలు. ఇంత భారీవాటాను వినియోగించుకునేందుకు నిన్నటిదాకా వెదికినా దారి కనిపించలేదు. దీంతో పట్టుమని పదిశాతం వాటా కూడా వాడుకోలేని దుస్థితి. శ్రీరాంసాగర్ నిర్మాణాన్ని చేపట్టిన గత పాలకులు దానినే వరప్రదాయిని అనుకోమన్నారు. 90 టీఎంసీల నిల్వసామర్థ్యంతో నిర్మించిన ఆ ప్రాజెక్టు.. పూడిక పేరుకుపోయి 40 శాతం సామర్థ్యానికి పడిపోయింది. ఎగువన మహారాష్ట్ర వరుస బరాజ్‌లతో గోదావరి జలాలను ఎక్కడికక్కడ ఒడిసిపట్టడంతో ఈ ప్రాజెక్టుది గత వైభవంగానే మారింది. ఎస్సారెస్పీ నీటి వినియోగంలో కీలకపాత్ర పోషించే కాకతీయ కాల్వ డిజైన్ ప్రవాహ సామర్థ్యం 8,500 క్యూసెక్కులైతే ఏనాడూ 2వేల నుంచి 3 వేల క్యూసెక్కులకు మించి ప్రవహించిన దాఖలాలు లేవు. శ్రీరాంసాగర్‌కే వరద రాకపోగా.. ఆ తర్వాత ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టుది తెలంగాణ ఏర్పడే నాటికి అయోమయ పరిస్థితే. మిడ్ మానేరు సవాలక్ష సమస్యలతో కునారిల్లుతుండగా.. అట్టహాసంగా ప్రారంభించిన దేవాదుల మూడు టీఎంసీల నీటిని కూడా పొలాలకు పారించిన సందర్భాల్లేవు. సింగూరు హైదరాబాద్ తాగునీటితోనే సరిపెట్టుకోగా... నిజాంసాగర్ వర్షాకాలంలోనూ క్రీడామైదానాన్నే తలపించింది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణ పరిధిలోని గోదావరి బేసిన్‌లోని చెరువుల ద్వారా నీటి వినియోగం 175 టీఎంసీలు. కానీ శిథిలావస్థకు చేరుకున్న చెరువుల కారణంగా అందులో సగం కూడా నీటి వినియోగం జరిగిన దాఖలాలు లేవు. దీంతో గోదావరిజలాల్లో 100–150 టీఎంసీలు వాడుకుంటే గగనంగా మారేది.

**తెలంగాణ బీళ్లకు ప్రాణహితమే..**

గోదావరి జలాలను ఒడిసిపట్టే వనరులు లేక ప్రతిఏటా వేల టీఎంసీలు కడలి పాలయ్యేవి. కేంద్ర జలసంఘం అధికారిక రికార్డుల్లో దశాబ్దాలుగా నమోదయిన లెక్కలు ఇదే చెప్తున్నాయి. గోదావరి జలాలను ఎగువన ఉన్న మహారాష్ట్ర మాత్రమే మెరుగ్గా వినియోగించుకుంటున్నది. దిగువన ప్రాణహిత, ఇంద్రావతి, శబరితోపాటు అనేక వాగులు, వంకల ద్వారా వచ్చే భారీస్థాయి జలాలను వాడుకొనే పరిస్థితి లేకుండాపోయింది. నేడు కాళేశ్వరం ద్వారా తెలంగాణకు ఆ సదవకాశం వచ్చింది. గోదావరి నీటి లభ్యతలో ఏకంగా 35 శాతం కంట్రిబ్యూషన్ ఉన్న ప్రాణహిత జలాలను కాళేశ్వరం ప్రాజెక్టుతో వినియోగించుకునే వెసులుబాటు వచ్చింది. దీంతో గతంలో సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి జలాలకు అడ్డుకట్ట పడినట్టే. అదే సమయంలో తెలంగాణ పరిధిలో బీడు భూముల్లో గోదావరిజలాల వినియోగం పెరిగినట్లే.



నందిమేడారం పంప్‌హౌస్‌లోని మోటార్-2 వెట్‌రన్ దృశ్యం (ఫైల్)



### 1999 నుంచి ఏటా సముద్రంలో కలిసిన గోదావరి జలాలు

బంగాళాఖాతంలో కలిసిన గోదావరి జలాలు (టీఎంసీల్లో..)

| | |
|---|---|
| 1999-00 | 2561.70 |
| 2000-01 | 2448.80 |
| 2001-02 | 2631.70 |
| 2002-03 | 1593.40 |
| 2003-04 | 2918.70 |
| 2004-05 | 1562.00 |
| 2005-06 | 3540.30 |
| 2006-07 | 4432.20 |
| 2007-08 | 3059.70 |
| 2008-09 | 1840.80 |
| 2009-10 | 800.60 |
| 2010-11 | 3913.40 |
| 2011-12 | 1746.80 |
| 2012-13 | 3013.90 |
| 2013-14 | 5069.80 |
| 2014-15 | 2006.20 |
| 2015-16 | 1611.40 |
| 2016-17 | 2896.05 |
| 2017-18 | 1025.659 |
| 2018-19 | 2446.86 |
| 2019-20 | 2.192 |

(ఈ నెల ఒకటో తేదీ నుంచి)

### పోలవరానికి ఎలాంటి ఢోకాలేదు

గోదావరిలో తన హక్కు జలాల వినియోగానికి తెలంగాణ నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో దిగువన ఏపీ నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నీటి లభ్యతకు ఎలాంటి ఢోకా ఉండదు. ఇదే విషయాన్ని సీఎం కేసీఆర్ స్వయంగా అసెంబ్లీలో ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లోనూ అధికారిక రికార్డుల ఆధారంగా వెల్లడించారు. రెండురాష్ట్రాలు సమృద్ధిగా జలాల్ని వాడుకునేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయి. పోలవరం వద్ద సరాసరిన 2,631.1 టీఎంసీల నీటిలభ్యత ఉన్నదని కేంద్ర జలసంఘం లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. అంటే తెలంగాణ తన హక్కు వాటాను పూర్తిగా వాడుకున్నా ఏపీ పోలవరానికి ఎలాంటి ఢోకా లేదనేది సుస్పష్టం.

**పోలవరం వద్ద నీటి లభ్యత**

(47 సంవత్సరాల వివరాల ప్రకారం)

| సంవత్సరం | నీటి లభ్యత (టీఎంసీల్లో) |
|---|---|
| 2012-13 | 2847.7 |
| 2011-12 | 1697.6 |
| 2010-11 | 3600.4 |
| 1973-74 | 3409.3 |
| 1971-72 | 1738.8 |
| 1970-71 | 3265.5 |

సరాసరి 2631.1

# హ్యాట్సాఫ్.. ఇంజినీర్స్

- సీఎం కేసీఆర్ జలసంకల్పానికి తెలంగాణ ఇంజినీర్ల వెన్నుదన్ను
- రెండున్నరేండ్లుగా కఠోర శ్రమ
- కితాబిచ్చిన కేంద్ర జలసంఘం

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:**

కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ అద్భుతం. ఇది మామూలు నినాదం కాదు.. ప్రాజెక్టు నిర్మాణంలో తెలంగాణ ఇంజినీర్ల ప్రతిభను చూసి కేంద్ర జలసంఘమే ఇచ్చిన కితాబు. సీఎం కేసీఆర్ జలసంకల్పానికి చేయూతనిచ్చి.. భగీరథయత్నంలో భాగస్వాములై.. సాగునీటి రంగ చరిత్రలో తమకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని సంపాదించుకున్నారు. రెండున్నరేండ్లపాటు ఎండలు, వానలు లెక్కచేయకుండా.. కుటుంబసభ్యులకు దూరంగా ఉంటూ కాళేశ్వరం ప్రాజెక్టు కోసం సీఎం కేసీఆర్ తమ భుజాలపై వేసిన బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణం చేసే కార్యక్రమంలో తమ వంతు పాత్ర పోషించారు. రీ డిజైనింగ్‌లో భాగంగా సీఎం కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని రూపొందించింది మొదలు.. నేటివరకు తెలంగాణ ఇంజినీర్ల పాత్ర ఎనలేనిది.



**ఎత్తిపోతల కోసం ఎండనక.. వాననక**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కోసం తెలంగాణ ఇంజినీర్లు ఆదివారాలు, సెలవుదినాలు, పండుగలు, ఉత్సవాలు అన్నింటినీ త్యాగంచేశారు. ఎండనక, వాననక రేయింబవళ్లు సైట్ల వద్దే ఉంటూ పనులను పర్యవేక్షించారు. 2016 నుంచి ఇప్పటివరకు దాదాపు రెండున్నరేండ్లపాటు వారు కుటుంబాలకు దూరంగా ఉన్నారు. కొందరు బంధువుల వేడుకలకు సైతం హాజరుకాకపోగా.. యువ ఇంజినీర్లు వివాహాన్ని సైతం వాయిదావేసుకున్నారు. గతంలో ఏ ఇంజినీర్లకూ దక్కని మహదవకాశం తమకు దక్కిందంటూ.. ఏకంగా 45 లక్షల ఎకరాలకు సాగునీరందించే ఆసియాలోనే అది పెద్దమోటరుతో నీటిని ఎత్తిపోసే పథకం పనుల్లో భాగస్వాములయ్యామనే ఉత్సాహంతో విధులు నిర్వర్తించి.. గొప్ప అనుభవం, అనుభూతిగా సొంతం చేసుకున్నారు. విశ్రాంత ఇంజినీర్లు సైతం ప్రాజెక్టును సందర్శించిన పలు సందర్భాల్లో 'మాకు దక్కని బంగారు అవకాశం మీకు దక్కింది. దీనిని సద్వినియోగం చేసుకోండి' అంటూ యువ ఇంజినీర్ల భుజంతట్టి ప్రోత్సహించారు. కేంద్ర జలసంఘం సైతం కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల తీరును చూసి ఆశ్చర్యం వ్యక్తంచేసింది. సీడబ్ల్యూసీ ఇంజినీర్లు బృందాలుగా వచ్చి కాళేశ్వరం నిర్మాణ పనులపై వివరాలు సేకరించడం, డిజైన్లను తెలుసుకోవడం తెలంగాణకే గర్వకారణం. అందుకే.. తెలంగాణ ఇంజినీర్స్ హ్యాట్సాఫ్!

కాళేశ్వరం ప్రాజెక్టులో పాల్గొన్న ప్రభుత్వ ఏజెన్సీల ఇంజినీర్లు: 5 వేలు
సిబ్బంది: సుమారు 50 వేలు

# సీఎం కేసీఆర్ కృషి ఫలితమే కాళేశ్వరం

**సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ:**

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరుగుతున్న శుభసమయాన నా ఆనందాన్ని, ఉద్వేగాన్ని మీ అందరితో పంచుకుంటున్నాను. గోదావరి, కృష్ణమ్మలు మన బీళ్లకు మళ్లాలనే ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చే దిశగా ఇది బలమైన అడుగు. తెలంగాణ ప్రజల పోరాట ఫలితం, అమరుల త్యాగాల ఫలితం, ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి ఫలితమే ఈ ప్రాజెక్టు. నాటి సమైక్య పాలకులు కావాలనే అంతర్రాష్ట్ర వివాదాల్లో చిక్కుకొనేలా నీటి లభ్యత లేనిచోట ప్రాజెక్టులను డిజైన్ చేశారు. కానీ సీఎం కేసీఆర్ అపర భగీరథునిలా తానే ఒక ఇంజినీర్‌లా మారి అహోరాత్రులు శ్రమించి ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. మహారాష్ట్రతో నెలకొన్న వివాదాన్ని స్నేహపూర్వకంగా పరిష్కరించి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. నిరంతరం పర్యవేక్షిస్తూ రికార్డు సమయంలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయించిన సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రాజెక్టుల నిర్మాణంలో ఎండ, వాన, చలిని లెక్క చేయకుండా రేయింబవళ్లు శ్రమించిన ఇంజినీర్లకు, ఉద్యోగులకు, కార్మికులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున శుభాకాంక్షలు, అభినందనలు. ఈ సన్నివేశాన్ని ఆనందభాష్పాలతో తిలకిస్తున్న తెలంగాణ రైతుల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. సస్యశ్యామల తెలంగాణ స్వప్నం సాకారమయ్యేలా ఆశీస్సులు అందించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరం అనే అద్భుతం నేడు ఆవిష్కృతం కాబోతున్నది. ఇది కరువును శాశ్వతంగా పారదోలే ప్రాజెక్టు. జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, రైతు సంఘాలు, రైతులు, మహిళా సంఘాలు ఓ పండుగ వాతావరణంలో సంబురాలు జరుపుకోవాలి.



**- తన్నీరు హరీశ్‌రావు,**
**మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే**

# అద్భుత మానవ నిర్మాణం

- సీఎం పట్టుదలతోనే కాళేశ్వరం సాకారం: సీఎస్ ఎస్కే జోషి
- ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యం మా అదృష్టం
- భావితరాలకోసం నిర్మించిన ఈ ప్రాజెక్టు అద్భుతం
- భవిష్యత్తులోనూ సర్కార్‌కు సహకారం.. కాళేశ్వరం నిర్మాణంపై బ్యాంకర్ల హర్షం
- రామడుగు, మేడారం ప్యాకేజీల సందర్శన

**పెద్దపల్లి ప్రతినిధి/రామడుగు/ధర్మారం:**


కాళేశ్వరం ప్రాజెక్టు.. అద్భుత మానవ నిర్మాణమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ కల సాకారమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వివిధ ప్యాకేజీలకు రుణాలు మంజూరుచేసిన బ్యాంకర్ల బృందంతో సీఎస్ జోషి గురువారం లక్ష్మీపూర్‌లోని ఎనిమిదో ప్యాకేజీ, నందిమేడారం అండర్‌టన్నెల్‌ను సందర్శించారు. ముందుగా కరీంనగర్‌జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లోని కాళేశ్వరం ఎనిమిదో ప్యాకేజీని బ్యాంకుల ప్రతినిధులతో కలిసి సీఎస్ జోషి సందర్శించారు. ఉదయం 9 గంటలకు మూడు హెలికాప్టర్లలో బ్యాంకర్లు, అధికారులు ఎనిమిదో ప్యాకేజీకి చేరుకొన్నారు. సీఎస్, బ్యాంకర్ల బృందానికి రూరల్ ఏసీపీ ఉషారాణి స్వాగతం పలికారు. ముందుగా క్యాంపులోని అతిథిగృహానికి చేరుకుని.. అక్కడ ఏర్పాటుచేసిన మ్యాపుల ద్వారా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వివరాలను బ్యాంకర్లకు జోషి వివరించారు. అనంతరం వాహనాల్లో సొరంగమార్గం ద్వారా 115 మీటర్ల లోతులో భూగర్భంలో ఉన్న ప్రధాన టన్నెల్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సర్వీస్‌బే విభాగానికి చేరుకొని సర్జిపూల్ ద్వారా పంపులకు, అక్కడి నుంచి భూ ఉపరితలంపైన డెలివరీ సిస్టర్న్‌కు నీరుచేరే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు అందించిన సహకారంతోనే నేడు ప్రపంచ సాగునీటి రంగంలోనే అత్యుత్తమమైన ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కృషితో అనతికాలంలోనే ప్రాజెక్టు చివరిదశకు చేరుకోవడం సంతోషకరమన్నారు.

**నందిమేడారం అద్భుతం**

అనంతరం వీరంతా పెద్దపల్లిలోని ధర్మారం మండలం నందిమేడారంలో భూ గర్భంలో నిర్మించిన అండర్‌టన్నెల్, సర్జ్‌పూల్, పనులను సందర్శించారు. పెద్దపల్లి కలెక్టర్ దేవసేన వీరికి స్వాగతం పలికారు. తక్కువ ముంపుతో కూడిన ప్రాజెక్ట్‌గా కాళేశ్వరం రూపొందిందని, ఈ ప్రాజెక్ట్ ద్వారా ఈఏడాది తొలి ఫలితం దక్కనుందని తెలిపారు.

**1600 గంటలపాటు చర్చ తర్వాతే**

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సీఎండీ రాజీవ్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరంద్వారా రైతులకు సాగునీటిని అందించడానికి సీఎం కేసీఆర్ కృషిచేశారన్నారు. 1600 గంటలకు పైగా నిపుణులతో చర్చించి అత్యాధునిక సాంకేతికత, రాడార్ సర్వే నిర్వహించి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర యంత్రాంగం గుత్తేదారు పనిచేసి నాణ్యతతో కల్గిన ప్రాజెక్ట్‌ను రికార్డు సమయంలో నిర్మించిందని రాజీవ్‌శర్మ చెప్పారు.



నందిమేడారం టన్నెల్‌లోని జీఐఎస్ సబ్‌స్టేషన్ వద్ద బ్యాంకర్లతో సీఎస్ జోషి

**'కాళేశ్వరం'లో భాగస్వాములవడం మా అదృష్టం: బ్యాంకర్లు**

భూగర్భంలోని టన్నెల్స్, బాహుబలి మోటర్లు, సర్జిపూల్ నిర్మాణాలను చూస్తున్నంతసేపు బ్యాంకుల ప్రతినిధులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఇలాంటి ప్రాజెక్ట్ నిర్మాణంతో భాగస్వాములం అయినందుకు సంతృప్తిగా ఉన్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో సైతం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని తెలిపారు. కాళేశ్వరం సందర్శించిన బ్యాంకర్లలో ఆంధ్రాబ్యాంక్ ఎండీ అండ్ సీఈవో జే పాక్రిసామి, ఇండియన్ బ్యాంకు ఈడీ ఎంకే భట్టాచార్య, ఆర్‌ఈసీ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్కే గుప్తా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పీకే సింగ్, ఆంధ్రాబ్యాంక్ ఈడీ కే రామచంద్ర, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ ఈడీ ఎస్‌హెచ్ బాలకృష్ణ అల్సె, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఈడీ హేమంత్‌కుమార్ టమ్టా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జీఎం వినోద్ కుమార్, నాబార్డు సీజీఎం విజయ్‌కుమార్, కార్పొరేషన్ బ్యాంక్ డీజీఎం అండ్ జోనల్ హెడ్ ఎంకే అశోక్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ హెడ్ (హైదరాబాద్) ఎస్వీ రామకృష్ణ, ఆంధ్రాబ్యాంక్ జీఎం శ్యామల్ ఘోష్‌రాయ్, అలహాబాద్ బ్యాంక్ జీఎం సతీశ్‌కుమార్, పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఏజీఎం మహ్మద్ మసూద్ అలీ, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఆర్ మనోహర్, కాళేశ్వరం ప్రాజెక్టు ఎనిమిదో ప్యాకేజీ డీఈఈ గోపాలకృష్ణ, ఏడో ప్యాకేజీ డీఈఈ నర్సింగరావు, ఐఅండ్‌క్యాడ్ ఈఎన్సీ హరిరామ్, రాష్ట్ర ఐఏఎస్ అధికారి అర్విందర్ సింగ్, ఏఈఈలు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డీఈఈ గునిగంటి నర్సింగరావు, ఏఈలు ఉపేందర్, రాకేశ్, శ్రీనివాస్, నర్సింగరావు, తాసిల్దార్ సంపత్ పాల్గొన్నారు. కాగా నవయుగ క్యాంప్‌కు వచ్చి ధర్మారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూస్కూరు జితేందర్‌రావు, టీఆర్‌ఎస్ నేత ముత్యాల బలరాంరెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పాక వెంకటేశం తదితరులు సీఎస్ జోషికి శుభాకాంక్షలు తెలిపారు.

### సంతృప్తిగా ఉంది..

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంకోసం అధిక వాటాను మేం రుణంగా ఇచ్చాం. ఇంతటి మహత్తర ప్రాజెక్టులో మేము భాగస్వామ్యం అయ్యామనే సంతృప్తి కలుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను గొప్పగా రూపొందించి, భావితరాల కోసం నిర్మించారు. నిజంగా ఈ ప్రాజెక్ట్ అందరికీ సంతోషాన్ని ఇస్తుంది. వ్యవసాయానికి సాగునీటిని అందించి రైతుల్లో ఆనందం నింపుతుంది.



**- జే పాక్రిస్వామి, ఆంధ్రాబ్యాంక్ ఎండీ, సీఈవో**



దేశ ప్రజలు జాతీయ, స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని తెలివైన తీర్పు ఇచ్చారు. ఇప్పుడు దేశాభివృద్ధి కోసం ఆలోచించాలి. 'ఒకే దేశం-ఒకే ఎన్నికలు' గురించి అందరూ ఆలోచించాలి. దీంతో దేశ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.

**రామ్‌నాథ్ కోవింద్, రాష్ట్రపతి**

మతపరమైన నినాదాలు ఇవ్వటానికి పార్లమెంట్ వేదిక కాదు. అలాగే నినాదాలు ఇవ్వటం, ప్లకార్డులు ప్రదర్శించటం, ధర్నాలు చేయటానికి పార్లమెంటు చోటు కాదు. ప్రదర్శనలు చేయటానికి వారు రోడ్లపైకి పోవచ్చు. ప్రభుత్వాన్ని విమర్శించదల్చుకుంటే విమర్శించవచ్చు. కానీ సభలోకి దూసుకురావద్దు.

**ఓమ్ బిర్లా, లోక్‌సభ స్పీకర్**



**చరిత్రలో నేడు**



**1788**

అమలులోకి వచ్చిన అమెరికా రాజ్యాంగం.

**1913**

విమానం నుంచి పారాచూట్ సాయంతో దిగిన మొదటి మహిళ టిని బ్రాడ్‌విక్.





**1948**

భారత గవర్నర్ జనరల్‌గా రాజీనామా చేసిన మౌంట్ బాటెన్.

కేంద్రరైల్వే మంత్రిత్వశాఖ ప్యాసింజర్ రైళ్లలో ప్రైవేటు భాగస్వామ్యానికి కసరత్తు చేస్తున్నది. దశలవారీగా ప్రయాణ రైళ్లను ప్రైవేటుకు అప్పగించటం, నిర్వహణా భాగస్వామ్యాన్ని కల్పించటం కోసం తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఇప్పిటికైతే ఇది ఆహ్వానించదగిందే. 27 ఏండ్లుగా రైల్వేల్లో ప్రైవేటు భాగస్వామ్యానికి ప్రాతినిధ్యం ఉండాలన్న ప్రతిపాదన ఉన్నా అనేక కారణాల చేత మూలకు పడ్డది. బిబేక్ దెబ్రాయ్ కమిటీ కూడా ప్రైవేటుకే సిఫారసు చేసింది. దీంతో సంపూర్ణమెజారిటీ ఉన్న మోదీ ప్రభుత్వం రైల్వేలను ప్రైవేటు పరం చేయ టానికి ఆటంకాలు లేకుండా అడుగులు వేయవచ్చు.

**ది టైమ్స్ ఆఫ్ ఇండియా**

అంతర్యుద్ధంతో అల్లకల్లోలంగా ఉన్న లిబియాలో ప్రధాని ఫయాజ్ అల్ సరాజ్ ప్రభుత్వం శాంతికోసం ప్రయత్నిస్తున్నది. తిరుగుబాటు నేత, ప్రత్యామ్నాయ పోటీ ప్రభుత్వాన్ని నడుపుతున్న ఖలీఫా అప్తర్‌తో చర్చలకు ఆహ్వానం పలికారు. ఇప్పటిదాకా లిబియాలో రెండు ప్రభుత్వాలున్నాయి. ట్రిపోలీ కేంద్రంగా అధికార సరాజ్ ప్రభుత్వం ఉండా, టోబ్రుక్ కేంద్రంగా నగుడుస్తున్న తిరుగుబాటు ప్రభుత్వం నడుస్తుండటం గమనార్హం. అంతర్జాతీయ మధ్యవర్తుల సాయంతో మాత్రమే లిబియాలో శాంతి చర్చలు సఫలమవుతాయి.

**ది హిందూ**



# ఏకబిగి ఎన్నికలు

లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరుగాలంటూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గురువారం నాడు అభిప్రాయపడటంతో, ఈ అంశంపై కేంద్రం ఎంత పట్టుదలగా ఉన్నదో తెలుస్తున్నది. ఒకరోజు ముందే బుధవారం ఇదే అంశంపై ప్రధాని మోదీ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విషయంలో తొందరపడబోమని కేంద్ర ప్రభుత్వం అంటున్నప్పటికీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ సమావేశం ఏర్పాటైంది. కమిటీ వేసి నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకోవాలని కేంద్రం భావిస్తున్నది. పార్లమెంటు, అసెంబ్లీలకు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరుగడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కానీ సూత్రప్రాయంగా అందరూ దీనిని ఆమోదించినా అమలులోకి తేవడం అంత సులభం కాదు. అమలుచేయడం అంటే ప్రతికూల ఫలితాలు రాకుండా అమలుచేయడం. ప్రతికూల ఫలితాలు ఉంటే ముందే పసిగట్టి విరమించుకోవాలే తప్ప, మన రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భంగం కలిగించకూడదు. లోక్‌సభ ఎన్నికలను నిర్దిష్ట వ్యవధికే జరుపాలని నిర్ణయిస్తే, ఆ క్రమంలో ప్రజాస్వామ్యానికి చేటు జరుగకూడదు. ఇదే విధంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుపాలని నిర్ణయిస్తే, ఆ క్రమంలో సమాఖ్యతత్వానికి ముప్పు వాటిల్లకూడదు. ఈ రెండు జాగ్రత్తలు తీసుకుంటూనే ఏ మార్పులైనా చేయాలె. అఖిల పక్ష సమావేశానికి కొన్ని ప్రతిపక్ష పార్టీలు హాజరుకాలేదు. కేంద్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిన తరువాతనైనా అన్ని పక్షాలు ముందుకు వచ్చి తమ అభిప్రాయాలను వెల్లడించాలె. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా దేశ భవిష్యత్తు దృష్ట్యా ఈ అంశంపై కూలంకషంగా చర్చించాలె.

స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో 1967 వరకు లోక్‌సభకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ ఎప్పటికీ అదే సాధ్యం కాదు. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యలో కూలిపోవడమో, కేంద్రంలోని రాజకీయశక్తి వాటిని కూలదోయడమో జరిగింది. ఈనేపథ్యంలో ఒకేసారి ఎన్నికలు జరుగడం అసాధ్యమైపోయింది. లోక్‌సభ గడువుకు ఏడాది ముందు లేదా వెనుకగా జరిగే అసెంబ్లీ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలతో పాటు జరపడం వల్ల కొంత దగ్గరికి చేర్చినట్టవుతుంది. అది కూడా ఆయా రాష్ట్రాల అభీష్టానికి అనుగుణంగా జరుపాల్సిందే. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఐదేండ్ల అధికారాన్ని నాలుగేండ్లకు తగ్గించుకోవడానికి ఇష్టపడక పోవచ్చు. స్వచ్ఛందంగా జరుగనప్పుడు, చట్టసవరణ ద్వారా నిర్బంధం చేయడం సమాఖ్యతతత్వానికి విరుద్ధమవుతుంది. ఒకేసారి ఎన్నికలు జరుగాలంటే లోక్‌సభకు, అసెంబ్లీలకు మధ్యంతర ఎన్నికలు ఉండకూడదు. ఒకసారి లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరుపవలసి వస్తే రాష్ట్రాల అసెంబ్లీలన్నిటికీ జరుపాలనడం భావ్యం కాదు. ఇందుకు సంబంధించి 1999లో లా కమిషన్ చేసిన సూచన గమనార్హమైనది. లోక్‌సభలో అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాలంటే ప్రత్యామ్నాయంగా మరెవరిపై విశ్వాసం ఉన్నదో వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఈ సూచన పార్లమెంటరీ ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణమైనదేనా అనేది ఆలోచించాలె. పార్లమెంటులో భిన్న ప్రాంత, సామాజిక, సైద్ధాంతిక వర్గాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉంటుంది. అధికారంలో ఉన్నవారు మెజారిటీ కాపాడుకోవడానికి వీలైనంత ఎక్కువమందిని కలుపుకపోవలసి ఉంటుంది. మెజారిటీ పాలన అన్నప్పటికీ, వీలైనంత సార్వత్రిక ఆమోదం ఆ ప్రభుత్వానికి ఉండటం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని విశిష్టత. ఒకసారి అధికారం చేపట్టిన తరువాత ఐదేండ్ల వరకు కూలదోయడం అంత సులభం కాదనే ధీమా ఉంటే పరిపాలన అంత ప్రజాస్వామికంగా సాగుతుందా అనేది ఆలోచించాల్సిందే. మెజారిటీ మద్దతు లేకున్నా నడిచే ప్రభుత్వం తమ విధాన నిర్ణయాలను, బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించుకోలేకపోతుంది. దీనివల్ల పరిపాలన స్తంభించిపోతుంది.

**ఏకబిగిన అన్ని ఎన్నికలు జరుపడం వల్ల ఖర్చు తగ్గుందనేది అత్యంత బలహీనమైన వాదన. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఖర్చుకు భయపడి ఎన్నికలను తగ్గించుకోవాలనే ఆలోచన మంచిది కాదు. మన ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే ఈ ఖర్చు అంత భారమైంది కాదు. కొంత భారమైనా ప్రజాస్వామ్యంలోని సుగుణాల కోసం భరించాల్సిందే. ఇరవయవ శతాబ్ద పూర్వార్థంలో ప్రజాస్వామ్య పవనాలు ప్రపంచమంతా వీస్తున్నప్పుడు, స్విట్జర్లాండ్‌లోని ప్రత్యక్ష ప్రజాస్వామ్య ప్రక్రియలు ఎంతో మన్నన పొందాయి. ఎన్నికైన ప్రభుత్వం ఐదేండ్ల వరకు ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకపోయే ప్రమాదం ఉన్నది. అందువల్ల వివిధ అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతూ ఉండాలనేది ప్రత్యక్ష ప్రజాస్వామ్య భావన.**

ఏకబిగిన అన్ని ఎన్నికలు జరుపడం వల్ల ఖర్చు తగ్గుందనేది అత్యంత బలహీనమైన వాదన. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఖర్చుకు భయపడి ఎన్నికలను తగ్గించుకోవాలనే ఆలోచన మంచిది కాదు. మన ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే ఈ ఖర్చు అంత భారమైంది కాదు. కొంత భారమైనా ప్రజాస్వామ్యంలోని సుగుణాల కోసం భరించాల్సిందే. ఇరవయవ శతాబ్ద పూర్వార్థంలో ప్రజాస్వామ్య పవనాలు ప్రపంచమంతా వీస్తున్నప్పుడు, స్విట్జర్లాండ్‌లోని ప్రత్యక్ష ప్రజాస్వామ్య ప్రక్రియలు ఎంతో మన్నన పొందాయి. ఎన్నికైన ప్రభుత్వం ఐదేండ్ల వరకు ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోకపోయే ప్రమాదం ఉన్నది. అందువల్ల వివిధ అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతూ ఉండాలనేది ప్రత్యక్ష ప్రజాస్వామ్య భావన. అంతే తప్ప ప్రపంచీకరణ నేపథ్యంలో, తరచు ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఉండటం వల్ల ప్రజా సంక్షేమానికి భిన్నమైన నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతుందనే అభిప్రాయం ఉన్నది. ఇటువంటి భావనలతో జమిలి ఎన్నికల సూత్రాన్ని ఆమోదించకూడదు. అయితే జమిలి ఎన్నికల ప్రతిపాదనపై నిర్మాణాత్మక చర్చ సాగించడంలో తప్పు లేదు. దేశవ్యాప్త చర్చలో ఏవైనా సృజనాత్మక ప్రతిపాదనలు రావచ్చు. కనీసం ఎన్నికల ప్రక్రియ తక్కువ వ్యవధిలో సాగడం, అయినదానికి కానిదానికి ప్రవర్తనా నియమావళిని వర్తింప చేయడం వంటి పెడధోరణులను అరికట్టడం మంచిది.

**జనగళం**

## కాంచన కాళేశ్వరం

తెలంగాణ అంటేనే
తేటతెనుగు ప్రతిబింబం..
కట్టకడకు ఆనకట్ట
కాళేశ్వర సంరంభం!
సంగీతం సాహిత్యం
ఇరురాష్ట్రాల బుధులు..
కృష్ణ గోదావరి రెండు
విరి ధాన్యాల నిధులు!

**-కందుకూరి శ్రీరాములు**
**9440119245**

## జయహో కాళేశ్వరం

పరవళ్ల ఒయలతో
పరుగుల నాదమై
ఎగిసిపడే అలలతో
గోదారమ్మ సంద్రంలో ఒదిగిపోతుంటే
తెలంగాణ మాగాణమంతా వెక్కివెక్కి ఏడుస్తుండె
నీటిజాడ లేక రైతన్న దిక్కులని చూస్తుండె
కానీ నేడు నీరు పల్లమెరుగకుండా
అద్భుతాలను ఆవిష్కరించుకుంటూ
భగీరథ ప్రయత్నం ఫలించి కాళేశ్వర ప్రాజెక్టుతో
తెలంగాణ మాగాణంలోకి పరుగులు పెడుతోంది
రైతన్న మడి గుడి నీటితో నాట్యమాడపోతుంది
కలలను సాకారం చేస్తూ ..
జలధారను ఒడిసిపట్టి
ముఖ్యమంత్రి మనకందిస్తుండు!
మేడిగడ్డ అన్నారం కన్నెపల్లి అనంతగిరి
రంగనాయక సాగర్.. మల్లన్న సాగర్‌లు.. నింపి
పసిడి రాశులు అందించి
బంగారు తెలంగాణకు అన్నపూర్ణ పంచు
రైతన్నల నేస్తం మన కేసీఆర్..!
జయజయధ్వానాలతో కాళేశ్వర హోరుతో
పల్లె జనమంతా జయహో కాళేశ్వరమంటూ
ఆనందపడుతుండ్రు
ప్రాణహిత గోదావరి నీళ్లలో తానమాడాలని
అడుగడుగునా ఆహ్వానిస్తుండ్రు...

**- ఉండ్రాల రాజేశం, 9966946084**

**ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా:** 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

ప్రాజెక్టు



**బాల్క సుమన్**

# కాళేశ్వరం..అద్భుత ఆవిష్కరణ

అసలు ఇన్నేండ్లల్ల ఇంత తక్కువ టైముల ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టినోళ్లు ఈ దునియ మీద ఎవ్వలన్న ఉన్నరా! నాకు తెల్సి లేరు. ఇంకొస్తరో రారో కూడా తెల్వద్. చెయ్యాలనే కసి, కన్నీళ్లు తుడ్వాలనే ప్రేమ, దానికోసం ఎంతకైనా తెగించే ధైర్యం.. అన్నింటినీ సమన్వయం చేసుకునే చతురత, క్షణక్షణం అణువణువునా కార్యదీక్షా సంకల్పుడై కదిలితేనే కరిగే గమ్యం వైపుకు ఎంతమంది వెళ్తారు. ఎవరు సాహసిస్తారు. నేను దగ్గరుండి కేసీఆర్ గారిని కళ్లారా చూసిన కాబట్టే చెప్తున్నా.. ఒక్క కేసీఆర్ గారి వల్లనే ఇది అయితది. ఇంకెవల వల్ల కాకపోవు.. కాదుగూడా.

**'కాలం కడుపుతో ఉండి కవిని కంటుంది..**
**తెలంగాణ తల్లి కడుపుతో ఉండి కేసీఆర్‌ని కన్నది..**
**కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ సాధించుకుంటం.., సాధించుకున్న తెలంగాణను గొప్పగా అభివృద్ధి చేసుకుంటం...'** ఇది 2010లో టీఆర్‌ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపడుతూ తెలంగాణ భవన్‌లో కాళోజీ హాల్లో కేసీఆర్ సమక్షంలో జరిగిన సమావేశంలో నేను అన్న మాటలు.

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరీవాహక ప్రాంతమైన చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా ఉన్న నేను, తెలంగాణ వరదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా.. తెలంగాణ ఉద్యమకారుడిగా సంబురపడుతున్నా. ఎందుకంటే కాళేశ్వరం నీళ్లు, మా చెన్నూరు నియోజకవర్గాన్ని అలుముకోనే ఉంటయ్.

తెలంగాణ ఉద్యమ సందర్భంలో గోదావరి నదీ జలాలకు సంబంధించి మనం ఎన్నో పాటలు రాసుకున్నం. పాడుకున్నం. 'తలాపున పారుతుంది గోదారీ.. మన చేను మన చెలక ఎడారి..', 'గోదారీ గోదారీ.. ఓహో పారేటీ గోదారీ, చుట్టూ నీళ్లున్నా.. చుక్క దొరకని ఎడారి నా భూమి.. ఇది తెలంగాణ భూమి..' అని గొంతు చించుకుని, కాళ్లకు గజ్జెకట్టుకుని పోరాటం చేసినం. ఆనాడు మన బాధను, గోసను పట్టించుకున్నోడు లేడు. సమైక్యపాలనలో గోదారి తల్లి సముద్రం పాలైతే.. తెలంగాణ రైతన్నలు కన్నీళ్లు పెట్టుకుని, పొట్ట చేతపట్టుకుని, కన్నతల్లిని, ఉన్న ఊరుని వదిలేసి దుబాయ్ బొంబాయికి వలసలు పోయిండ్రు. అయినా ఆనాడు సమైక్యపాలకుల రాతిగుండెలు కరుగలే. తెలంగాణల ప్రాజెక్టులు కట్టలే. గోదారి నీళ్లను మన బీళ్లకు మలపలే.

కానీ మన తెలంగాణ బిడ్డ, ఉద్యమంల ఊళ్లన్నీ తిరిగి, మన కష్టాలను తెలుసుకున్న అప్పటి ఉద్యమనేత, ఇప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. గోదారి జలాలను ఒడిసి పట్టి, తెలంగాణ రైతన్నల గోస తీర్చాలని, తెలంగాణ బీళ్లను సస్యశ్యామలం చేయాలని మొండిగా ఒక్కడే.. పగలనక, రాత్రనక, ఒక ఇంజినీరై, ఆర్కిటెక్క్ అయ్యి, శాస్త్రవేత్తలాగా.. ప్లాన్లు గీసిండు. ఆచరణల పెట్టిండు. ఆ అద్భుత ఆవిష్కరణే తెలంగాణ జీవధార కాళేశ్వరం ప్రాజెక్టు. దీన్ని రికార్డ్ టైంలో మూడేండ్లలో పూర్తి చేయటం దేశంలోనే ఇతర ప్రాజెక్టులకు స్ఫూర్తి.

నదికే నీళ్లిచ్చి గోదావరిని జీవనదిగా మార్చుతున్న మాగొప్ప ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు. ఎక్కడి మేడిగడ్డ.. ఎక్కడి ఎస్సారెస్పీ.. ఎక్కడి ప్రాణహిత. అప్పుడెప్పుడో 1960లో శాంతికపోతం ఎగిరేసి ఓ పెద్దాయన 90 టీఎంసీల నిలువ సామర్థ్యం అని చెప్పి, ఎస్సారెస్పీ కట్టిండు. అది ఏనాడు నిండింది లేదు. నీళ్లు ఆఖరు ఆయకట్టుకు పొయ్యిందీ లేదు. అసలు గోదావరిని పట్టించుకున్నోడే లేడు. పాపం ఆ తల్లి ఏం చేస్తది. వల వల ఏడ్చుకుంటూ ఓ తెలంగాణమా క్షమించంటూ.. కిందికెళ్లి సముద్రంలో కల్సింది. మన బతుకులు మట్టిల కల్సినయ్.

మళ్లీ ఇన్నాళ్లకు మన ముఖ్యమంత్రిగారి పుణ్యమా అని.. గోదారి మీద ఇయ్యాల ఒకటి కాదు రెండు కాదు, గోదారి దారి పొడుగునా గోదారి తల్లి సైతం మురిసిపోయేలా ఆ తల్లికి పాదాభివందనం చేస్తూ నేటి ఆధునిక దేవాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ, ఎల్లంపల్లి బరాజ్‌లు, నందిమేడారం, మిడ్ మానేరు, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్ల, బస్వాపూర్ జలాశయాలు.., 22 లిఫ్టులు, 22 పంప్‌హౌజ్‌లు, 19కొత్త జలాశయాలు, 19విద్యుత్ సబ్ స్టేషన్లు, 203 కి.మీ సొరంగమార్గాలు, 1531కి.మీ పొడవైన గ్రావిటీ ప్రెషర్ కాలువలు.., 1832 కి.మీ మేర నీటిని సరఫరా చేసే మార్గాలతో మేడిగడ్డ నుంచి గోదావరి నీళ్లను ఎత్తిపోస్తూ.. ఉత్తర, మధ్య తెలంగాణ, అవసరమైన సందర్భంలో దక్షిణ తెలంగాణ అవసరాలు కూడా తీర్చేలా డిజైన్ అయ్యి.. ఫేజ్-వన్, ఫేజ్-2లు కలుపుకుని, 45లక్షల ఎకరాలకు సాగు నీరందించే వరప్రదాయినిగా నిలువబోతున్నది కాళేశ్వరం ప్రాజెక్టు.

సాగునీటి అవసరాలే కాకుండా పారిశ్రామిక అవసరాలు, తాగునీటి అవసరాలకు నిరంతరాయంగా నీళ్లందించే బృహత్తర ప్రాజెక్టు ఇది. గత వారం రోజులుగా చెన్నై, బెంగళూరు లాంటి మహానగరాల్లో తాగునీటికి జనాలు ఇబ్బందులు పడుతున్నరు. కానీ మన కేసీఆర్ దూరదృష్టితో, హైద్రాబాద్ మహానగరానికి ఇంకో వందేండ్లయినా తాగునీటి సమస్య రాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు కాపాడుతుంది. దాంట్లో భాగంగా కేశవపూర్ దగ్గర, హైద్రాబాద్ తాగునీటి అవసరాల కోసం భారీ రిజర్వాయర్‌ను ప్రభుత్వం నిర్మిస్తున్నది.

> మొన్నీమధ్య ఒక టీవీ చర్చా కార్యక్రమంలో నేను కుండబద్దలు కొట్టినట్టు కాంగ్రెస్, బీజేపీ నాయకులకు చెప్పిన. ప్రభుత్వాలు నడిపే మామూ లు నాయకులు.. కిందికిపొయ్యే నీళ్లకు అడ్డుకట్టలు కట్టి, నీళ్లిడుస్తరు. కానీ మా దమ్మున్న కేసీఆర్ లాంటి లీడర్ మాత్రమే, కిందికి పొయ్యే నది ని.. మీదికి మలుపుతడు. అదే మేడిగడ్డ నుంచి గోదారమ్మను పోచంపాడు ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు మలిపేదే ఈ కాళేశ్వరం.

అసలు ఇన్నేండ్లల్ల ఇంత తక్కువ టైముల ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టినోళ్లు ఈ దునియ మీద ఎవ్వలన్న ఉన్నరా! నాకు తెల్సి లేరు. ఇంకొస్తరో రారో కూడా తెల్వద్. చెయ్యాలనే కసి, కన్నీళ్లు తుడ్వాలనే ప్రేమ, దానికోసం ఎంతకైనా తెగించే ధైర్యం.. అన్నింటినీ సమన్వయం చేసుకునే చతురత, క్షణక్షణం అణువణువునా కార్యదీక్షా సంకల్పుడై కదిలితేనే కరిగే గమ్యం వైపుకు ఎంతమంది వెళ్తారు. ఎవరు సాహసిస్తారు. నేను దగ్గరుండి కేసీఆర్ గారిని కళ్లారా చూసిన కాబట్టే చెప్తున్నా.. ఒక్క కేసీఆర్ గారి వల్లనే ఇది అయితది. ఇంకెవల వల్ల కాకపోవు.. కాదుగూడా.

అంతెందుకు మహారాష్ట్రతో ఒప్పందానికి సారుతోటి నేను కూడా ప్రత్యేక విమానంలో పోయిన. దగ్గరుండి ఆ చారిత్రక ఒప్పందాన్ని సూశిన. ఇన్నేండ్లల్ల.. ఇంతపొడుగు పార్టీలని చెప్పుకుంటూన్నయి కదా.. మరి ఆ రోజు ఏంచేసింండ్రు. అప్పుడు ఢిల్లీలో, మహారాష్ట్రలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పదేండ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉండి.. గోదావరి నదీ జలాలకు సంబంధించి ఒక్క ఒప్పందం కూడా చేసుకోలేకపోవడం.. తెలంగాణ రైతుల పట్ల కాంగ్రెస్ కపట ప్రేమ తేటతెల్లం అవుతుంది. అదేవిధంగా కాళేశ్వరానికి జాతీయ హోదా కావాలని, మన ముఖ్యమంత్రి ఎన్నోసార్లు అడిగినా పార్లమెంటులో మేము టీఆర్‌ఎస్ ఎంపీలం గొంతెత్తి నినదించినా పట్టించుకోకపోవడం బీజేపీ వంతయ్యింది. ఇదీ ఈ రెండు జాతీయపార్టీలకు, తెలంగాణ, ఈ ప్రాంత రైతులపై ఉన్న ప్రేమ.

ముఖ్యమంత్రి గారి రాజనీతిజ్ఞత, ఇరుగు పొరుగుతో కలిసిమెలిసుండాలనే భావన వల్ల మహారాష్ట్రతో చరిత్రాత్మక గోదావరి జలాల ఒప్పందానికి మార్గం సుగమం అయింది. 2016 మార్చి 8న మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని.. 2016 మే 2న కాళేశ్వరం ప్రాజెక్టుకు భూమి పూజ చేయడం జరిగింది. ఆ ప్రాంత పార్లమెంటు సభ్యుడుగా ఈ రెండు చారిత్రక ఘట్టాల్లో భాగస్వామిగా నేనుండటం నా అదృష్టంగా భావిస్తాను. ఈ సందర్భంలో ఒకటి చెప్పాలి- కేసీఆర్ లాగా సామరస్యపూర్వక వాతావరణంలో ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సత్సంబంధాలు కల్గి ఉంటే.. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో ముళ్ల పెరియార్ డ్యామ్ విషయం లో కేరళ-తమిళనాడు ప్రజల మధ్య, అలాగే ఆల్మట్టి డ్యామ్ విషయంలో.. కర్ణాటక-ఆంధ్ర ప్రజల మధ్య, అలాగే కావేరీ నదీ జలాల విషయంలో.. కర్ణాటక-తమిళనాడు మధ్య గొడవలకు ఆస్కారం ఉండకపోయేది. ఈ సమస్యలన్నీ ఎప్పుడో పరిష్కారం అయ్యుండేవి. కాబట్టే కేసీఆర్ గారి నాయకత్వం ఈ దేశానికి తప్పక అవసరమని నేను భావిస్తా. ఆ రోజులు వస్తే.. ఈ దేశంలో ఎన్నో ఏండ్లుగా ఉన్న సమస్యలకు, వివాదాలకు, సత్వర పరిష్కారాలు దొరుకుతాయి.

మొన్నీమధ్య ఒక టీవీ చర్చా కార్యక్రమంలో నేను కుండబద్దలు కొట్టినట్టు కాంగ్రెస్, బీజేపీ నాయకులకు చెప్పిన. ప్రభుత్వాలు నడిపే మామూలు నాయకులు.. కిందికిపొయ్యే నీళ్లకు అడ్డుకట్టలు కట్టి, నీళ్లిడుస్తరు. కానీ మా దమ్మున్న కేసీఆర్ లాంటి లీడర్ మాత్రమే, కిందికి పొయ్యే నదిని.. మీదికి మలుపుతడు. అదే మేడిగడ్డ నుంచి గోదారమ్మను పోచంపాడు ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు మలిపేదే ఈ కాళేశ్వరం.

ఈ ప్రస్థానం కాళేశ్వరంతోటే ఆగదు. సమైక్యపాలనలో ఆగమైన పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ ఉమ్మడి జిల్లాల బీళ్లకు కూడా.. పాలమూరు -రంగారెడ్డి, డిండీ ఎత్తిపోతల పథకాల ద్వారా కృష్ణమ్మను మన బీళ్లకు మళ్లించటంతో.. ఆ భూముల్లో బంగారం లాంటి పంటలు పండించే రోజులు మరెంతో దూరంలో లేవు.

**(వ్యాసకర్త: చెన్నూరు శాసనసభ్యులు, పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు)**

# ఉద్యమ దశ, దిశ నిర్దేశకుడు

స్మరణ



**ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి**

జయశంకర్ సార్ పోయి అప్పుడే ఎనిమిదేండ్లయింది. సార్ గుర్తుకొస్తే ఆయన సూచనలతో మేం సాగించిన ఉద్యమ ఘట్టాలు కండ్ల ముందు కదలాడుతయి. ఆనాటి ఆంధ్రా ఆధిపత్యవర్గాలు ఉద్యమాన్ని దెబ్బకొట్టడానికి అనేక కుట్రలు చేసేవి. అయినా వాటిని ఎదుర్కొంటూ మేం చేసిన పోరాటానికి సార్ సూచనలు ఎంతో ఉపయోగపడినయి. జయశంకర్ సార్‌తో మాకు చాలాకాలం నుంచి పరిచయం ఉన్నది. 1973- 74 నుంచి మాకు బాగా సాన్నిహిత్యం పెరిగింది. తెలంగాణ ఉద్యమమే మమ్మల్ని దగ్గరికి చేసింది. మలిదశ ఉద్యమం సాగినప్పుడు మాకు ఉద్యమ దశ దిశ నిర్దేశించింది సారే. హైదరాబాద్‌లో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ (ఇప్పుడు ఇఫ్లూ)లో సార్ రిజిస్ట్రార్‌గా ఉన్నప్పుడు వెళ్ళి కలిసివాళ్ళం. సార్ కాకతీయ విశ్వవిద్యాలయం వీసీగా వచ్చిన తరువాత మాత్రం ఇంకా ఎక్కువగా కలిసి పనిచేసే అవకాశం కలిగింది. తెలంగాణ ఉద్యమం గురించి చర్చ ఎప్పుడూ నడుస్తూ ఉండేది. తెలంగాణ ఉద్యమాన్ని మళ్ళా రాజేసిన క్రమం మరిచిపోలేనిది. అందుకు కొన్ని పరిస్థితులు పురికొల్పాయి. ఉద్యమం ఉధృతమైన దశలో, ఎన్నో ఒత్తిళ్ళ మధ్య ఎంతో జాగరూకతతో ఉద్యమాన్ని నడుపాల్సి వచ్చింది.



1994లో- మేం కాకతీయ విశ్వవిద్యాలయానికి వీసీగా ఆంధ్రాలోని ఒక ఆధిపత్య సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని నియమించారు. అదే సమయంలో వరంగల్ జిల్లా ఎస్పీగా కూడా అదే సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ప్రభుత్వం నియమించింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో వీరు రాజవంశీకుల మాదిరిగా వ్యవహరించేవారు. వారి ఆధిపత్య ధోరణి మాకు ఊపిరాడకుండా చేసింది. వారి ఆధిపత్యానికి వ్యతిరేకంగా విశ్వవిద్యాలయంలోనూ, వరంగల్‌లోనూ తెలంగాణ వారి నుంచి ప్రతిఘటన మొదలైంది. ఈ విషయాలను నిరంతరం చర్చించుకునేవాళ్ళం. మాకు క్రమంగా ఈ పరిస్థితికి మూలాలు తెలంగాణ మీద ఆంధ్రా ఆధిపత్యంలోనే ఉన్నాయనే విషయం అర్థమైంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం ద్వారానే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనేది అర్థమైంది. దాంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతంగా సాధించాలనే నిర్ణయానికి వచ్చినం. ఈ విషయాలన్నీ ఎప్పటికప్పుడు జయశంకర్ సార్‌తో చర్చిస్తూనే ఉన్నాం. 1996 ఆగస్ట్ పదిహేనవ తేదీన ప్రధాని దేవెగౌడ ఎర్రకోట మీది నుంచి ప్రసంగిస్తూ, ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటన మాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. అప్పటివరకు తెలంగాణవాదులం పట్టుదలగా మా లక్ష్యానికి కట్టుబడి ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ విధానం చిన్న రాష్ట్రాలకు వ్యతిరేకమనే అభిప్రాయం ఉండేది. దేవెగౌడ ప్రకటన మాకు ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది.

ఏటా నవంబర్ ఒకటిన బ్లాక్ డే పాటించేవాళ్ళం. కానీ ఈసారి పెద్ద ఎత్తున జరపాలనే నిర్ణయానికి వచ్చినం. భూపతి కృష్ణమూర్తి తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడు. హైదరాబాద్‌లోని ప్రతాప్ కిషోర్ టీపీఎస్ ప్రధాన కార్యదర్శి. రఘువీరారావు కూడా ప్రముఖ తెలంగాణవాది. పదిహేను రోజుల ముందే హైదరాబాద్‌లో ప్రతాప్ కిషోర్ ఇంటిలో సమావేశం అయినం. చాలామంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు. వృద్ధులు అయినా తెలంగాణ రావాలనే ఆకాంక్ష ఉన్నవారు. వారిలో నేను అందరి కన్నా చిన్నవాడిని! హైదరాబాద్‌లోనా, వరంగల్‌లోనా? ఎక్కడ జరుపాలనే చర్చ వచ్చింది. వరంగల్‌లో జరిపితేనే ప్రభావవంతంగా ఉంటుందనేది నా అభిప్రాయం. పైగా భారీ ఎత్తున నిర్వహించాలని పట్టుదలగా ఉన్నది. అప్పటి పరిస్థితుల్లో సభకు వ్యయం భరించడంతోపాటు, అన్ని హంగులు సమకూర్చుకోవడం వరంగల్‌లో అయితేనే సాధ్యం. చివరికి వరంగల్‌లో జరుపాలనే నిర్ణయం జరిగింది. కేయూ అధ్యాపకులు, వరంగల్‌లోని మిత్రులతో పాటు తెలంగాణ వ్యాప్తంగా అందరిని సంప్రదించాను. ఆర్యవైశ్య సత్రం సమావేశ మందిరంలో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేశాను. ఈ సమావేశానికి భారీ స్పందన వచ్చింది. పది జిల్లాల నుంచి మేధావులు, పాత్రికేయులు, కార్యకర్తలు వచ్చారు. కొండా మాధవ రెడ్డి గారు వచ్చారు. ఓయూ ఉపాధ్యాయ సంఘం నాయకుడు ప్రొఫెసర్ పురుషోత్తమ్ రెడ్డిగారు వచ్చారు. జయశంకర్ సార్‌కు కూడా ఈసభ ఎంతో ధైర్యాన్నిచ్చింది. మా అందరికి ఉద్యమాన్ని ఇంకా రాజేయాలనే తపన నెలకొన్నది. తెలంగాణ ఉద్యమంలో ఈ సభ మైలురాయి.

వరంగల్ సమావేశం తరువాత ఉద్యమం పుంజుకోవడం మొదలైంది. ఉపాధ్యాయ, విద్యార్థి వర్గాలు చురుగ్గా పాల్గొంటున్నారు. పెద్ద ఎత్తున భావవ్యాప్తి సాగించడం మొదలుపెట్టాం. ఆదిలాబాద్ మొదలుకొని మహబూబ్‌నగర్, ఖమ్మం వరకు తెలంగాణ అంతటా కదలిక వచ్చింది. ఎక్కడ ఎవరు సమావేశం ఏర్పాటు చేసినా వెళ్ళేవాళ్ళం. చూస్తుండగానే వందలాది మీటింగ్‌లు జరిగాయి. తీవ్రవాదశక్తులు తెలంగాణ ఉద్యమానికి మద్దతు ప్రకటించాయి. దీనిని సాకుగా తీసుకొని పోలీసులు అణిచివేత సాగించడం మొదలు పెట్టారు. దీంతో ఆర్‌ఎస్‌యు మొదలుకొని ఆర్‌ఎస్‌ఎస్ వరకు అన్ని సిద్ధాంతాల వాళ్ళు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనవచ్చునని జయశంకర్‌సార్ ప్రకటించారు. దీంతో తెలంగాణ ఉద్యమ సార్వజనీనతను స్పష్టంగా చెప్పినట్టయింది. దీనికి ఏ ఒక్కరి ఉద్యమంగా ముద్రవేసి అణచివేయకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నాం. ఉద్యమం ఒక స్థాయికయితే వచ్చింది. కానీ తెలంగాణ సాధించాలంటే రాజకీయ శక్తి ఉండాలని జయశంకర్ సార్ ఎప్పుడూ అంటూ ఉండేవారు. ఇంద్రా రెడ్డి కూడా ఉద్యమంలోకి వచ్చారు. చాలామంది ఆసక్తి చూపించారు. కానీ తెలంగాణ రాజకీయ శక్తి ఏర్పడలేదు.

ఈలోగా కేసీఆర్ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. తెలంగాణలో విద్యుత్ పరిస్థితిపై ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలోని సమాచారం ఒక పత్రికలో ప్రముఖంగా వచ్చింది. దీన్ని చూసిన తరువాత మేం కేయూ నుంచి వెళ్లి కేసీఆర్‌ను కలిసినం. తాను స్టడీ చేయడానికి కొంత టైమ్ తీసుకుంటానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్‌లో జయశంకర్‌సార్‌ను కలిసారు. తాను ఇప్పటి వరకు ఎంతో మంది నాయకులను చూశానని. కానీ కేసీఆర్ చాలా షార్ప్‌గా ఉన్నారని ఆ తరువాత జయశంకర్ సార్ మాతో అన్నారు. జయశంకర్‌సార్‌కు కేసీఆర్‌పై మొదట్లోనే గట్టి నమ్మకం ఏర్పడ్డది. కేసీఆర్ ఎత్తుగడలు వేస్తూ పోయే కొద్దీ ఆయనకు అండగా నిలిచారు. కేసీఆర్‌కు జయశంకర్‌సార్ మద్దతుగా నిలువకుండా చేయాలనే ప్రయత్నాలు సాగినయి. కొందరు కుల సంఘాలు నాయకులు కూడా కేసీఆర్‌కు మద్దతు ఇవ్వవద్దని తీవ్ర ఒత్తిడి తెచ్చినా జయశకంర్ సార్ వినలేదు. 'మనం ఎంతోమంది రాజకీయ నాయకులను చూసినం. ఈయనంత ఉత్తములు ఎవరూ కనిపించలేదు. మనకు కొన్ని విభేదాలున్నా సర్దుకుపోవాలె గాని వ్యక్తిగత రాగద్వేషాలు ఉద్యమంలో పెట్టుకోవద్దు' అని జయశంకర్ సార్ స్పష్టంగా చెప్పేవారు. కుల మతాలకు అతీతంగా ఉద్యమం సాగాలని అన్నారు. మొదట తెలంగాణ సాధించుకోవాలె, ఆ తరువాత ఏవైనా చేసుకోవచ్చు అన్నారు. ఎటువంటి సందేహాలు వచ్చినా, ఒత్తిడులు వచ్చినా జయశంకర్‌సార్ ఎప్పటికప్పుడు మా వెంట ఉండి సూచనలు ఇచ్చేవారు. తెలంగాణ ఏర్పాడుతుందని జయశంకర్ సార్ బలంగా నమ్మేవారు. తన జీవితమంతా పరితపించిన తెలంగాణ రాష్ట్రాన్ని కళ్ళారా చూడకుండానే ఆయన కాల ధర్మం చెందడం తలుచుకున్నప్పుడల్లా బాధగా ఉంటుంది.

**(రచయిత: తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్)**

**(నేడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి)**

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Katta Shekar Reddy.** Ph: +91 878 2283899, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.



## కాళేశ్వరంతో బాధ్యత మరింత పెరిగింది

శంకుస్థాపన చేసిన మూడేండ్లలోపే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి ప్రారంభించడం దేశానికే గర్వకారణం. ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని రైతులు పెద్ద పండుగలా జరుపుకోవాలి. కాళేశ్వరంతో పౌరసరఫరాల సంస్థ బాధ్యత మరింత పెరిగింది. ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 141 టీఎంసీల నీటి నిల్వలతో 45 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందుతుంది. సాగువిస్తీర్ణం పెరిగి ధాన్యం దిగుబడి సైతం భారీగా పెరుగనున్నది. రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరంట్ వంటి పథకాలతో రెండు, మూడేండ్లుగా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు పెరిగాయి. ఈ ఏడాది యాసంగి, వానకాలంలో ఇప్పటి వరకు 14.5 లక్షల మంది రైతుల నుంచి 77 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం.

– మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పౌరసరఫరాల సంస్థ చైర్మన్



## సాగునీటి శకం ప్రారంభం

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో తెలంగాణలో సాగునీటి శకం ప్రారంభమవుతున్నది. తెలంగాణకే కాకుండా యావత్ దేశానికి ఈ ఎత్తిపోతల పథకం తలమానికంగా నిలుస్తుంది. సీఎం కేసీఆర్ ప్రత్యేకశ్రద్ధతో ఈ పథకం శరవేగంగా పూర్తయి.. నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధమైంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో రాష్ట్రం సస్యశ్యామలమవుతుంది. వచ్చేనెలలో కాళేశ్వరం నీటిని ఎస్సారెస్పీకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం. కాళేశ్వరం నీటితో జిల్లా రూపురేఖలు మారిపోతాయి.

– అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, అటవీ పర్యావరణశాఖ మంత్రి






# 16 జిల్లాల్లో వాన

భద్రాద్రి, కరీంనగర్ జిల్లాల్లో భారీగా..

భద్రాద్రిలో పొంగిపొర్లిన వాగులు ■ పిడుగుపాటుకు ఆరు పశువులు మృత్యువాత

ఆదిలాబాద్‌లో రైతు మృతి ■ కరీంనగర్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం

వర్షం రాకతో సాగుకు సన్నద్ధమవుతున్న రైతన్న



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పెద్దవాగు పొంగి వంతెన పైనుంచి ఉధృతంగా పారుతున్న వరదనీరు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** రాష్ట్రంలోని 16 జిల్లాల్లో గురువారం వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్ జిల్లాల్లో భారీ వర్షం కురవగా మిగతా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి జల్లులు పడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్దవాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పిడుగుపాటుకు ఆరు పశువులు మృత్యువాత పడ్డాయి. ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు రైతు మృతి చెందాడు. ఆసిఫాబాద్ జిల్లాలో గాలుల బీభత్సానికి పలు ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. భూపాలపల్లి జిల్లాలో పలు స్తంభాలు నేలకొరిగాయి. కరీంనగర్‌లో భారీ వర్షానికి ప్రధాన రహదారుల్లో భారీగా వరద నిలిచింది. వర్షాల రాకతో ఊపిరి పీల్చుకున్న రైతులు సాగు పనులకు సన్నద్ధమవుతున్నారు.

**పొంగిన పెద్దవాగు.. రాకపోకలు బంద్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అశ్వారావుపేట, గుండాల, టేకులపల్లి, కరకగూడెం, కొత్తగూడెం మండలాల్లో భారీ వర్షం కురవడంతో రోడ్లపై వరద నీరు నిలిచింది. టేకులపల్లి మండలం పెద్దవాగు పొంగడంతో స్టేజీ– పెట్రాంచెలక మధ్య ఉన్న వంతెన మునిగిపోయింది. దీంతో రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. మరోవైపు కరకగూడెం మండలం తుమ్మలగూడెం పంచాయతీ రేగుళ్లలో నాలుగు దుక్కిటెద్దులు, రెండు ఆవులు మృత్యువాతపడ్డాయి. ఖమ్మం నగరంలో ఓ మోస్తరు వర్షం పడింది. ఖమ్మంరూరల్, చింతకాని, రఘునాథపాలెం, కొణిజర్ల, కామేపల్లి తదితర మండలాల్లో చిరుజల్లులు కురిశాయి.

**కరీంనగర్‌లో..**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, తిమ్మాపూర్, శంకరపట్నం, హుజూరాబాద్, ఇల్లందకుంట, జమ్మికుంట, సైదాపూర్ మండలాల్లో వర్షం పడింది. గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లో అక్కడక్కడా వర్షం కురిసింది. పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో రెండు గంటలపాటు తెరిపి లేకుండా వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో చిరుజల్లులు కురిశాయి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, తాండూరు మండలాల్లో ఓ మోస్తరు, మిగితాచోట్ల చిరు జల్లులు కురిశాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించగా ఆసిఫాబాద్ మండలం మోవడ్‌లో ఐదు ఇండ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి.

**పిడుగుపాటుకు రైతు మృతి**

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గుడిహత్నూర్, తాంసి, ఇచ్చోడ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉట్నూర్ మండలం లక్షెటిపేట్‌లో పిడుగుపాటుకు మెస్రం మారుతి అనే రైతు మృతి చెందాడు.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

వరంగల్ అర్బన్ జిల్లా ఐనవోలు, ధర్మసాగర్ మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. వరంగల్ నగరంలో చిరుజల్లులు పడ్డాయి. వేలేరులో పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృత్యువాతపడింది. వరంగల్ రూరల్ జిల్లా దామెర, సంగెం, నర్సంపేట, ఆత్మకూరు, పరకాల మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ములుగు జిల్లా కేంద్రంతోపాటు మంగపేట, తాడ్వాయి మండలాల్లో భారీ వర్షం కురవగా.. వెంకటాపూర్, గోవిందరావుపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు మండలాల్లో ఉరుములతో కూడిన ఓ మోస్తరు వర్షం పడింది. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌ఘడ్ మండలాల్లో భారీ వర్షం కురవగా, జనగామ, లింగాలఘనపురం, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి, రఘునాథపల్లి మండలాల్లో ఓ మోస్తరు వాన పడింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతోపాటు కొత్తగూడ, డోర్నకల్ మండలాల్లో భారీ వర్షం కురిసింది. కురవి, గార్ల మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురవగా మిగతా మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి.జయశంకర్ భూపాలపలి జిల్లా కేంద్రంతోపాటు చిట్యాల, రేగొండ, మొగుళ్లపల్లి, గణపురం, టేకుమట్ల, మహదేవపూర్ మండలాల్లో ఉరుములతో కూడిన వర్షం పడింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వర్షానికితోడు బలమైన గాలులు వీయడంతో చెల్పూర్ నుంచి భూపాలపల్లి వరకు ఉన్న సింగరేణికి చెందిన మొదటి ఫీడర్ విద్యుత్ లైన్‌కు సంబంధించి ఏడు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. భూపాలపల్లి బొగ్గు గనులకు, కార్మికుల క్వార్టర్లు, సంస్థ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**నవీపేటలో గాలివాన**

నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలో బుధవారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. నందిపేట నుంచి నవీపేట వెళ్లే మార్గంలో చెట్లు విరిగి పడ్డాయి.డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లో గురువారం రాత్రి చిరుజల్లులు కురిశాయి. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట, పిట్లం మండలాల్లో చిరు జల్లులు పడ్డాయి.



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా మోవడ్ గ్రామంలో ఈదురు గాలులకు ఎగిరిపోయిన ఓ ఇంటి పైకప్పు



గురువారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా కురవిలో కురుస్తున్న వర్షం



భారీ వర్షంతో కరీంనగర్‌లోని జ్యోతినగర్ నుంచి యూనివర్సిటీకి వెళ్లే దారిలో నిలిచిన వరద నీరు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగుళ్లలో పిడుగుపాటుకు మృత్యువాతపడ్డ పశువులు

## నేడు రాష్ట్రంలోకి నైరుతి

- మరో రెండ్రోజుల్లో విస్తరించే అవకాశం
- మూడ్రోజులపాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు
- వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రాష్ట్రంలోకి వచ్చేస్తున్నది. ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు ఈ వార్త ఉపశమనం కలిగిస్తున్నది. నైరుతి రుతుపవనాలు శుక్రవారానికి ఏపీలో విస్తరిస్తూ.. తెలంగాణను తాకే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రుతుపవనాలు రాష్ట్రంలో విస్తరించేందుకు మరో రెండ్రోజుల సమయం పట్టొచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి నాగరత్న 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో శుక్ర,శని,ఆదివారాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురువొచ్చని చెప్పారు. వాయు తుఫాన్ కారణంగా రుతుపవనాల రాక ఆలస్యమైందన్నారు. మరోవైపు నిజామాబాద్, మెదక్, ఖమ్మం, కరీంనగర్, నిర్మల్ జిల్లాల్లో శుక్రవారం వడగాడ్పులు వీయొచ్చని ఐఎండీ హెచ్చరించింది. ఈ సీజన్లో రాష్ట్రంలో 96 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేస్తున్నది.

**గ్రేటర్ హైదరాబాద్‌లో ఉక్కపోత**

**హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ఈ నెల 22 తరువాతే గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. గాలిలో తేమశాతం తక్కువగా ఉండటం వల్ల ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నదని పేర్కొన్నారు. గురువారం 37.3 డిగ్రీల గరిష్ఠం, 26.7డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



మంత్రి జగదీశ్‌రెడ్డికి దండం పెడుతూ కృతజ్ఞత తెలుపుతున్న ఇల్లు పొందిన మహిళ

### డబుల్ బెడ్‌రూం ఇండ్లు

## పేదల ఆత్మగౌరవానికి ప్రతీక

- మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, నమస్తే తెలంగాణ :** పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తున్నారని విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో కలెక్టర్ అమయ్‌కుమార్ అధ్యక్షతన చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరిలో నిర్మించిన డబుల్ బెడ్రూం లబ్ధిదారుల ఎంపికకు లాటరీ నిర్వహించారు. జాతీయ రహదారి వెంట గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను చూసి ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికులు ఔరా అనేలా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ నెల 28న సామూహిక గృహ ప్రవేశాలు ఒక పండుగ వాతావరణంలో జరుపుతామన్నారు. లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచేలా 'కాళేశ్వరం'

- జన బలం లేని నేతలే విమర్శలు చేస్తున్నారు
- పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి, చిత్రంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**వరంగల్, నమస్తే తెలంగాణ :** చరిత్రలో నిలిచిపోయేలా కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ నిర్మించారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. జన బలం లేని బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. గురువారం హన్మకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ఆధునీకరించిన మొదటి అంతస్తును ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలువని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ టీఆర్‌ఎస్ ఖాళీ అవుతుందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నాలుగు ఎంపీ స్థానాలు గెలువగానే మిడిసిపడుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే బీజేపీ నాయకులు కేంద్రాన్ని ఒప్పించి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా తీసుకురావాలని మంత్రి డిమాండ్ చేశారు. నీళ్ల కోసం తండ్లాడిన వరంగల్ జిల్లాను సస్యశామలం చేయడానికి నీళ్లిచ్చిన దేవుడు కేసీఆర్ అని మంత్రి అన్నారు. ప్రాజెక్టు ప్రారంభాన్ని పురస్కరించుకుని ప్రతి పల్లె పండుగ చేసుకోవాలనీ, గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆడాలని కోరారు.

**ఎస్‌ఆర్‌ఎస్‌పీ ఆధునీకరణకు రూ.650 కోట్లు**

ఎస్‌ఆర్‌ఎస్‌పీ ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించగా, రూ. 650 కోట్లు మంజూరు చేశారని మంత్రి వెల్లడించారు. రెండు దశల్లో ఎస్‌ఆర్‌ఎస్‌పీ కాలువల్లో పెరిగిన చెట్లను తొలగించడం, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, ప్రతీ చెరువుకు తూముల నిర్మాణం చేయనున్నామని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండా ప్రకాశ్‌రావు, కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, దాస్యం వినయ్‌భాస్కర్, తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

## కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి

- మాజీ ఎంపీ వినోద్‌కుమార్

**కరీంనగర్ కార్పొరేషన్, నమస్తే తెలంగాణ:** దేశం గర్వించేలా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే జాతీయహోదా ప్ర కటించడంతోపాటు రూ.50 వేల కోట్ల నిధులు ఇవ్వాలని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ డి మాండ్ చేశారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ కాళేశ్వరం ప్రాజెక్టు శుక్రవారం ప్రారంభం అవుతుందనీ, ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పండుగన్నారు. ఉద్యమంలో పాల్గొన్న తమ జీవితంలో ఇంత కన్నా ఆనందపడే రోజు ఉండబోదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి రూ.80 వేల కోట్ల వ్యయం అవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లను వెచ్చించిందన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టుకు జా తీయ హోదా కల్పించకుండా విభజన చ ట్టంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదం చేసిందన్నారు. బీజేపీ నాయకులు ఈ ప్రాజెక్టుకు నిధులు ఇచ్చినట్లు చెప్పడం కాదనీ, ఎప్పుడు ఇచ్చారో చెప్పితే బాగుంటుందన్నారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు.



మెరుగైన చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన రూ.5.04 లక్షల విలువైన చెక్కులను మంత్రి నిరంజన్‌రెడ్డి గురువారం లబ్ధిదారుల ఇంటికెళ్లి అందజేశారు. అనంతరం వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

- వనపర్తి, నమస్తే తెలంగాణ



జగిత్యాల జిల్లా చెందోలిలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లును ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

## ప్రజల మదిలో కేసీఆర్ పాలన చెరగని జ్ఞాపకం

సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి :** కేసీఆర్ పాలన ప్రజల మదిలో చెరగని జ్ఞాపకంగా నిలుస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చెందోలిలో గురువారం డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. తెలంగాణ కోసం పుట్టిన టీఆర్‌ఎస్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నదని స్పష్టం చేశారు. పేదలు వారి జీవితంలో నిర్మించుకోలేని స్థాయిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు.

## 124 కిలోల గంజాయి పట్టివేత

**రఘునాథపల్లి :** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోమాల్ల బస్టాండ్ సమీపంలో గురువారం సాయంత్రం కారులో తరలిస్తున్న 124 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గురువారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఖమ్మం నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న కారులో ఐదుగురు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపి సోదా చేయగా, కారు డిక్కీలో రూ.12.50 లక్షల విలువైన 64 ప్యాకెట్ల (124 కిలోలు) ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకకు వాసి చిపూరి రమేష్, మహారాష్ట్రకు చెందిన వెంకటేష్, వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్లకు చెందిన అర్షం రాజ్‌కుమార్, వాసిరి రాజేందర్, లక్ష్మణ్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు వివరించారు.

**గంజాయితో పట్టుబడిన యువకులు**

**సూర్యాపేట సిటీ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ ప్రభుత్వ దవాఖాన సమీపంలో ఇద్దరు వ్యక్తులు ప్లాస్టిక్ కవర్‌తో అనుమానాస్పదంగా సంచరించడాన్ని గమనించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొన్నారు. నల్లగొండ మండలం పానగల్లుకు చెందిన పట్టేటి స్వామి, నల్లగొండకు చెందిన సింగం వంశీగా వీరిని గుర్తించారు. కొంతకాలంగా దవాఖానలో పెయింటింగ్ పని చేస్తూ గంజాయి తాగేందుకు అలవాటు పడినట్టు, ఖమ్మం రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి నుంచి కిలో గంజాయి రూ.3 వేలకు కొనుగోలు చేసినట్లు అంగీకరించారు.

## నిందితుడిని వదిలిపెట్టం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రెడ్డికాలనీ(వరంగల్) :** పసికందుపై లైంగికదాడికి పాల్పడి.. పాప మృతికి కారణమైన కామాంధుడిని కఠినంగా శిక్షించేలా చూస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హన్మకొండ కుమార్‌పల్లిలోని చిన్నారి కుటుంబ సభ్యులను ఎమ్మె ల్యే వినయ్‌భాస్కర్, మేయర్ ప్రకాశ్‌రావు, సీపీ రవీందర్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులను ఓదార్చారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందన్నారు.

## ఆగి ఉన్న లారీకి బస్సు ఢీ

- ఐదుగురికి తీవ్రగాయాలు
- బస్సులో 50 మందికి పైగా ప్రయాణికులు

**కొత్తపల్లి(కరీంనగర్ హెల్త్) :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పెట్రోల్ పంప్ వద్ద ఆగి ఉన్న లారీని మెట్‌పల్లి నుంచి కరీంనగర్ వస్తున్న మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీఎస్ 21జడ్ 0044) గురువారం అర్ధరాత్రి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. కాగా, డ్రైవర్ క్యాబిన్‌లోనే ఇరుక్కున్నాడు. పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి వచ్చి సహాయచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 53 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది.

## 70 కేజీల విత్తనాల పట్టివేత

**వాంకిడి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సోనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చింతగూడ గ్రామంలో గురువారం వాంకిడి ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. చింతగూడ గ్రామానికి చెందిన సీడాం ప్రకాశ్ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోదాలు చేశారు. అందులో 70 కేజీల నకిలీ పత్తి విత్తనాలు లభించాయనీ, వాటి విలువ సమారు రూ. 1 లక్షల 40 వేలు ఉంటుంది. ప్రకాశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.



సిద్దిపేటలో ఎస్‌బీఐ రీజినల్ కార్యాలయ భవన నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న హరీశ్‌రావు

## కేసీఆర్ నాయకత్వంలో ఆర్థికాభివృద్ధిలో ముందంజ

- మాజీమంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట అర్బన్ :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేటలో నూతనంగా నిర్మించనున్న ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయ భవన నిర్మాణానికి ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ ప్రకాశ్‌మిశ్రాతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌కు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గుడ్‌బై

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పెద్ద అంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తన మద్దతుదారులతో సమావేశమై చర్చించారు. సమావేశం ప్రారంభం కాగానే మెజారిటీ కార్యకర్తలు జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను వీడాలని తాను నిర్ణయించుకున్నాననీ, తన వల్ల ఎవరికి ఇబ్బందులు ఉండవన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో భట్టి విక్రమార్క ఆత్మ విశ్వాసం కల్పించలేకపోయారన్నారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడంతోనే కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారన్నారు. పీసీసీ చీఫ్ ఉత్తమ్ కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. తనకు అధిష్ఠానం నోటీస్ ఇచ్చిందనీ.. ప్రజలే కాంగ్రెస్ నాయకత్వానికి షోకాజ్ ఇచ్చే రోజులు వస్తాయని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీ మార్పు వ్యవహారంపై ఉత్తమ్ స్పందించారు. రాజకీయ కారణాలతో వెళితే చెప్పొచ్చని, ఆర్థికపర కారణాలతో వెళ్లే వారిని ఎలా ఆపగలమని అన్నారు.

# నేడు 5వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

- జార్ఖండ్ రాజధాని రాంచీలో పాల్గొననున్న ప్రధాని
- ఈ ఏడాది 'గుండె ఆరోగ్యం కోసం యోగా' నినాదం



నాగపూర్‌లో గురువారం యోగా సాధన చేస్తున్న ప్రపంచంలోనే అత్యంత మరుగుజ్జు మహిళ జ్యోతి ఆమ్గే

**రాంచీ, జూన్ 20:** ఐదో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి భారత్‌తోపాటు యావత్ ప్రపంచం సన్నద్ధమైంది. ప్రధాని మోదీ చొరవతో భారతీయ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించడంతో 2015 నుంచి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జరిగే 5వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జార్ఖండ్ రాజధాని రాంచీ వేదిక కానుంది. ప్రభాత్ తారా స్టేడియంలో ఉదయం 6 గంటలకు ప్రధాని మోదీ యోగా దినోత్సవాన్ని ప్రారంభిస్తారు. ప్రధాని తోపాటు జార్ఖండ్ గవర్నర్ ద్రౌపది ముర్ము, సీఎం రఘుబర్ దాస్, కేంద్ర మంత్రి శ్రీపాద యెస్సో నాయక్ పాల్గొంటారు. సుమారు 40 వేల మంది పాల్గొనే ఈ కార్యక్రమానికి జార్ఖండ్ సర్కార్ భారీ ఏర్పాట్లు చేసింది. తెల్లవారుజామున 3 గంటల నుంచే స్టేడియం గేట్లు తెరుస్తారు. స్టేడియంలో 28 భారీ తెరలు, 200 తాగునీటి కేంద్రాలు, 400 మొబైల్ టాయిలెట్లు, 8 వైద్య బృందాలు, 21 అంబులెన్సులను ఏర్పాటు చేసినట్టు సీఎం రఘుబర్ దాస్ తెలిపారు. ఎన్ఎస్జీ, ఆర్ఏఎఫ్ భద్రతా దళాల మోహరింపుతోపాటు వందకుపైగా సీసీటీవీ కెమెరాలతో గట్టి భద్రతా చర్యలు చేపట్టామన్నారు. 'గుండె ఆరోగ్యం కోసం యోగా' నినాదంతో 5వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు.

# భారతీయ ఆభరణాలు @ 760 కోట్లు




17 కోట్లు పలికిన నిజాం వజ్రాల హారం. (ఇన్‌సెట్‌లో) 23.5 కోట్లు పలికిన గోల్కొండ వజ్రం

**న్యూయార్క్, జూన్ 20:** భారతీయ మహారాజులు, మొఘల్ చక్రవర్తులు, నిజాం నవాబులకు చెందిన పలు ఆభరణాలు, వస్తువులకు వేలంలో భారీ ధర పలికింది. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత క్రిస్టీ సంస్థ పలు నగలను వేలం వేయగా రూ.760 కోట్ల (109 మిలియన్ డాలర్లు) ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ నగలకు దక్కిన ధరల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. స్వయంగా క్రిస్టీ సంస్థే ఈ వివరాలను ట్విట్టర్‌లో వెల్లడించింది. 'మహారాజులు, మొఘలుల వైభవం' పేరుతో నిర్వహించిన ఈ వేలంలో దాదాపు 400 విలువైన వస్తువులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నది. ఈ వేలంలో 'ఆర్కోట్-2' పేరుగల 17 క్యారట్ల గోల్కొండ వజ్రం అత్యధికంగా రూ.23.5 కోట్లు పలికింది. నిజాం నవాబులకు చెందిన వజ్రాల నగకు రూ.17 కోట్లు, 33 క్యారట్ల మరో వజ్రాల నగకు రూ.10.5 కోట్లు పలికినట్లు సంస్థ వెల్లడించింది. ఈ వేలంలో ఆభరణాలతోపాటు వజ్రాలు, రంగురాళ్లు, కత్తులు తదితర వస్తువులను అందుబాటులో ఉంచింది. 2011లో 'ద కలెక్షన్ ఆఫ్ ఎలిజబెత్ టేలర్' పేరుతో నిర్వహించిన వేలం దాదాపు రూ.950 కోట్లతో (144 మిలియన్ డాలర్లు) మొదటి స్థానంలో నిలువగా, తాజాగా జరిగిన భారతీయ ఆభరణాల వేలం రెండో స్థానాన్ని దక్కించుకున్నది.

# మాజీ ఐపీఎస్‌కు యావజ్జీవ శిక్ష

29 ఏండ్ల నాటి లాకప్ డెత్ కేసులో సంజీవ్‌భట్‌పై గుజరాత్ కోర్టు తీర్పు

ఒక కానిస్టేబుల్‌కు యావజ్జీవం, నలుగురు పోలీసులకు రెండేండ్ల జైలు



సంజీవ్‌భట్

**జామ్‌నగర్:** గుజరాత్‌లో 29 ఏండ్ల క్రితం జరిగిన లాకప్ డెత్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి సంజీవ్‌భట్‌కు జామ్‌నగర్ సెషన్స్ కోర్ట్ జడ్జి డీఎన్ వ్యాస్ యావజ్జీవ జైలు శిక్ష విధించారు. కానిస్టేబుల్ ప్రవీణ్‌సింగ్ ఝాకు యావజ్జీవ శిక్ష, ఎస్సైలు దీపక్ షా, శైలేష్ పాండ్యా, కానిస్టేబుళ్లు ప్రవీణ్ సింగ్ జడేజా, అనూప్ సింగ్ జెత్వా, కేశుభా జడేజాకు రెండేండ్ల జైలుశిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు. 1990లో బీజేపీ సీనియర్ నేత అద్వానీ చేపట్టిన రథయాత్ర అక్టోబర్ 30న గుజరాత్‌లోని జామ్‌నగర్ జిల్లా జంజోద్‌పూర్‌కు చేరుకున్నది. నాడు ఆ ప్రాంతంలో మత ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో అరెస్టయిన 150 మందిలో ప్రభుదాస్ వైష్ణవి అనే వ్యక్తి విడుదలైన వెంటనే అనారోగ్యంతో దవాఖానలో చేరి.. చికిత్స పొందుతూ మృతి చెందారు. లాకప్‌లో హింసించినందుకే వైష్ణవి మరణించాడని ఆయన సోదరుడు ఏఎస్పీ సంజీవ్‌భట్‌తోపాటు మరో ఆరుగురు పోలీస్ అధికారులపై ఫిర్యాదుచేశారు. ఇటీవల గుజరాత్ ప్రభుత్వ అనుమతితోనే ఆ రాష్ట్ర పోలీసులు చేపట్టిన దర్యాప్తులో భట్ తదితరుల పాత్రపై పక్కా ఆధారాలు లభించాయి.



# జమిలి ఎన్నికలు తక్షణావసరం

## ప్రతి పౌరునికి సాధికారత కల్పిస్తాం
## జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

అవినీతి ఏ రూపంలో ఉన్నా సహించం

వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడి

పర్యావరణ హితంగా మౌలికసదుపాయాల కల్పన

పార్లమెంట్‌నుద్దేశించి చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి ఉద్ఘాటన



పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్; చిత్రంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా

### మౌలిక సదుపాయాలకు పెద్దపీట

దేశంలో అభివృద్ధికి, శ్రేయస్సుకు ఊతమిచ్చేవి మౌలిక వసతులని పేర్కొన్న రాష్ట్రపతి.. తమ ప్రభుత్వం 2022 నాటికి 35వేల కి.మీ. పొడవున రహదారులను నిర్మించనుందని చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తామన్నారు. తాము కల్పించబోయే మౌలిక సదుపాయాలన్నీ పర్యావరణ హితంగా ఉంటాయన్నారు. గ్యాస్ గ్రిడ్, ఐ-వేస్ వంటి ఆధునిక సదుపాయాల కల్పనను వేగవంతం చేశామని, పీఎన్జీ, సీఎన్జీ వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. కాగా, మధ్యతరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం రియల్‌ఎస్టేట్ రంగంలో నల్లధనానికి కళ్లెం వేసిందని రాష్ట్రపతి కోవింద్ చెప్పారు. ప్రభుత్వ సేవలు, ప్రజా జీవనం నుంచి అవినీతిని నిర్మూలించే చర్యలను ఉత్సాహంతో చేపడుతామని చెప్పారు. అభివృద్ధిని ప్రోత్సహించేందుకు, ఉపాధి అవకాశాల సృష్టికి ప్రభుత్వం త్వరలోనే నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తుందన్నారు.

**న్యూఢిల్లీ, జూన్ 20:** దేశానికి జమిలి ఎన్నికలు తక్షణ అవసరమని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశంలో నిత్యం ఏదో ఒక చోట ఎన్నికలు జరుగుతుండటం వల్ల అభివృద్ధి కుంటుపడుతున్నదని చెప్పారు. పటిష్ఠమైన, సురక్షితమైన, సమ్మిళితమైన భారతాన్ని సృష్టించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి గురువారం ప్రసంగిస్తూ కేంద్రం విజయాలను, లక్ష్యాలను వివరించారు. జాతీయ భద్రత తమ ప్రథమ ప్రాధాన్యమన్నారు. లక్షిత దాడులు, బాలాకోట్‌పై వైమానిక దాడులతో ప్రభుత్వం తన సామర్థ్యాన్ని, ఉద్దేశాన్ని స్పష్టం చేసిందని చెప్పారు. భవిష్యత్‌లోనూ దేశ భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ట్రిపుల్ తలాక్, నిఖా హలాలా వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, అవినీతిపై ఉక్కుపాదం మోపే చర్యలను మరింత ఉధృతం చేస్తుందని రాష్ట్రపతి చెప్పారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికలు భారత ప్రజాస్వామ్య విశ్వసనీయతను మరింత ఇనుమడింపజేశాయని పేర్కొన్నారు. తరుచూ ఎన్నికలతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని అన్నారు. అందువల్ల అభివృద్ధి దాయకమైన 'ఒకేదేశం-ఒకే ఎన్నికలు' అన్న ప్రభుత్వ ప్రతిపాదనపై సభ్యులు తీవ్రంగా ఆలోచించాలని సూచించారు. 'జమిలి ఎన్నికలు నేడు దేశానికి ఎంతో అవసరం. ఈ విధానం అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. రాజకీయ పార్టీలన్నీ సిద్ధాంతాలకనుగుణంగా.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా తమ శక్తియుక్తులను వినియోగించే అవకాశం లభిస్తుంది' అని రామ్‌నాథ్ కోవింద్ అన్నారు.

**నవభారతంలో అందరికీ సాధికారత**

నవ భారతంలో 2022 నాటికి ప్రతి పౌరునికి సాధికారత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి కోవింద్ తెలిపారు. లోక్‌సభకు ఈసారి దాదాపు సగం మంది కొత్తవారు ఎన్నికయ్యారని, ఎన్నడూ లేనంతగా ఈసారి 78 మంది మహిళల ప్రాతినిధ్యం కనిపిస్తున్నదని, ఇది నవ భారత దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నదని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే జాతీయ ఆర్థిక స్థితి పటిష్ఠంగా ఉంటుందన్నారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు రానున్న రోజుల్లో రూ.25 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని మోదీ పాల్గొన్నారు.

**2022లో భారత్‌లో జీ 20 సదస్సు**

ఈనాడు ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మరింత బలపడ్డాయని రాష్ట్రపతి కోవింద్ అన్నారు. అంతర్జాతీయంగా భారత్‌కు ప్రాధాన్యం ఉన్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో 2022లో జీ 20 సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వనున్నదన్నారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరికి ప్రపంచం మద్దతునిస్తున్నదడానికి జైషే మహమ్మద్ ఉగ్రవాది మసూద్ అజర్‌ను 'అంతర్జాతీయ ఉగ్రవాది' గా ప్రకటించడమే నిదర్శనమన్నారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్సీ) విధానాన్ని ప్రాధాన్యత అవసరాన్ని బట్టి అమలు చేస్తామని చెప్పారు.

**ఒకే ఏడాదిలో రెండోసారి!**

పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి కోవింద్ ప్రసంగించడం ఈ ఏడాది ఇది రెండోసారి. మోదీ సర్కార్ రెండోసారి అధికారాన్ని చేపట్టాక జరుగుతున్న తొలి పార్లమెంట్ సమావేశాలనుద్దేశించి గురువారం ప్రసంగించారు. గత ఫిబ్రవరిలో ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడూ రాష్ట్రపతి ఉభయసభలనుద్దేశించి ప్రసంగించారు. కొత్త లోక్‌సభ ఎన్నికైనప్పుడు, ప్రతి బడ్జెట్ సమావేశాల ముందు రాష్ట్రపతి పార్లమెంట్‌నుద్దేశించి ప్రసంగించడం సంప్రదాయంగా వస్తున్నది.

# హిమాచల్‌లో లోయలో పడిన బస్సు
## 44 మంది మృతి



లోయలో పడడంతో నుజ్జునుజ్జయిన బస్సు

**సిమ్లా, జూన్ 20:** హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర విషాదం చోటుచేసుకున్నది. గురువారం సాయంత్రం దాదాపు 80 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదవశాత్తూ లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో 44 మంది మరణించారు. మరో 34 మంది వరకు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నదని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. ఒక ప్రైవేట్ బస్సు గురువారం సాయంత్రం కులు జిల్లాలోని బంజర్ నుంచి గడగుషైనికి బయలుదేరినప్పుడు బస్సులో ప్రయాణిస్తున్న వారిలో కొందరు టాప్‌పై కూర్చున్నారని స్థానికులు తెలిపారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో బస్సు బంజర్ తాలుకాలోని ధోత్‌మోర్ ప్రాంతంలో ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. దాదాపు 300 మీటర్ల లోతులోకి పడిపోయింది. లోయలో బండరాళ్లపై పడటంతో బస్సు నుజ్జునుజ్జయింది. వెంటనే స్థానికులు సహాయ చర్యలు చేపట్టారు. సహాయ చర్యలు కొనసాగుతున్నాయని కులు జిల్లా ఎస్పీ షాలిని అగ్నిహోత్రి తెలిపారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నదన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, రాత్రి ప్రయాణమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించింది. బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.50 వేలు అందిస్తామన్నది.

**ప్రముఖుల సంతాపం**

బస్సు ప్రమాదం పట్ల ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, సీఎం జైరామ్ ఠాకూర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**కాల్వలోపడిన వ్యాన్**
**ఏడుగురు చిన్నారులు గల్లంతు**

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ వ్యాన్ వంతెనపై నుంచి కాల్వలోపడింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు చిన్నారులు గల్లంతయ్యారు. 29 మంది పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న వాహనం లక్నో జిల్లా నగ్రమ్ వద్ద అదుపుతప్పి ఇందిరా కాల్వలో పడిపోయింది. స్థానికులిచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరిన పోలీసులు సహాయ చర్యలు చేపట్టి 22 మందిని కాపాడారు. ఐదుగురు బాలలు, ఇద్దరు బాలికల జాడ తెలియలేదు. గజ ఈతగాళ్లతో గాలించినా ప్రయోజనం లేకపోయింది. గల్లంతైన వారంతా 10 ఏండ్ల లోపు వయసు వారే. వీరు కాల్వలో కొట్టుకుపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో కాల్వ గేట్లు మూసి నీటి ఉధృతిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. గల్లంతైన తమ చిన్నారుల కోసం వారి తల్లిదండ్రులు వేదనతో తల్లడిల్లారు.

# పాక్‌తో చర్చల ప్రస్తావన అబద్ధం

**న్యూఢిల్లీ, జూన్ 20:** పాకిస్థాన్‌తో చర్చలు జరిపేందుకు భారత్ సిద్ధంగా ఉన్నదని ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారంటూ పాక్ మీడియాలో వచ్చిన వార్తలను భారత విదేశాంగశాఖ ఖండించింది. మోదీ, జైశంకర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, విదేశాంగ మంత్రి ఖురేషీ లేఖలు రాశారు. దీనికి వారు రాసిన ప్రత్యుత్తరాలు గురువారం పాకిస్థాన్ ప్రభుత్వానికి చేరాయని, పాక్‌తో చర్చలు జరిపేందుకు భారత్ సిద్ధంగా ఉన్నదని వారు చెప్పారంటూ పాక్ మీడియా కథనాలు ప్రచురించింది. దీనిపై భారత విదేశాంగశాఖ కార్యదర్శి రవీశ్‌కుమార్ స్పందించారు. విదేశాంగ విధానంలోభాగంగా మాత్రమే మోదీ, జైశంకర్ స్పందించారని చెప్పారు. 'ఆ లేఖల్లో భారత్.. పాక్‌తో సహా పొరుగు దేశాలతో సుహృద్భావ వాతావరణాన్ని కోరుకుంటున్నదని తెలిపారు. భారత్-పాక్ మధ్య విశ్వసనీయ వాతావరణాన్ని నెలకొల్పాల్సి ఉన్నదని, ఉగ్రవాదాన్ని, హింసను, విద్వేషాలను రూపుమాపాల్సి ఉన్నదని స్పష్టం చేశారు. ఎక్కడా చర్చల ప్రస్తావన లేదు' అని రవీశ్ వివరించారు. ఆ లేఖలు ఈ నెల 12నే పాక్ ప్రభుత్వానికి చేరాయని, వీటిని పాక్ మీడియా వక్రీకరించిందని మండిపడ్డారు.

# ఆ నినాదాలకు అనుమతిలేదు!

సభలో 'జై శ్రీరామ్', 'అల్లాహ్ అక్బర్' నినాదాలపై స్పీకర్ ఓంబిర్లా స్పందన



**న్యూఢిల్లీ, జూన్ 20:** చట్ట సభల్లో మతపరమైన నినాదాలు చేయడానికి అనుమతి లేదని, సభ సజావుగా సాగడానికి అన్ని పార్టీలతో సమావేశమై ఈ విషయంపై చర్చిస్తామని గురువారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీల చేత మంగళవారం ప్రొటెం స్పీకర్ వీరేంద్ర కుమార్ ప్రమాణ స్వీకారం చేయించిన సమయంలో పలువురు ప్రతిపక్ష ఎంపీలు ప్రమాణ స్వీకారానికి వస్తున్నప్పుడు 'భారత్ మాతాకీ జై', 'జై శ్రీరామ్' అంటూ బీజేపీ ఎంపీలు నినాదాలు చేశారు. ఉన్నావో నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ నేత సాక్షి మహారాజ్ తన ప్రమాణం పూర్తయ్యాక, 'భారత్ మాతాకీ జై', 'జై శ్రీరామ్' అంటూ నినదించారు. దీనికి అసదుద్దీన్‌ఓవైసీ 'జై భీమ్' 'అల్లాహ్ అక్బర్' అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో.. లోక్‌సభ సభ్యులు సభలో మతపరమైన నినాదాలు చేయడం, ప్లకార్డులు పట్టుకొని స్పీకర్ పోడియం దగ్గరికి రావడం సరికాదని ఓంబిర్లా అన్నారు. అయితే, 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' వంటి నినాదాలను సభలో ఉచ్చరించకూడదని ఎవరూ చెప్పలేదని ఆయన పేర్కొన్నారు. 'సభ్యులు ప్లకార్డులు పట్టుకొని స్పీకర్ పోడియం వద్దకు రాకూడదు. ఈ చర్యలు పార్లమెంట్ గౌరవాన్ని భంగపరుస్తాయి.సభ్యులు తమ సందేశాల్ని తెలియజేయడానికి వేర్వేరు పద్ధతులున్నాయి' అని అన్నారు. 'పోడియంలోకి చొచ్చుకొని వస్తూ, ప్లకార్డులు చూపే వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అన్ని పార్టీలను సంప్రదించి నిర్ణయం తీసుకుంటాం. సభలో తమ వాణిని వినిపించడానికి అన్ని పార్టీలకు అవకాశముంటుంది' అని స్పీకర్ అన్నారు.

# బెంగాల్‌లో ఆగని హింస

భట్‌పరాలో ఘర్షణ.. పోలీసు కాల్పులు

ఇద్దరు మృతి, ముగ్గురికి గాయాలు

రాష్ట్ర పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేస్తామంటున్న బీజేపీ నేతలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న తుపాకీ, నాటుబాంబు

**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం మళ్లీ అల్లర్లు చెలరేగాయి. కోల్‌కతాకు 30 కి.మీ. దూరంలోని భట్‌పరా ప్రాంతంలో రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. పరస్పరం నాటు బాంబులు, తుపాకులతో దాడులకు పాల్పడ్డాయి. దీంతో రంగంలోకి దిగిన రాపిడ్ యాక్షన్స్ ఫోర్స్ బలగాలు బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతోపాటు గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘర్షణలో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారు. అయితే పోలీసుల కాల్పుల కారణంగానే వీరు మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురికి వైద్యం అందిస్తున్నారు. మరోవైపు ఈ ఘర్షణ నేపథ్యంలో భట్‌పరా ప్రాంతంలో 144వ సెక్షన్‌ను విధించారు. బెంగాల్‌లో శాంతిభద్రతల పరిస్థితిపై కేంద్రం నుంచి ఒత్తిడి ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాజా ఘటన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులతో సచివాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. తాజా అల్లర్లకు తృణమూల్ కాంగ్రెస్ గూండాలే కారణమని స్థానిక బీజేపీ నేత అర్జున్ సింగ్ ఆరోపించారు. రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు భట్‌పరాను సందర్శిస్తారని, కేంద్రహోంమంత్రి అమిత్ షాకు నివేదిక సమర్పిస్తారని ఆయన వెల్లడించారు.

**మమతకు.. ముస్లిం ప్రముఖుల లేఖ**

జూనియర్ డాక్టర్లపై దాడి, మాజీ మిస్ ఇండియా యూనివర్స్ ఉషోషి సేన్‌గుప్తాపై వేధింపుల ఘటనల్లో తమ మతస్థుల ప్రమేయంపై చింతిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి కోల్‌కతాకు చెందిన 46 మంది ముస్లిం ప్రముఖులు గురువారం లేఖ రాశారు.

# కొత్త సారథిపై నిర్ణయం పార్టీదే!

కాంగ్రెస్ అధ్యక్షుడిని నేను నియమించబోను: రాహుల్



**న్యూఢిల్లీ, జూన్ 20:** కాంగ్రెస్ కొత్త సారథిని పార్టీ ఎన్నుకుంటుందేగానీ, తాను కాదని ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిని తాను నియమించనని, అదంతా పార్టీ తీసుకునే నిర్ణయమని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయానికి బాధ్యత వహిస్తూ అధ్యక్షుడిగా రాజీనామా చేస్తున్నట్లు రాహుల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కొత్త సారథి ఎవరన్న విలేకరుల ప్రశ్నలపై గురువారం రాహుల్‌గాంధీ పైవిధంగా స్పందించారు. రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్‌కు పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించాలన్న ప్రతిపాదనను తాను ఆమోదించినట్లు వచ్చిన వార్తలను తోసిపుచ్చారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం రాజీనామా చేస్తానని రాహుల్ చెప్పినప్పటికీ.. పార్టీ అత్యున్నత నిర్ణాయక వేదిక అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఆయన ప్రతిపాదనను తిరస్కరించింది. అన్ని స్థాయిల్లో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని రాహుల్‌ను కోరింది. కానీ, పార్టీ అధ్యక్షుడి బాధ్యతల నుంచి వైదొలుగాలన్న తన నిర్ణయాన్ని రాహుల్ ఏమాత్రం సడలించటం లేదని, ఇప్పటికీ దానికే కట్టుబడి ఉన్నట్లు తెలుస్తున్నది. మరోవైపు, పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు అంశాన్ని ప్రస్తావించడంపై రాహుల్ స్పందిస్తూ.. రాఫెల్ ఒప్పందంలో అవినీతి జరిగిందని తాను ఇప్పటికీ విశ్వసిస్తున్నానని చెప్పారు. దీనిపై దర్యాప్తు జరుగాల్సిందేనన్నారు.

# ఉగ్రవాదిని ప్రేమించాననంటూ వేధిస్తున్నారు..

తండ్రి రాకేష్, సోదరుడు హృతిక్‌రోషన్‌పై సునైనా ఆరోపణలు

న్యాయం కోసం కంగనాను ఆశ్రయించానని వెల్లడి



తల్లిదండ్రులు, సోదరుడు హృతిక్‌తో సునైనా

**ముంబయి:** ఉగ్రవాదిని ప్రేమించానంటూ తన తండ్రి రాకేష్ రోషన్ చెంపపై కొట్టారని, తన సోదరుడు, బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ కూడా వేధింపులకు పాల్పడుతున్నారని ఆయన సోదరి సునైనా ఆరోపించారు. తన సమస్యపై న్యాయం కోసం బాలీవుడ్ నటి కంగనా రౌనత్‌ను ఆశ్రయించినట్లు ఓ ఇంటర్వ్యూలో ఆమె అంగీకరించారు.'సునైనా రోషన్ ఓ ముస్లిం వ్యక్తిని ప్రేమించినందుకు కుటుంబం ఆమెను వేధిస్తున్నది. తండ్రి కొట్టారు. సోదరుడు ఆమెను జైల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కంగనా సహాయం సునైనా కోరుతున్నారు' అని కంగనా సోదరి రంగోలి ఇటీవల చేసిన వరుస ట్వీట్లను సునైనా సమర్థించారు. జర్నలిస్ట్ అయిన తన ప్రియుడు రుహైల్ అమీన్ గత ఏడాది ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యారని, ఆయన ఉగ్రవాది అయితే మీడియాలో ఎలా ఉంటారని ప్రశ్నించారు. ముస్లిం అయినందునే తన కుటుంబం రుహైల్‌ను తనకు దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, దీంతో తాను నిత్యం నరకం అనుభవిస్తున్నానని ఆవేదన వ్యక్తంచేశారు. కంగనా కూడా తనలాగే న్యాయం కోసం పోరాడుతున్నారని, అందుకే సహాయం కోసం ఆమెను కలిసినట్టు వివరించారు. తన సోదరుడు హృతిక్, కంగన మధ్య సంబంధాన్ని ప్రస్తావిస్తూ.. నిప్పు లేనిదే పొగ రాదని గుర్తు చేశారు.

# భారత హెచ్-1బీ వీసాల్లో కోత!

**న్యూఢిల్లీ:** అమెరికా-భారత్ మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతున్న వేళ భారత్‌ను దెబ్బ తీసేందుకు అమెరికా 'హెచ్-1బీ వీసా' అస్త్రాన్ని ప్రయోగించనున్నది. డాటా లోకలైజేషన్ చేస్తున్న దేశాలకు హెచ్-1బీ వీసాల్లో 10-15 శాతం కోత విధించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నట్టు ఆ దేశ మీడియా పేర్కొన్నది. అంతర్జాతీయ సంస్థలు భారతీయుల డేటాను భారత్‌లోనే నిల్వ చేయాలంటూ కేంద్రం ఇటీవల కొత్త నిబంధలను తీసుకొచ్చింది. ఇది పలు అమెరికా కంపెనీలకు ఆర్థికంగా భారం కానున్నది. ఈ నేపథ్యంలో భారత ఐటీ రంగాన్ని దెబ్బతీసేందుకు హెచ్-1బీ వీసాల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అమెరికా ఏటా జారీ చేసే 85వేల హెచ్-1బీ వీసాల్లో 70 శాతం వరకు భారతీయులే పొందుతున్నారు. వీటిని తగ్గించాలన్న ప్రతిపాదనలు అమల్లోకి వస్తే టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీలపై పెద్ద దెబ్బ పడుతుందని విశ్లేషకులు చెప్తున్నారు.

# అమెరికా డ్రోన్ విమానాన్ని కూల్చేశాం

ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటన

ఇరాన్ చాలా పెద్ద తప్పు చేసింది: ట్రంప్

**టెహ్రాన్, జూన్ 20:** తమ భూభాగంలోకి ప్రవేశించిన అమెరికా డ్రోన్ యుద్ధ విమానాన్ని కూల్చివేశామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. అయితే తమకు ఏ దేశంతోనూ యుద్ధం చేయాలన్న కాంక్ష లేదని, కానీ అనివార్య పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధమేనని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ జనరల్ హుస్సేన్ సలామీ టీవీ ద్వారా జాతినుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. ఐతే, హర్మూజ్‌లోని అంతర్జాతీయ గగనతలంలో ఉన్న తమ డ్రోన్ విమానాన్ని ఇరాన్ కూల్చివేసిందని అమెరికా ఆరోపించింది. అమెరికాడ్రోన్ యుద్ధ విమానాన్ని కూల్చివేసి ఇరాన్ చాలా పెద్ద తప్పు చేసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

## ఏఎన్-32 ప్రమాదం.. 13 మృతదేహాలు స్వాధీనం

**ఇటానగర్, జూన్ 20:** భారత వాయుసేన(ఐఏఎఫ్)కు చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయిన దుర్ఘటనలో మరణించిన 13 మంది మృతదేహాలను భారత వాయుసేన స్వాధీనం చేసుకుంది. బుధవారం ఆరుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్న ఐఏఎఫ్, గురువారం మరో ఏడుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపింది. స్వాధీనం చేసుకున్న మృతదేహాలను అసోంలోని జోర్హాట్ ఐఏఎఫ్ ఎయిర్ బేస్‌కి పంపామని అధికారులు తెలిపారు. ఈనెల 3వ తేదీన గల్లంతైన వాయుసేనకు చెందిన ఏఎన్-32 విమానం అరుణాచల్‌ప్రదేశ్‌లోని సియాంగ్ జిల్లా పయూమ్ పరిధిలో కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 13 మంది మృతిచెందారు.

# బలి ఇచ్చే గొర్రె వచ్చిందా?

ఖషోగ్గి హత్యకుముందు సౌదీ అధికారుల సంభాషణ

వెల్లడించిన ఐరాస నివేదిక



ఖషోగ్గి

**రియాద్:** వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి హత్య కేసులో కొత్త కోణం వెలుగు చూసిందని ఐరాస నివేదిక పేర్కొన్నది. గతేడాది అక్టోబర్ రెండో తేదీన ఖషోగ్గి రాక ముందే సౌదీ యువరాజు సీనియర్ సలహాదారు (నిఘా అధికారి) మహేర్ ముత్రేబ్, సౌదీ అంతరంగిక వ్యవహారాల శాఖ ఫోరెన్సిక్ డాక్టర్ సలాహ్ అల్ తుబైగీలు ఇస్తాంబుల్‌లోని తమ దౌత్య కార్యాలయం వద్ద కాచుకుని కూర్చున్నారని ఐరాస నివేదిక వెల్లడించింది. ఖషోగ్గి రాక ముందు ఆయన పేరెత్తకుండానే తుబైగీతో ముత్రేబ్ మాట్లాడుతూ 'బలి ఇచ్చే గొర్రె' వచ్చిందా? అని అన్నట్లు సమాచారం. ఆ తర్వాత రెండు నిమిషాలకే సౌదీ దౌత్య కార్యాలయంలోకి ఖషోగ్గి ప్రవేశించారు. అంతకు ముందు, ఖషోగ్గిని హత్య చేసిన తర్వాత ట్రంక్ పెట్టెలో మృతదేహాన్ని తరలించొచ్చా? అని ముత్రేబ్ ప్రశ్నిస్తే, చాలా ఎక్కువ బరువు ఉంటుందని సాలాహ్ అల్ తుబైగీ అన్నారని తెలుస్తున్నది. ఖషోగ్గి మృతదేహాన్ని ముక్కలు ముక్కలు చేసి పారవేయడంలో తుబైగీ కీలకంగా వ్యవహరించారని ఐరాస నివేదిక తెలిపింది. ఖషోగ్గిని హత్య చేస్తున్నప్పుడు సౌదీ సీనియర్ అధికారులకు, యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌కు మధ్య ఫోన్‌లో సంప్రదింపులు జరిగాయని ఐరాస నివేదిక తెలిపింది. అయితే సౌదీ విదేశాంగశాఖ సహాయ మంత్రి అదెల్ అల్ జుబేర్ ఐరాస నివేదికను తోసిపుచ్చారు.

నమస్తే తెలంగాణ

# ధర్మగంట

మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించాల్సిన చిరునామాలు

ధర్మగంట
నమస్తే తెలంగాణ,
8-2-603/1/7,8,9
రోడ్డు నంబర్ 10, బంజారాహిల్స్,
హైదరాబాద్-500034.
పై అడ్రస్‌కు పోస్టుద్వారా పంపించండి.

Whatsapp No.
9346979997

dharmaganta@ntnews.com
అడ్రస్‌కు ఈ-మెయిల్ చేయండి.

స్థానిక నమస్తే తెలంగాణ కార్యాలయంలో వివరాలు అందించండి.

/NTDAILYONLINE





TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION
HYDERABAD DEPARTMENT OF TECHNICAL EDUCATION

**TSECET - 2019**
**ADMISSION NOTIFICATION**

**PAYMENT OF PROCESSING FEE, SLOT BOOKING, CERTIFICATE VERIFICATION AND OPTION EXERCISE FOR WEB BASED COUNSELLING.**

The Qualified candidates of TSECET - 2019 (Diploma Holders including Pharmacy & B.Sc Mathematics candidates) desirous of seeking admission into University and Private Engineering & Pharmacy colleges of Telangana State under lateral entry system are informed that the Admission Counselling process will commence on 22-06-2019. Minority candidates who have not qualified or not appeared in TSECET-2019, but passed and secured required percentage of marks in qualifying examination can also attend for counselling to consider them for admissions into minority collages in leftover vacancies.Further details and counselling schedule, can be seen in the **website: https://tsecet.nic.in** on 22-06-2019.

Date: 20-06-2019 Sd/- **Navin Mittal, IAS**
Place: Hyderabad Convenor, TSECET- 2019 & CTE

**381Dp/CL/Advt/1/2019-20 Dt: 20-6-19**

TELANGANA STATE COUNCIL OF HIGHER EDUCATION
HYDERABAD DEPARTMENT OF TECHNICAL EDUCATION

**TSEAMCET - 2019 (M.P.C STREAM)**
**ADMISSION NOTIFICATION**

**PAYMENT OF PROCESSING FEE, SLOT BOOKING, CERTIFICATE VERIFICATION AND OPTION EXERCISE FOR WEB BASED COUNSELLING.**

The Qualified candidates of TSEAMCET -2019 desirous of seeking Admission into B.E./B.Tech/Pharmacy Courses are informed that the Admission counselling process will commence on 24-06-2019. Minority candidates who have not qualified or not appeared in TSEAMCET-2019, but passed and secured required percentage of marks in qualifying examination can also attend for counselling to consider them for admission into minority colleges in leftover vacancies. Further details and counselling schedule, can be seen in the **website: https://tseamcet.nic.in** on 24-06-2019

Date: 20-06-2019 Sd/- **Navin Mittal, IAS**
Place: Hyderabad Convenor, TSEAMCET- 2019 & CTE

**382Dp/CL/Advt/1/2019-20 Dt: 20-6-19**

TELANGANA STATE MINORITIES STUDY CIRCLE- HYDERABAD
3rd FLOOR, JAMIA NIZAMIA COMPLEX, GUNFOUNDRY, HYDERABAD
Minorities Welfare Department, Government of Telangana

NOTIFICATION

**FREE COACHNIG FOR UPSC-CSAT(CIVIL SERVICES)-2020**

Rc No.305/ TSMSC/civil services/2020 Dated :21-06-2019

The Telangana State Minorities Study Circle, Hyderabad, which is working under the control of Department of Minorities Welfare, is organizing free coaching for UPSC CSAT – 2020 during the Academic Year 2019-20 for Minorities students. The rule of reservation to be followed is 33.33% of seats to women candidates and 3% to physically challenged students.

All the candidates (i.e.) who are willing to be admitted first time in Telangana State Minorities Study Circle, Hyderabad have to appear for the screening test . The admission is based on merit.

Online applications are invited from any General/ Professional Degree candidates of Minorities Communities belonging to 33 districts of Telangana for admission into Civil Services Aptitude Test of UPSC (CSAT- 2020). The Last date for receipt of applications is **07-07-2019.**

The written exam will be conducted on **14-07-2019** at Hyderabad, Warangal, Nizamabad, Karimnagar, Adilabad, Khammam, Nalgonda, Mahaboobnagar and Sangareddy Districts.

The written exam consists of paper-I (objective type) & paper- II (descriptive). Valuation of the paper-II will be done in the ratio of 1:3 from the merit list of the qualified candidates in the paper-I.

The detailed notification will be uploaded in the website **www.tmreis.telangana.gov.in** and for further details please contact 040–23236113.

Sd/- Sri B. Shafiullah, IFS
Director,TSMSC, Hyderabad


# పురుగులమందు తాగి సావాల్నా..

- పైసలిచ్చినా.. కాళ్లు మొక్కినా కనికరంలేదు
- సంగారెడ్డి జిల్లా ఖాదీరాబాద్ వీఆర్వోపై రైతుల ఆగ్రహం
- సమస్యలను వెంటనే పరిష్కరించిన వట్‌పల్లి తాసిల్దార్

**వట్‌పల్లి:** 'పైసలిచ్చినా పనికావడంలేదు.. కాళ్లు మొక్కినా కనికరం చూపడంలేదు.. మీరు పెట్టే బాధలకు పురుగులమందు తాగి సావాల్నా...?' అంటూ రైతులు వీఆర్వోపై నిప్పులు చెరిగారు. 'ఏడాదిగా నీ చుట్టూ తిప్పుకుంటున్నావు.. ఎన్ని రకాలుగా ఇబ్బంది పెట్టల్నో అన్ని రకాలుగా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నావు.. మా పని ఎందుకు చేయడంలేదు..' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం ఖాదీరాబాద్ గ్రామానికి చెందిన రైతు వీరాగౌడ్ ఫౌతీ మార్పిడికోసం ఏడాదిక్రితం దరఖాస్తు చేసుకోగా, మరో రైతు రవీందర్ కొత్త పాస్‌పుస్తకంలో భూమి తక్కువగా వచ్చిందని సరిచేయాలని దరఖాస్తు చేసుకొన్నారు. ఏడాది గడుస్తున్నా వీఆర్వో అంజయ్య రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు. దీంతో విసుగు చెందిన రైతులు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న వీఆర్వోపై తిరగబడి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు ఇంత ఆగ్రహం వ్యక్తంచేస్తున్నా వీఆర్వో మాత్రం వారి మాటలను లెక్కచేయకుండా ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. ఏంచేస్తారో చేసుకోండి అంటూ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడటంతో అన్నదాతలు పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమయ్యారు. వారికి మరికొంతమంది రైతులు తోడవడంతో తాసిల్దార్ కార్యాలయం దద్దరిల్లింది. విషయం గమనించిన తాసిల్దార్ ప్రేమలత ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను విన్నారు. తాను కొత్తగా వచ్చానని, సమస్య తన దృష్టికి రాలేదని అన్నారు. అనంతరం బాధితుల సమస్యలను తాసిల్దార్ వెంటనే పరిష్కరించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ తాసిల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. రైతుల సమస్య తన దృష్టికి రాగానే వెంటనే పరిష్కరించానని, కొంతమంది సిబ్బంది సరిగ్గాలేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలన్నారు.




సంగారెడ్డి జిల్లా ఖాదీరాబాద్ వీఆర్వో అంజయ్యను నిలదీస్తున్న రైతులు

## బిల్డింగ్‌తండా రైతుకు అందిన 1 బీ

త్వరలో కొత్త పాస్‌పుస్తకం ఇస్తామన్న చందంపేట తాసిల్దార్ రవీంద్రరాజు

'4.16 ఎకరాలు మాయం' కథనానికి అధికారుల స్పందన



రెవెన్యూ అధికారులు అందించిన 1బీ పత్రాన్ని చూపుతున్న రైతు రమావత్ హేమ్లు

**చందంపేట:** గత నెల 22న 'నమస్తే తెలంగాణ'లో '4.16 ఎకరాలు మాయం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. బాధిత రైతుకు 1 బీ పత్రాన్ని అందించారు. నల్లగొండ జిల్లా చందంపేట మండలం బిల్డింగ్‌తండాకు చెందిన రమావత్ హేమ్లుకు వివిధ సర్వే నంబర్లలో 4.24 ఎకరాల భూమి ఉన్నది. భూరికార్డుల ప్రక్షాళనలో కేవలం 8 గుంటల భూమిని మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదుచేశారు. వీఆర్వో నిర్లక్ష్యం కారణంగా సదరు రైతుకు చెందిన 4.16 ఎకరాల భూమికి సంబంధించిన పాస్‌పుస్తకం రాక, రైతుబంధు సాయం అందక ఇబ్బందులకు గురయ్యారు. తనకు న్యాయంచేయమని తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు స్పందించక పోవడంతో ధర్మగంటను ఆశ్రయించారు. ఈ విషయమై గత నెల 22న కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు సదరు రైతుకు సంబంధించిన భూమిని సర్వేచేశారు. భూమి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసి 4.16 ఎకరాల భూమితో కూడిన 1బీ పత్రాన్ని గురువారం బాధిత రైతుకు అందించారు. త్వరలో కొత్త పాస్‌పుస్తకాన్ని అందిస్తామని తాసిల్దార్ రవీంద్రరాజు హామీ ఇచ్చారు. రెండేండ్లుగా తాసిల్ కార్యాలయం చుట్టూ తిరిగినా పరిష్కారం కాని సమస్య.. ధర్మగంట సాయంతో పరిష్కారమైనందుకు రమావత్ హేమ్లు హర్షం వ్యక్తంచేశారు.

## సాయిరామ్‌కు అందిన ప్రొసీడింగ్

రికార్డులు సరిచేసి ఇచ్చిన కరీంనగర్ ఆర్డీవో ■ 'మాయమైన భూమి' కథనానికి స్పందన

**కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** 'మాయమైన భూమి!' శీర్షికతో గురువారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనంపై కరీంనగర్ ఆర్డీవో ఆనంద్‌కుమార్ స్పందించారు. గంగాధర మండలం సర్వారెడ్డిపల్లికి చెందిన ఐలినేని సాయిరామ్‌కు పలు సర్వే నంబర్లలో 10.09 ఎకరాల భూమి ఉండగా, 5.11 ఎకరాలకే పాస్‌పుస్తకం ఇచ్చారు. భూమి వివరాలు సరిచేసి ఇవ్వాలని అధికారులకు మొర పెట్టుకోగా ఉన్న భూమిని కూడా లేకుండాచేశారు. దీంతో బాధితుడు 'ధర్మగంట'ను ఆశ్రయించారు. దీనిపై కథనం ప్రచురితంకావడంతో.. ఆర్డీవో ఆనంద్‌కుమార్ స్పందించి సాయిరామ్‌ను, గంగాధర రెవెన్యూ అధికారులను పిలిపించుకొని విచారణ జరిపారు. బాధితుడి భూమి పత్రాలను పరిశీలించారు. మొత్తం విస్తీర్ణం 10.09 ఎకరాలకు పాస్‌పుస్తకం ఇచ్చేందుకు సాయిరామ్‌కు ఆర్డీవో ప్రొసీడింగ్ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ ఏడాదిగా తిరుగుతున్నా తన భూసమస్య పరిష్కారం కాలేదని, ధర్మగంట ద్వారా తన సమస్య పరిష్కారంకావడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. ఈ సందర్భంగా 'నమస్తే తెలంగాణ'కు ధన్యవాదాలు తెలిపారు.



సాయిరామ్‌కు ప్రొసీడింగ్ అందజేస్తున్న ఆర్డీవో







## వానకాలం పంటలబీమా ప్రీమియం గడువు ఖరారు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** 2019-20 సంవత్సరానికి వానకాలం సీజన్‌లో బ్యాంకు నుంచి రుణాలు పొందిన రైతులు పంటబీమా పథకం ప్రీమియం చెల్లించాలని వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి తెలిపారు. గడువు తేదీని, క్లస్టర్లవారీగా బీమా కంపెనీల వివరాలను వెల్లడించారు. 1. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట- ఇఫ్కో టోక్యో జీఐసీ, 2. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి- అగ్రికల్చర్ బీమా కంపెనీ, 3. పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జనగామ- ఇఫ్కో టోక్యో జీఐసీ, 4. ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, సంగారెడ్డి, మెదక్- అగ్రికల్చర్ బీమా కంపెనీ, 5. భద్రాద్రి భువనగిరి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, వనపర్తి- అగ్రికల్చర్ బీమా కంపెనీ, 6. మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్- అగ్రికల్చర్ బీమా కంపెనీ.

### ఫసల్ బీమా గడువు పొడిగింపు

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లింపు గడువు వరికి ఆగస్టు 31, ఇతర పంటలకు జూలై 31ని గడువుగా నిర్ణయించారు. ఆర్‌డబ్ల్యూబీసీఐసీ పథకానికి పత్తికి జూలై 15, మిర్చి, పొగాకు పంటలకు ఆగస్టు 31, పామాయిల్‌కు జూలై 14, బత్తాయికి ఆగస్టు 9గా గడువు నిర్ణయించినట్లు పార్థసారథి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సింగరేణిలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకానికి ఇంటర్వ్యూలు

**హైదరాబాద్/ మంచిర్యాల ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** సింగరేణి పరిధిలోని నాలుగు ఏరియా దవాఖానల్లో 12 విభాగాల స్పెషలిస్ట్ వైద్యుల నియామకానికి హైదరాబాద్ సింగరేణి భవన్‌లో బుధ, గురువారాల్లో చేపట్టిన ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తయింది. 49 పోస్టులకు గురువారం వరకు 202 మంది వైద్యులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జనరల్ సర్జన్, ఆర్థోపెడీషియన్, రేడియాలజీ వైద్య నిపుణులు తదితర 49 పోస్టులను భర్తీచేసేందుకు సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేపట్టారు.

## పోలీస్ అకాడమీలో కొత్త ఎస్‌ఐలకు శిక్షణ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** త్వరలోనే ఎస్‌ఐ, కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియ పూర్తి కానుండటంతో ఎస్‌ఐల శిక్షణకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ సన్నద్ధమవుతున్నది. 1,250 ఎస్‌ఐ, తత్సమాన పోస్టులు (సివిల్, ఏఆర్ ఎస్‌ఐలు కలిపి) భర్తీ చేస్తున్నారు. వీరిలో 720 సివిల్ ఎస్‌ఐ పోస్టులున్నాయి. ఎంపిక ప్రక్రియ పూర్తిచేసుకుని జూలైలో వీరు శిక్షణకు వచ్చే అవకాశం ఉండటంతో శిక్షణకు ప్రణాళికలు రూపొందించడంలో పోలీస్ అకాడమీ అధికారులు తలమునకలయ్యారు. మొత్తం 720 ఎస్‌ఐలను 14 సెక్షన్లుగా విభజించి, ఇన్‌డోర్ తరగతులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్టు అకాడమీ ఉన్నతాధికారులు తెలిపారు.

## ఘనంగా టీఆర్‌ఎస్ కార్యాలయాల శంకుస్థాపన

పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** టీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయాల శంకుస్థాపనను 24న ఘనంగా నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పిలుపునిచ్చారు. జిల్లాల్లో కార్యాలయాల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని, నమూనాలు సిద్ధంగా ఉన్నాయని, నిర్మాణానికి నిధులను పార్టీయే ఇవ్వనున్నందున త్వరగా నిర్మాణాన్ని పూర్తిచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నచోట్ల శంకుస్థాపనలు చేస్తారని, లేనిచోట్ల జెడ్పీ చైర్మన్లు, ఎంపీలు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేస్తారని తెలిపారు. ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో ఈ శంకుస్థాపనలను పూర్తిచేయాలని, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరై ఘనంగా నిర్వహించాలని కోరారు.

## పీజీఈసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఎంటెక్, ఎంఫార్మసీ కాలేజీల్లో సీట్ల భర్తీకోసం మే 28 నుంచి 31 వరకు నిర్వహించిన పీజీఈసెట్-2019 పరీక్షల్లో 88.27 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో గురువారం ఉదయం 11.45 గంటలకు ఆయన ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ..ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 20,415 మంది విద్యార్థుల్లో 15,644 మంది అర్హత సాధించారని, వారిలో యువతులు 7,965 మంది (44.94 శాతం ఉత్తీర్ణత), యువకులు 7,679 మంది (ఉత్తీర్ణత 43.33 శాతం) ఉన్నారని వివరించారు. ఎంటెక్, ఎంఫార్మసీ కాలేజీల్లో ప్రవేశాల కోసం వచ్చేనెలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, పీజీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ రామచంద్రం, విద్యామండలి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, కన్వీనర్ ఎం కుమార్ పాల్గొన్నారు.

## 24 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్

22 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రవేశాల కోసం ఈ నెల 24వ తేదీ నుంచి జూలై 4వ తేదీ వరకు ఎంసెట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఎంసెట్-2019 అడ్మిషన్ల కమిటీ నిర్ణయించింది. జూలై 6న తొలి విడుత సీట్ల కేటాయింపు చేయనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన ఎంసెట్ కమిటీ సమావేశంలో కన్వీనర్ నవీన్‌మిట్టల్, ఉస్మానియా, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీల వైస్ చాన్స్‌లర్లు, సాంకేతిక విద్యాశాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎంసెట్, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూళ్లను విడుదలచేశారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలకు https://tseamcet.nic.in ను సందర్శించాలని సూచించారు.






ఢిల్లీలో బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ రాజ్యసభ ఎంపీలు సుజనాచౌదరి, టీజీ వెంకటేశ్, సీఎం రమేశ్

## రాజ్యసభలో టీడీపీ ఖల్లాస్

రాజీనామా చేసిన నలుగురు ఎంపీలు.. బీజేపీలో చేరిక

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** తెలుగుదేశం పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. నలుగురు ఎంపీలు టీడీపీకి గుడ్‌బై చెప్పి, బీజేపీలో చేరారు. రాజ్యసభ సభ్యులు సీఎం రమేశ్, సుజనాచౌదరి, గరికపాటి మోహన్‌రావు, టీజీ వెంకటేశ్ గురువారం టీడీపీకి రాజీనామా చేశారు. బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డాతో కలిసి.. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడును కలిశారు. 10వ షెడ్యూల్‌లోని 4వ పారా కింద తమను తక్షణమే బీజేపీలో విలీనం చేయాలంటూ నలుగురి సంతకాలతో కూడిన లేఖను వెంకయ్యనాయుడుకు అందజేశారు.గరికపాటి మినహా ముగ్గురు ఎంపీలకు బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాలికి తగిలిన గాయం కారణంగా గరికపాటి ఈ కార్యక్రమానికి హాజరుకాలేపోయారని తెలిసింది. ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు సభ్యులే రాజ్యసభలో మిగిలారు.


## భూమి తక్కువగా ఎక్కించారు..



కంబాలపల్లి సైదులు


**తిప్పర్తి:** నా పేరు కంబాలపల్లి సైదులు. మాది నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని పజ్జూరు. నాకు గ్రామంలోని నాలుగు సర్వే నంబర్లలో మొత్తం 2.14 ఎకరాల భూమి ఉన్నది. ఇందుకు సంబంధించిన పాత పాస్‌పుస్తకాలు కూడా ఉన్నాయి. రికార్డుల్లో కూడా నా పేరుతోనే భూమి ఉన్నది. అయితే భూరికార్డుల ప్రక్షాళనలో అధికారులు నాకు మొత్తం 24 గుంటల భూమి మాత్రమే ఉన్నట్టు కొత్త పాస్‌పుస్తకంలో ఎక్కించి ఇచ్చారు. 1.30 ఎకరాల భూమిని తక్కువగా నమోదుచేశారు. మొత్తం భూమిని పాస్‌పుస్తకంలో ఎక్కించాలని కోరుతూ ఏడాదిగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా వేరే వారి పేరున నమోదైంది.. సరిచేసి ఇస్తామంటున్నారే గానీ చేయడంలేదు. దీంతో నాకు 24 గుంటలకు మాత్రమే రైతుబంధు సాయం అందుతున్నది. ఇప్పటికైనా అధికారులు నా పాస్‌పుస్తకాన్ని సరిచేసి అందించాలని కోరుతున్నా..

## పాస్‌పుస్తకం కోసం తిరుగుతున్న..



ఆకటి శ్రీను

**నాంపల్లి:** నా పేరు ఆకటి శ్రీను, మాది నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని తుమ్మలపల్లి. గ్రామంలోని సర్వే నంబర్లు 47, 84, 86, 299, 300, 301లలో ఉన్న 6 ఎకరాల భూమి మా తండ్రి భిక్షమయ్య నుంచి నాకు వారతస్వంగా వచ్చింది. సదరు భూమిలో నేనే కాస్తులో ఉంటూ సాగుచేసుకుంటున్నా. దీనికి సంబంధించిన పాత పాస్‌పుస్తకాలు కూడా ఉన్నాయి. భూరికార్డుల ప్రక్షాళన సమయంలో రైతుల భూములు సర్వేచేసి కొత్త పాస్‌పుస్తకాలు ఇచ్చారు. కానీ నాకు మాత్రం కొత్త పాస్‌బుక్ రాలేదు. అయితే అధికారులు రైతుబంధు చెక్కుమాత్రం ఇచ్చారు. కొత్త పాస్‌పుస్తకం అందించాలని కోరుతూ ఏడాదిగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదు. వ్యవసాయం చేసుకొని బతికేటోళ్లం. ఏండ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగలేక పోతున్నాం. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నాకు కొత్త పాస్‌పుస్తకం అందించాలని కోరుతున్నా.



# సుస్వాగతం

**కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న గౌ॥ శ్రీ ఇఎస్ఎల్ నరసింహన్,**
**గౌ॥ గవర్నర్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ మరియు ముఖ్యమంత్రులు**
**గౌ॥ శ్రీ కె. చంద్రశేఖర్‌రావు గారు, గౌ॥ శ్రీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారు, గౌ॥ శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ గార్లకు ఘన స్వాగతం**

"అత్యున్నత ప్రమాణాలతో ప్రతిష్టాపన, నాణ్యతపై నిబద్ధత, కార్య నిర్వహణలో కాలంతో పోటీ, టెక్నాలజీ సరిహద్దులను దాటేందుకు నిరంతర కృషి.... ఇవే మేఘా ఇంజనీరింగ్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) విజయానికి బాటలు వేశాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఆఫ్‌షోర్ డ్రిల్లింగ్ వంటి కొత్త రంగాల్లోకి ప్రవేశించడం ద్వారా దేశంలో అత్యంత వైవిధ్యమైన, వివిధీకరణ చెందిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీల్లో ఒకటిగా ఎంఇఐఎల్ అగ్రస్థానానికి చేరింది."

**అభినందనలు...! ప్రారంభోత్సవ శుభాకాంక్షలు..!!**



గౌ॥ శ్రీ ఇఎస్ఎల్ నరసింహన్ గారు
గవర్నర్, తెలంగాణ & ఆంధ్రప్రదేశ్



గౌ॥ శ్రీ కె. చంద్రశేఖర్‌రావు గారు
తెలంగాణ ముఖ్యమంత్రి



గౌ॥ శ్రీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



గౌ॥ శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ గారు
మహారాష్ట్ర ముఖ్యమంత్రి

రికార్డు సమయంలో ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా అద్భుతాలను సృష్టిస్తున్న ఎంఇఐఎల్ ఇరిగేషన్, వాటర్ మేనేజ్‌మెంట్, రోడ్లు, భవనాల నిర్మాణం, రైల్వేలు, విద్యుత్ ఉత్పత్తి-సరఫరా, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, హైడ్రోకార్బన్స్, గ్యాస్ పంపిణీ, పౌర విమానయాన రంగాల్లో తనదైన స్థానాన్ని ఏర్పరచుకుంది.

ఇటీవలే రక్షణ వ్యవస్థ పరికరాల తయారీ రంగంలోకి ప్రవేశించింది. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిస్టెడ్ కంపెనీని టేకోవర్ చేయడం ద్వారా ఎలక్ట్రిక్ బస్సుల తయారీ, నిర్వహణ రంగంలోకి ప్రవేశించింది.

మన దేశంలో 16 రాష్ట్రాల్లో ఎంఇఐఎల్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. బంగ్లాదేశ్, టాంజానియా, జాంబియా, కువైట్, జోర్డాన్ దేశాల్లో వివిధ ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తి చేయడం ద్వారా ఎంఇఐఎల్ తన 30 ఏళ్ల ప్రస్థానంలో దేశీయ బహుళజాతి కంపెనీగా ఎదిగింది.

ప్రపంచంలోనే అతిపెద్దదైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించడాన్ని ఎంఇఐఎల్ గర్వంగా భావిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద భూగర్భ పంప్‌హౌస్ (ప్యాకేజీ-8, లక్ష్మీపూర్ వద్ద) నిర్మించడం, అందులో ఒక్కొక్కటి 139 మెగావాట్ల బాహుబలి మోటార్ల ఏర్పాటు, అతిపెద్ద సర్జ్‌పూల్స్ నిర్మాణం, విస్తృత స్థాయిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా ఎంఇఐఎల్ సరికొత్త మైలురాళ్లకు చేరుకుంది.

## రికార్డు సమయంలో 'కాళేశ్వరం' సిద్ధం చేసిన ఎంఇఐఎల్

- రెండేళ్ల రికార్డు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ - 1 దాదాపుగా పూర్తి చేసిన ఎంఇఐఎల్
- లింక్ - 1లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పంప్‌హౌస్‌ల్లో (రోజుకు 2 టిఎంసీల) పనులు పూర్తి
- మేడిగడ్డ పంప్‌హౌస్‌లో ఒక్కొక్కటి 40 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 17 మెషీన్ల ఏర్పాటు
- అన్నారంలో 12, సుందిళ్లలో 14 మెషీన్లు (పంపు + మోటారు కలిపి ఒక మెషీన్) 40 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు
- కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 22 ఎత్తిపోతల కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా.. వీటిలో 17 కేంద్రాలను ఎంఇఐఎల్ నిర్మిస్తున్నది.
- ఈ ప్రాజెక్టులో మొత్తం 120 మెషీన్లు ఏర్పాటు చేస్తుండగా అందులో ఎంఇఐఎల్ 105 మెషీన్లను ఏర్పాటు చేస్తోంది.
- ప్రాజెక్టు పనులను ప్రారంభించిన రెండేళ్ల కాలంలోనే ఎంఇఐఎల్ 33 మెషీన్లను పంపింగ్‌కు సిద్ధం చేసింది.






meil

నమస్తే తెలంగాణ
# క్రికెట్ సమరం
WORLD CUP
కరీంనగర్ | WWW.NTNEWS.COM | శుక్రవారం 21 జూన్ 2019 | 11

## పాయింట్ల పట్టిక

| స్థానం | జట్టు | ఆ | గె | ఓ | ఫ.తే. | ర.రే | పా |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆస్ట్రేలియా | 6 | 5 | 1 | 0 | +0.84 | 10 |
| 2. | న్యూజిలాండ్ | 5 | 4 | 0 | 1 | +1.59 | 9 |
| 3. | ఇంగ్లండ్ | 5 | 4 | 1 | 0 | +1.86 | 8 |
| 4. | భారత్ | 4 | 3 | 0 | 1 | +1.02 | 7 |
| 5. | బంగ్లాదేశ్ | 6 | 2 | 3 | 1 | -0.40 | 5 |
| 6. | శ్రీలంక | 5 | 1 | 2 | 2 | -1.77 | 4 |
| 7. | వెస్టిండీస్ | 5 | 1 | 3 | 1 | +0.27 | 3 |
| 8. | దక్షిణాఫ్రికా | 6 | 1 | 4 | 1 | -0.19 | 3 |
| 9. | పాకిస్థాన్ | 5 | 1 | 3 | 1 | -1.93 | 3 |
| 10. | ఆఫ్ఘనిస్థాన్ | 5 | 0 | 5 | 0 | -2.08 | 0 |

ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ఫ.తే- ఫలితం తేలనివి, ర.రే - నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు,

**వరల్డ్‌కప్‌లో నేడు** ఇంగ్లండ్ X శ్రీలంక - 3 గం. స్టార్ స్పోర్ట్స్‌లో

**అత్యధిక పరుగులు** 447 వార్నర్ (ఆస్ట్రేలియా)

**అత్యధిక వికెట్లు** 15 స్టార్క్ (ఆస్ట్రేలియా)

# శంకర్‌కు గాయం

## ప్రాక్టీస్ సెషన్‌కు దూరం



**సౌతాంప్టన్:** భారత జట్టును గాయాలు నీడలా వెంటాడుతున్నాయి. చేతి వేలి గాయంతో టీమ్ఇండియా ఓపెనర్ శిఖర్ ధవన్ ఇప్పటికే మెగాటోర్నీకి పూర్తిగా దూరం కాగా, తాజాగా ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ గాయపడ్డాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో మ్యాచ్ కోసం బుధవారం నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న శంకర్..యార్కర్ స్పెషలిస్టు జస్ప్రీత్ బుమ్రా విసిరిన బంతికి గాయానికి గురయ్యాడు. బుల్లెట్ వేగంతో వచ్చిన బంతి శంకర్ కాలికి బలంగా తాకడంతో బాధతో విలవిలలాడిపోయాడు. ఈ కారణంగా గురువారం జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్‌లో ఈ తమిళనాడు ఆల్ రౌండర్ కనిపించినా..బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయలేదు. కేవలం బేసిక్ డ్రిల్స్‌తో పాటు చెప్పులు ధరించి కొద్దిసేపు పరిగెత్తాడు. అయితే శంకర్ గాయం గురించి అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ధవన్ గాయంతో దాయాది పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో తుది జట్టులో చోటు దక్కించుకున్న శంకర్..అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో ఆకట్టుకున్నాడు. ఇమాముల్ హక్, కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ వికెట్లు తీసి జట్టు గెలుపులో కీలకమయ్యాడు. తాజా పరిస్థితుల నేపథ్యంలో శంకర్ గాయం ఒకింత ఆందోళన కల్గిస్తున్నది. శనివారం ఆఫ్ఘన్‌తో జరిగే మ్యాచ్‌కు ఈ ఆల్‌రౌండర్ అందుబాటులో ఉంటాడా లేదా అన్నది సందేహంగా మారింది.

# నిన్ను మిస్ అవుతున్నాం

**న్యూఢిల్లీ:** గాయం కారణంగా ప్రపంచకప్ టోర్నీకి దూరమైన ధవన్‌పై సానుభూతి సందేశాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. సహచర, మాజీ క్రికెటర్లు ఇప్పటికే తమ సందేశాలతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించగా తాజాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. 'డియర్ ధవన్..పిచ్ నిన్ను చాలా మిస్సవుతుంది ఇందులో ఎలాంటి సందేహం లేదు. గాయం నుంచి త్వరగా కోలుకుంటావనుకుంటున్నాను. మైదానంలోకి దిగి దేశం తరపున మరిన్ని విజయాలు సాధించిపెట్టాలని ఆకాంక్షిస్తున్నాను' అని అంటూ మోదీ గురువారం ట్వీట్ చేశారు.



**ధవన్ లేకపోయినా..**
**భారత్ జోరు తగ్గదు: హస్సీ**

గాయం కారణంగా ఓపెనర్ శిఖర్ ధవన్ ప్రపంచ కప్ టోర్నీకి దూరమవ్వడం భారత్‌కు ఎదురుదెబ్బనని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖ్ హస్సీ అన్నాడు. అయితే ధవన్ లేకపోయినా..మెగాటోర్నీలో భారత్ జోరు తగ్గదని హస్సీ చెప్పుకొచ్చాడు. 'ధవన్ గైర్హాజరీ లోటుగా కనిపిస్తున్నా..దాన్ని పూడ్చేందుకు టీమ్ఇండియాలో సరిపోయే ఆటగాళ్లు ఉన్నారు. జట్టును ముందుండి నడిపించడంలో వారు ముందుంటారు' అని హస్సీ అన్నాడు.

తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ శాఖ, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT No.EE/20&21/టెండరు ప్రకటన /2019 తేది: 10-6-2019
రూ. 308.00 లక్షలు వ్యయంకాగల 11 దేవాలయాలు అనగా సూర్యాపేట్ జిల్లాలో-5, నల్గొండ జిల్లాలో-6 మరియు ఖమ్మం జిల్లాలో రూ. 90.00 లక్షలు వ్యయం కాగల 2 దేవాలయాలు అభివృద్ధి కొరకు టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 24-06-2019. బిడ్ డౌన్‌లోడింగ్ ముగింపు తేదీ (దాఖలు): 09-07-2019. మరింత సమాచారం కొరకు https://tender.telangana.gov.in చూడగలరు
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, దేవాదాయ శాఖ, హైదరాబాద్
DIPR RO No.391-DP/CL/Advt/1/2019-20, Dt: 20/6/2019

తెలంగాణ ప్రభుత్వం
ప్రజారోగ్య మరియు మునిసిపల్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT నం. 51/SE/TS/TUFIDC/Narsampet,GWMC/ General/ 2019-20/69, 69, 63, 51, 39 తేది : 19-6-2019. నర్సంపేట మునిసిపాలిటీ మరియు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కమ్యూనిటీ హాళ్ళు నిర్మాణం, గ్రంథాలయం నిర్మాణం మొ||పనులు(05) చేపట్టుటకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం అంచనా విలువ: రూ. 286.68 లక్షలు. బిడ్ల డౌన్‌లోడ్ ప్రారంభ, ముగింపు తేదీ 21-6-2019 నుండి 28-6-2019 వరకు. సంప్రదించాల్సిన నం. 9849906143, మెయిల్ Id: se.unit1.tufidc@gmail.com తదుపరి వివరాలకు https://tender.telangana.gov.in చూడండి.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, (PH), యూనిట్-1, TUFIDC, వరంగల్
DIPR RO No. 384-DP/CL/Advt/1/2019-20, Dt: 20/06/2019

The Telangana State Dairy Development Cooperative Federation Ltd.
Milk Products Factory, Hyderabad – 500 017
E-mail ID:gmmpfhyd.tsddcf@gmail.com
e-Procurement
Tender Notice No. 615/GM/MPF/HYD/2019 Date: 18.06.2019
Technical cum Commercial Tenders are invited from the experienced and reputed manufacturers / suppliers / contractors for following work at Milk Products Factory, Hyderabad in Telangana State through e-procurement platform @ www.tender.telangana.gov.in

| Tender No. | Description |
|---|---|
| 615 | Supply of SS Conveyor 304 Grade for Water Bottling Plant at MPF, Hyderabad. |

Start of downloading of bids will commence from 21.06.2019
Sd/- Managing Director

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక (డి.సి.యం.)శాఖ
పత్రికా అధికార వార్త
తేది: 21-06-2019
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ నోటిఫికేషన్** నెం. 155(ఎల్)/డబ్ల్యు-యమ్/2009 తేది: 16-07-2009 ప్రకారం జారీఅయిన **7.85 శాతం ఆంధ్రప్రదేశ్ జి.యస్.** 2019ను తేది: 21-07-2019 వరకు అయిన వడ్డీతో 22-07-2019న తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది. ఒకవేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీని నేగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆ రోజుకు ముందు పని రోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. **22-07-2019 తేది నుండి ఆపైన రుణంపై ఎటువంటి వడ్డీ వుండదు.**
2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత హామీ పత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3)ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కానిస్టిట్యూట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికెట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకునే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమ చేయడం ద్వారా గాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజినల్ సబ్‌స్క్రైబరు లేదా తరువాతి హోల్డర్లు ఆయా సందర్భాన్ని బట్టి వడ్డీ చెల్లింపు కోసం వారి బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు వ్రాయించుకున్న/నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్ని బట్టి సమర్పించాలి.
3. ఏమైనప్పటికి బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరికానప్పుడు **7.85 శాతం ఆంధ్రప్రదేశ్ జి.యస్.** 2019 హోల్డర్లకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికిగాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రింది విధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.
''ధృవపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది''
4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏవైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికెట్ల రూపంలో ఉన్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.
5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్న చోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకునే వారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిస్టరు చేసిన, భీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ/సబ్ ట్రెజరీ లేదా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగే డ్రాఫ్టును జారీ చేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.
కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ
DIPR R.O.No. 386 DP/CL/Advt/1/2019-20 తేది: 20-06-2019

# ఆసీస్‌దే తొలి అడుగు!



**వార్నర్ భారీ సెంచరీ**
**రాణించిన ఫించ్, ఖవాజ**
**48 పరుగులతో బంగ్లా ఓటమి**

**డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా స్థాయికి తగ్గ ఆటతో దూసుకెళ్తున్నది. విశ్వవేదికపై తిరుగులేని ఆటతీరు కనబరుస్తున్న కంగారూలు ఆరు మ్యాచ్‌ల్లో ఐదింట గెలిచి సెమీఫైనల్ బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకున్నారు. ట్రెంట్‌బ్రిడ్జ్ పిచ్‌పై ముందు 381 పరుగుల భారీ స్కోరు చేసి ప్రత్యర్థిని మానసికంగా భయపెట్టిన కంగారూలు ఆ తర్వాత చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేసి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. గత మ్యాచ్‌లో భారీ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించిన బంగ్లా ఈ మ్యాచ్‌లోనూ ఆకట్టుకున్నా.. ఆ మ్యాజిక్‌ను మాత్రం రిపీట్ చేయలేకపోయింది. కొండంత లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన బంగ్లా పులులు 333 పరుగులు చేసి తమ పోరాట పటిమతో ఆకట్టుకున్నారు.**

**నాటింగ్‌హమ్:** భారీ స్కోర్లకు స్వరధామమైన ట్రెంట్‌బ్రిడ్జ్ పిచ్‌పై మరోసారి పరుగుల వరద పారింది. మొత్తం 714 పరుగులు నమోదైన పోరులో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాదే పైచేయి అయింది. మొదట బ్యాటింగ్, ఆ తర్వాత బౌలింగ్‌లో ఆకట్టుకున్న ఆసీస్ 48 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై గెలిచి.. 10 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి చేరింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కంగారూలు 50 ఓవర్లలో 5 వికెట్లకు 381 పరుగులు చేశారు. విధ్వంసక ఓపెనర్ డేవిడ్ వార్నర్ (147 బంతుల్లో 166; 14 ఫోర్లు, 5 సిక్సర్లు) భారీ శతకానికి ఉస్మాన్ ఖవాజ (72 బంతుల్లో 89; 10 ఫోర్లు), కెప్టెన్ ఆరోన్ ఫించ్ (53; 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలు తోడవడంతో ఆస్ట్రేలియా ప్రపంచకప్‌లో తమ రెండో అత్యధిక స్కోరు నమోదు చేసింది. తమ వన్డే చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 333 పరుగులకు పరిమితమైంది. ముష్ఫికర్ రహీమ్ (97 బంతుల్లో 102 నాటౌట్; 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో కదం తొక్కగా.. తమీమ్ ఇక్బాల్ (62; 6 ఫోర్లు), మహ్మదుల్లా (50 బంతుల్లో 69; 5 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ శతకాలు సాధించారు. వార్నర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

**పోరాడిన పులులు..**

గత మ్యాచ్‌లో విండీస్‌పై భారీ లక్ష్యాన్ని మరో 50 బంతులు మిగిలుండగానే ఛేదించిన బంగ్లా.. తాజా పోరులోనూ పోరాటంతో ఆకట్టుకుంది. స్టార్క్, కమ్మిన్స్, కౌల్టర్‌నైల్ వంటి ప్రపంచ స్థాయి పేసర్లను ఎదుర్కొంటూ మంచి స్కోరు చేసింది. సమన్వయ లోపంతో ఓపెనర్ సౌమ్య సర్కార్ (10) రనౌట్ కావడంతో బంగ్లాకు ఆరంభంలోనే ఎదురు దెబ్బ తగిలగా.. మరో ఓపెనర్ తమీమ్‌తో కలిసి గత మ్యాచ్ సెంచరీ హీరో షకీబ్ (41) ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఫలితంగా బంగ్లా పవర్ ప్లే ముగిసేసరికి వికెట్ నష్టానికి 59 పరుగులు చేసింది. సాధికారికంగా ఆడిన వీరిద్దరూ చకచకా పరుగులు రాబడుతూ కంగారూలను కలవరపెట్టారు. రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించాక షకీబ్ ఔట్‌కాగా.. తమీమ్ అతడిని అనుసరించాడు. కాసేపటికే లిటన్ దాస్ (20) కూడా వెనుదిరిగాడు. దీంతో బంగ్లా 172/4తో కష్టాల్లో పడింది. ఈ దశలో ముష్ఫికర్, మహ్మదుల్లా గట్టిగా నిలబడ్డారు. సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరిగిపోతున్నా ఒత్తిడికి లోనుకాకుండా ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి ఐదో వికెట్‌కు 97 బంతుల్లో 127 పరుగులు జోడించారు. అయితే కౌల్టర్‌నైల్ వరుస బంతుల్లో మహ్మదుల్లాతో పాటు షబ్బీర్(0)ను ఔట్ చేశాడు. మరో ఎండ్‌లో చక్కటి షాట్లతో అలరించిన ముష్ఫికర్ సెంచరీ పూర్తి చేసుకోవడం బంగ్లాకు ఊరటనిచ్చే అంశం.

**వార్నర్ విజృంభణ..**

ఆస్ట్రేలియా ఓపెనింగ్ జోడీ అదరగొట్టింది. ఆరంభంలో ఆచితూచి ఆడినా.. ఒక్క సారి నిలదొక్కుకుంటే ట్రెంట్‌బ్రిడ్జ్ పిచ్‌పై పరుగుల పండుగ చేసుకోవచ్చనే అనుభవమున్న కంగారూలు అదే స్ట్రాటజీ అమలు చేశారు. 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద షబ్బీర్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన వార్నర్ ఇక అక్కడి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. ఫలితంగా పవర్‌ప్లే ముగిసే సరికి ఆసీస్ వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది. ముస్తఫిజుర్ ఓవర్‌లో సిక్సర్ బాదిన వార్నర్, షకీబ్ ఓవర్‌లో 4,6 కొట్టి 55 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో మెహదీ ఓవర్‌లో 6,4తో ఫిఫ్టీ మార్క్ చేరిన ఫించ్ కాసేపటికే పెవిలియన్ చేరాడు. దీంతో 121 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వన్‌డౌన్‌లో వచ్చిన ఖవాజా చక్కటి సహకారం అందించడంతో వార్నర్ ఈ మెగా టోర్నీలో రెండో సెంచరీ నమోదు చేసుకున్నాడు. కొన్ని చక్కటి షాట్లతో అలరించిన ఖవాజా కూడా అర్ధసెంచరీ చేయడంతో ఆసీస్ 40 ఓవర్లలో 250/1తో నిలిచింది.

### స్కోరు బోర్డు

**ఆస్ట్రేలియా:** వార్నర్ (సి) రూబెల్ (బి) సర్కార్ 166, ఫించ్ (సి) రూబెల్ (బి) సర్కార్ 53, ఖవాజ (బి) ముష్ఫికర్ (బి) సర్కార్ 89, మ్యాక్స్‌వెల్ (రనౌట్/రూబెల్) 32, స్టొయినిస్ (నాటౌట్) 17, స్మిత్ (ఎల్బీ) ముస్తఫిజుర్ 1, కారీ (నాటౌట్) 11, **ఎక్స్‌ట్రాలు:** 12, **మొత్తం:** 50 ఓవర్లలో 381/5. **వికెట్ల పతనం:** 1-121, 2-313, 3-352, 4-353, 5-354, బౌలింగ్: మొర్తజా 8-0-56-0, ముస్తఫిజుర్ 9-0-69-1, షకీబ్ 6-0-50-0, రూబెల్ 9-0-83-0, మెహదీ హసన్ 10-0-59-0, సౌమ్య 8-0-53-3.

**బంగ్లాదేశ్:** తమీమ్ (బి) స్టార్క్ 62, సర్కార్ (రనౌట్/ఫించ్) 10, షకీబ్ (సి) వార్నర్ (బి) స్టొయినిస్ 41, ముష్ఫికర్ (నాటౌట్) 102, లిటన్ (ఎల్బీ) జంపా 20, మహ్మదుల్లా (సి) కమ్మిన్స్ (బి) కౌల్టర్‌నైట్ 69, షబ్బీర్ (బి) కౌల్టర్‌నైట్ 0, మెహదీ హసన్ (సి) వార్నర్, (బి) స్టార్క్ 6, మొర్తజా (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టొయినిస్ 6, **ఎక్స్‌ట్రాలు:** 17, **మొత్తం:** 50 ఓవర్లలో 333/8. **వికెట్ల పతనం:** 1-23, 2-102, 3-144, 4-175, 5-302, 6-302, 7-323, 8-333, **బౌలింగ్:** స్టార్క్ 10-0-55-2, కమ్మిన్స్ 10-1-65-0, మ్యాక్స్‌వెల్ 3-0-25-0, కౌల్టర్‌నైల్ 10-0-58-2, స్టొయినిస్ 8-0-54-2, జంపా 9-0-68-1.

**వాణిజ్య**

# ఇక దుకాణం సులువే

**కిరాణా, రెస్టారెంట్ల ఏర్పాటుకు తగ్గనున్న అనుమతుల చిట్టా**

**న్యూఢిల్లీ, జూన్ 20:** కిరాణా దుకాణాలు, దాబా, రెస్టారెంట్ల ఏర్పాటును సులభతరం చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. వీటికున్న అనుమతుల చిట్టా చూసి ఆశావహులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో సులభతర వ్యాపార నిర్వహణలో భాగంగా అడ్డంకులన్నింటిని తొలగించాలని మోదీ సర్కారు భావిస్తున్నది. అన్ని అనుమతులూ ఒకే దగ్గర నుంచి వచ్చేలా సింగిల్-విండో విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్న డిమాండ్ల మధ్య ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. ప్రస్తుతం ఒక కిరాణా స్టోర్‌ను ఏర్పాటు చేయాలంటే 28 అనుమతులు అవసరం అవుతున్నాయి. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రిజిస్ట్రేషన్ దగ్గర్నుంచి.. దుకాణాలు-సంస్థల చట్టం లైసెన్సు, తూనికలు-కొలతలు దాకా ఎన్నో విభాగాల నుంచి మరెన్నో అనుమతులు పొందాల్సి వస్తున్నది. అలాగే ఓ దాబా, రెస్టారెంట్ ఏర్పాటుకు దాదాపు 17 అనుమతులను తీసుకోవాల్సి వస్తున్నది. అగ్నిమాపక శాఖ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ నుంచి పురపాలక శాఖ లైసెన్సుదాకా ఉండాల్సి ఉన్నది. ఇలా నగరానికో రకంగా అనుమతులుంటున్నాయి. దీంతో ఆశావహులు విసిగిపోయి.. చివరకు వ్యాపారం ఆలోచననే మానుకుంటున్నారు. ఇది ఎందరో ఔత్సాహిక వ్యాపారుల సృష్టికి దెబ్బగా ప్రభుత్వం భావిస్తున్నది.

# మేఘా సిగలో కాళేశ్వరం

## రికార్డు సమయంలో ప్రాజెక్టు నిర్మాణం.. ప్రపంచ స్థాయి గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 20**

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. నిర్మాణ రంగంలో ఇప్పుడిదో సంచలనం. ప్రపంచ శ్రేణిలో తలపెట్టిన అతి పెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరంలో ప్రధానమైన లింక్ 1, 2లోని ఎత్తిపోతల కేంద్రాలను నిర్మించినది ఈ సంస్థే. అలాఇలా కాదు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసింది. తెలంగాణ రాష్ట్ర జీవనాడి ప్రాజెక్టు కావడం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రికార్డు సమయంలో అప్పగించింది. లింక్ 1లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ఎత్తిపోతల కేంద్రాలను, లింక్ 2లోని ప్రపంచంలోని అతిపెద్ద భూగర్భ పంపింగ్ కేంద్రాన్ని (ప్యాకేజీ-8) సిద్ధం చేసింది. ఈ పనులను కేవలం రెండేండ్ల రికార్డు సమయంలోనే పూర్తి చేయడం ద్వారా ఎంఈఐఎల్ తన శక్తిసామర్థ్యాలను చాటుకుంది. కనీవినీ ఎరుగని రీతిలో భారీ స్థాయిలో పంప్‌హౌజ్‌ను.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో ఎంఈఐఎల్ ఏర్పాటు చేస్తున్నది. రోజూ గరిష్ఠంగా 3 టీఎంసీల నీటిని ఎత్తిపోసే విధంగా నిర్మిస్తున్న ఈ భారీ పథకంలో 20 పంపుహౌజ్‌ల కింద మొత్తం 120 మెషీన్లను ఏర్పాటు చేస్తుండగా, అందులో 105 మెషీన్లను ఎంఈఐఎల్ ఏర్పాటు చేస్తుండటం గమనార్హం.

**22లో 17 కేంద్రాలు సంస్థవే**

ఈ పథకంలో మొత్తం 22 ఎత్తిపోతల కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా, అందులో 17 కేంద్రాలను మేఘా నిర్మిస్తున్నది. ఇప్పుడు మొదటి దశ కింద లింక్ 1లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పంప్‌హౌజ్‌లను పాక్షికంగా ప్రారంభించేందుకు సిద్ధం చేసింది. అదే విధంగా లింక్ 2లోని ప్రపంచంలోనే అతిపెద్దదైన భూగర్భ పంపింగ్ కేంద్రం (పాకేజీ-8) కూడా రోజుకు 2 టీఎంసీల నీటిని పంపు చేసేలా సిద్ధం చేసింది. శుక్రవారం కాళేశ్వరం పథకాన్ని మేడిగడ్డ ఎత్తిపోతల కేంద్రం వద్ద లాంఛనంగా సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. ఇప్పటికే గోదావరి నీటిని మేడిగడ్డ పంప్‌హౌజ్‌లోని ఫోర్బేలోకి తరలించారు. మోటారు ఆన్ చేయడం ద్వారా డెలివరీ సిస్టర్న్ (భూగర్భంలోని పైపు) నుంచి నీరు మళ్లీ గోదావరిలోకి అంటే ఎగువన ఉన్న అన్నారం బ్యారేజీలోకి ప్రవహిస్తుంది. ఎంఈఐఎల్ డైరెక్టర్ బీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 'ప్రపంచంలో మరెక్కడా ఇంత పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఓ ఇంజినీరింగ్ అద్భుతం. ప్రపంచంలోనే అతిపెద్ద అండర్ గ్రౌండ్ పంప్‌హౌజ్ ఈ ప్రాజెక్టు సొంతం. మేడిగడ్డ పంప్‌హౌజ్‌లో 6 మెషీన్లను కేవలం పది నెలల రికార్డు సమయంలో నెలకొల్పడం మరో ప్రపంచ రికార్డు. ఇలాంటి ప్రాజెక్టు నిర్మాణంలో పాలు పంచుకుని పర్యవేక్షించే భాగ్యం కలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. మొదటి దశలో 63 మెషీన్లు ఏర్పాటు లక్ష్యంగా ఎంఈఐఎల్ పనులు ప్రారంభించగా, అనతికాలంలో అంటే కేవలం రెండేండ్ల సమయంలో 33 మెషీన్లను పంపింగ్‌కు సిద్ధం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్యాకేజీ-8, ప్యాకేజీ-14లోని పంపుహౌజ్‌లు నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధంగా ఉన్నాయి. మేడిగడ్డ పథకానికి 2018-19 ఆర్థిక సంవత్సరంలో 177 లక్షల ఘనపు మీటర్ల మట్టి పనిని పూర్తి చేసింది. అంటే రోజుకు సరాసరిన లక్షల ఘనపు మీటర్ల పని జరిగింది. ఇంజినీరింగ్ పనుల్లో ఇది ఒక రికార్డు. అదే విధంగా 22 నెలల కాలంలో 8.62 లక్షల ఘనపు మీటర్ల కాంక్రీటు పనిని పూర్తి చేసింది. సరాసరిన రోజుకు 1,310 ఘనపు మీటర్ల నిర్మాణం చేయడం కూడా ఎత్తిపోతల పథకాల్లో రికార్డు. 18 నెలల కాలంలో 39,700 టన్నుల పైపును భూగర్భంలో ఏర్పాటు చేయడం కూడా అరుదైనదే. 10 నెలల సమయంలో 6 మెషీన్లను మేడిగడ్డలో ఆండ్రిడ్జ్, జైమ్ సంస్థల సహకారంతో ఏర్పాటు చేసి ప్రపంచంలో ఇంతవరకూ ఎక్కడా జరగని విధంగా తక్కువ సమయంలో ఎంఈఐఎల్ ఏర్పాటు చేసింది. అదే విధంగా అన్నారం, సుందిళ్ల పన్నుల్లోనూ రికార్డులను నెలకొల్పింది.





### ప్రపంచంలోనే తొలిసారి

ప్రపంచంలో ఇంతవరకూ ఎక్కడా ఇంత భారీ స్థాయిలో ఎత్తిపోతల పథకాలు నిర్మించనే లేదు. ఇదే తొలి అతిపెద్ద ఎత్తిపోతల పథకం. ఈ ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని పంపు చేయాలంటే 7,152 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. మొదటి దశలో 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు 4,992 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తున్నారు. ఈ మొత్తం వ్యవస్థలో ప్రధానమైన పంపింగ్ కేంద్రాలను, వాటికి అవసరమైన విద్యుత్ సరఫరా వ్యవస్థను దాదాపుగా ఎంఈఐఎల్ నిర్మించింది. పంపింగ్ కేంద్రాల్లో సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తవగా, ఎలక్ట్రో మెకానికల్ అంటే మెషీన్ల ఏర్పాటు చురుగ్గా జరుగుతున్నది. ఈ సీజన్లో నీటిని పంపు చేసేందుకు అవసరమైన మెషీన్లను ఎంఈఐఎల్ సిద్ధం చేసింది. ఇప్పటిదాకా అమెరికాలోని కొలరాడో, ఈజిప్ట్‌లోని గ్రేట్ మేన్మేడ్ రివర్ లాంటి వాటిని మాత్రమే ప్రపంచంలో భారీ ఎత్తిపోతల పథకాలుగా చెప్పుకుంటారు. అయితే వీటి పంపు సామర్థ్యం కేవలం హార్స్‌పవర్‌లలోనే ఉంది. వాటిని రెండు, మూడు దశాబ్దాల సమయం తీసుకుని నిర్మించారు. ప్రపంచం మొత్తం మీద మన తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తిపోతల పథకాలు 2000 తర్వాతే మొదలయ్యాయి. అందులో హంద్రీనీవా, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పట్టిసీమ, పురుషోత్తపట్నం లాంటి పథకాలు చెప్పుకోవచ్చు. దేశంలో ఎలక్ట్రో మెకానికల్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఎంఈఐఎల్.. రికార్డు సమయంలో పట్టిసీమ ఎత్తిపోతలనూ పూర్తిచేసింది.

**అద్భుతం.. ప్యాకేజీ 8 పంపింగ్ స్టేషన్**


ఇది ప్రపంచంలో అతిపెద్ద నీటిపారుదల పంపింగ్ స్టేషన్. భూగర్భంలో 330 మీటర్ల దిగువన నిర్మించినది. సాంకేతికంగా, శాస్త్రీయంగా ఇక్కడ భూమి దిగువన పంపింగ్ స్టేషన్ నిర్మించాల్సి వచ్చింది. దీని ద్వారా రోజుకు 3 టీఎంసీల నీరు ఎత్తిపోయడం జరుగుతుంది. ఇందులో మొదటి దశలోని 5 యూనిట్లను 57,049 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రతి అంతస్తులో నిర్మించగా, రెండో దశలోని రెండు (6, 7 మెషీన్లు) యూనిట్లు 30,946 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, కంట్రోల్ రూంలు రెండేసి చొప్పున, బ్యాటరీ రూం, మోటార్ రూం (అంతస్తు) ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

### రికార్డులే రికార్డులు

కాళేశ్వరం పథకంలో రికార్డుల వరదే పారింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పంప్‌హౌజ్‌లలో 40 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 43 మెషీన్లను ఏర్పాటు చేస్తున్నారు. లింక్ 1లోని ఈ మూడు పంప్‌హౌజ్‌ల కిందే 1,720 మెగావాట్ల విద్యుత్ వినియోగంలోకి వస్తోంది. అదే విధంగా ప్యాకేజీ 8లోని భూగర్భ పంపిం గ్ కేంద్రంలో 7 యూనిట్లు (మెషీన్లు) ఏర్పాటు అవుతూండగా ఇప్పటికే రోజుకి 2 టీఎంసీలు పంపు చేసేలా 5 మెషీన్లు సిద్ధంగా ఉన్నాయి. ఇందులో ఒక్కొక్క మెషీన్ సామర్థ్యం 139 మెగావాట్లు. ఇంత భారీ స్థాయి మెషీన్లు ప్రపంచంలో మరెక్కడా లేవు. ఈ కేంద్రంలో 973 మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉం టుంది. బీహెచ్ఇఎల్‌తోపాటు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆండ్రిడ్జ్, జైమ్ సంస్థలు మెషీన్లను విడి భాగాల రూపంలో సరఫరా చేశాయి. ఆ తర్వాత ప్యాకేజీ-11లోని నాలుగు మెషీన్లను ఒక్కొక్కటి 135 మెగావాట్ల సామర్థ్యంతో ఎంఈఐఎల్ ఏర్పాటు చేస్తున్నది. ప్యాకేజీ-10లోని నాలుగు మెషీన్లు ఒక్కొక్కటి 106 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటవుతున్నాయి. ప్యాకేజీ-6లో ఒక్కొక్కటి 124 మెగావాట్ల సామర్థ్యం గల 7 మెషీన్లను ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చింది.


అభివృద్ధి ప్రదాతకు అపూర్వ స్వాగతం...
తలాపున పారే గో'దారి'ని మన బీళ్లకు మళ్లించి..
తెలంగాణను కోటి ఎకరాల
మాగాణిలా మార్చి..
సాగు,తాగునీరందించే బృహత్తర లక్ష్యానికి ప్రాణం పోసి..
మూడేళ్లలోనే కాళేశ్వరం ఎత్తిపోతలను పూర్తి చేసి..
నేడు ఆ మహాద్భుతాన్ని ఆవిష్కరించేందుకు
కాళేశ్వరం వస్తున్న అపరభగీరథుడు,జల తపస్వి,
తెలంగాణ విధాత గౌ॥ ముఖ్యమంత్రి
శ్రీ కేసీఆర్ గారికి
స్వాగతం...సుస్వాగతం...
తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ ,డీలర్స్ అసోసియేషన్


జలతపస్వికి
ఘన స్వాగతం...
కొండూరు రవీందర్ రావు
చైర్మన్, KDCC బ్యాంక్ లి.కరీంనగర్
TSCAB హైదరాబాద్
వుచ్చిడి మోహన్‌రెడ్డి
ఉపాధ్యక్షులు
యన్.సత్యనారాయణ రావు
ముఖ్య కార్యనిర్వహణాధికారి
తెలంగాణను సస్యశ్యామలం
చేయాలనే లక్ష్యాన్ని స్వప్నించి..
తలాపున పారే గో'దారి'ని మన
బీళ్లకు మళ్లించాలని సంకల్పించి..
తానే ఇంజనీర్‌గా అవతారమెత్తి..
ప్రాజెక్టుల రీడిజైనింగ్‌కు శ్రీకారం చుట్టి..
మూడేళ్ల క్రితం 'కాళేశ్వరం ప్రాజెక్టు'కు
పునాదిరాయి వేసి..
కార్యదీక్షతో అతి తక్కువ కాలంలోనే
పూర్తి చేయించి..
నేడు ఆ మహాద్భుత నిర్మాణాలకు
ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేస్తున్న
నవ తెలంగాణ నిర్మాత,
నాలుగున్నర కోట్ల ఆరాధ్యదైవం
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారికి
ఇదే మా స్వాగతం.. సుస్వాగతం...
బ్యాంకు పాలకవర్గ సభ్యులు
ది. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కరీంనగర్


కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
నమస్తే తెలంగాణ దినపత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
GVPR
ENGINEERS LIMITED
ABOUT GVPR Engineers Limited
GVPR Group with its 2 decades of expertise in executing world class infrastructure projects in various parts of the country, feel proud to associate with the ever developing state of Telangana and its progress.
GVPR Engineers Limited.
Plot No. 739-A, Road No.37, Jubilee Hills, Hyderabad,
Telangana, India - 500 033. Tel: 040-6658 6658

నమస్తే తెలంగాణ
జిందగీ
శుక్రవారం 21 జూన్ 2019 WWW. NTNEWS.COM /nt.zindagi

# ఏసీతో పని తగ్గుతుంది!

**పనికి.. ఏసీకి లింక్ ఏంటీ అనుకుంటున్నారా? ఆఫీసుల్లో ఏసీ వాడకం ఎక్కువ ఉంటే.. ఆడవాళ్ల పని ఉత్పాదకత మీద దాని ప్రభావం ఉంటుందని ఒక పరిశోధన చెబుతున్నది.**

శిరీష ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిని. రోజూ ఆఫీస్‌కు చలి నుంచి ఉపశమనం పొందే జర్కిన్‌తో వెళ్తుంది. ఒక్క శీతాకాలంలోనే కాదు. కాలమేదైనా ఆమె వీటి కోసం రెండు బ్యాగులు తీసుకెళ్లాల్సిందే! ఎందుకంటే ఆఫీసుల్లో ఏసీని ఉపయోగించి ఉష్ణోగ్రతల్ని క్రమంగా తగ్గిస్తారు. ఉష్ణోగ్రతల్ని తగ్గించడం కారణంగా పని మీద శిరీష ఏకాగ్రత పెట్టలేకపోతుంది. ఇలా తనొక్కొతే కాదు.. చాలామంది పని సరిగా చేయలేకపోతున్నారని ఒక పరిశోధనలో తేలింది. చలి కారణంగా మహిళల ఆలోచనల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. పని ఉత్పాదకత తగ్గిపోతుందని అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఇంటెలిజెన్స్ సంస్థ వెల్లడించింది. ఈ సంస్థ అమెరికాలోని కొన్ని కంపెనీల్లోని 543 మంది ఉద్యోగులు పరిశోధన చేశారు. ఏసీ, ఏసీ లేని ప్లేస్‌లో పని చేసిన పురుషుల్లో ఎలాంటి మార్పులు లేవు. కానీ మహిళల్లో మాత్రం మార్పుల్ని వారు గమనించారు. ఏసీ ఎక్కువ ఉంటే మహిళల మెదడు చురుగ్గా పనిచేయదని, సహజ ఉష్ణోగ్రతల మధ్య వారి మెదడు బాగా పనిచేస్తుందని తేలింది. కాబట్టి మహిళలు ఎక్కువ పని చేసే కంపెనీల్లో ఏసీ వాడకం తక్కువ ఉంటే అక్కడ పని ఉత్పాదకత పెంచవచ్చు అని ఈ సంస్థ తెలియచేస్తున్నది.



# సేమ్ పించ్!

**అమ్మలాగా ఉండాలనుకునే కూతుళ్లు.. కూతురికి నచ్చినట్లు ఉండాలనుకునే తల్లులు.. ఇలా రోజురోజుకీ వీరి సంఖ్య పెరిగిపోతున్నది.. అందుకే డిజైనర్లు కూడా.. ఇద్దరికీ ఒకేలా ఉండే ఫ్యాషన్లను తీసుకొస్తున్నారు.. డిజైన్లలో కూడా వేరియేషన్ లేకుండా.. ఒకేలా డిజైన్ చేసిన ఈ కలెక్షన్ మీకోసం..**



ఇద్దరికీ ఒకేలాంటి లాంగ్ గౌన్లు.. అది కూడా బ్రైట్ కలర్స్‌లో మరింత బ్రైట్‌గా మెరిసిపోతున్నారు. ఆరెంజ్, యెల్లో కాంబినేషన్‌లో వచ్చిన ఆర్గంజా ఫ్యాబ్రిక్‌ని లాంగ్ ఫ్రాక్‌గా ఎంచుకున్నాం. పైన యెల్లో కలర్ ఆర్గంజా ఫ్యాబ్రిక్‌తో హై నెక్ డిజైన్ చేశాం. స్లీవ్స్ కాకుండా కింద మెటీరియల్ తో ప్లీట్స్ డ్రెస్ అందాన్ని రెట్టింపు చేశాయి.

బుట్ట బొమ్మల్లా మెరిసేందుకు ఇలాంటి డ్రెస్‌లు వేయాల్సిందే! వంకాయ రంగు నెట్ ఫ్యాబ్రిక్‌తో డబుల్ లేయర్స్‌తో లాంగ్ గౌన్ డిజైన్ చేశాం. దీని మీద హ్యాండ్ మగ్గం వర్క్‌తో చేసిన పువ్వులను జతచేశాం. ఫుల్‌గా ముత్యాలు, స్టోన్ వర్క్‌తో నింపేశాం. ఇక లాంగ్ స్లీవ్స్‌లాగా ఇచ్చి, దాంతో పాటు వెనుక వరకు ఇదే నెట్‌తో ఫ్లేర్‌లా డిజైన్ ఇచ్చాం. దీంతో రాకుమారి లుక్ వచ్చేసింది.

లేత రంగులు అందరికీ నప్పతాయి. రెండు డ్రెస్‌లకి ఒకే ప్యాటర్న్‌ని ఎంచుకున్నాం. సీ బ్లూ కలర్ క్రేప్ మెటీరియల్ మీద పింక్ ప్రింట్ అద్భుతంగా కనిపిస్తున్నది. దీన్ని లాంగ్ ఫ్రాక్‌గా బాక్స్ ప్లీట్స్‌తో డిజైన్ చేశాం. నెక్ లైన్ దగ్గర కుచ్చులు, బెల్ స్లీవ్స్ చూడముచ్చటగా కనిపిస్తున్నాయి.

పువ్వుల్లోనే కాదు.. తల్లీ కూతుళ్ల నవ్వులోనూ ఏదో అతిశయం దాగి ఉంటుంది. ఫ్లోరల్ డిజైన్ వచ్చిన క్రేప్ మెటీరియల్‌తో లాంగ్ గౌన్స్ కుట్టాం. స్లీవ్స్‌ని కాస్త డిఫరెంట్‌గా డిజైన్ చేశాం. కాలర్ నెక్ ఇక్కడ హైలైట్. ఆరెంజ్ రాసిల్క్ బెల్ట్ పర్‌ఫెక్ట్‌గా ఈ లాంగ్ గౌన్‌కి సూటయింది.

నిహారికా రెడ్డి
శ్రీ వైదికి డిజైనర్ స్టూడియో
శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్
ఫోన్ : 9701821089
https://www.facebook.com/sreevaidiki

## ఆలివ్ ఆయిల్‌ను చర్మానికి రాస్తున్నారా?



ఇంటి చిట్కాలు పాటించి అందాన్ని రెట్టింపు చేసుకోవాలని కొందరు మహిళలు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో కొన్ని ప్రయత్నాలు బెడిసి కొట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఆలివ్ ఆయిల్‌ను చర్మానికి రాయడం వల్ల నష్టాలు ఉన్నాయి అవేంటంటే..

- ఆలివ్ ఆయిల్ చర్మానికి వాడడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలగవచ్చు. ఆలివ్ ఆయిల్‌ను కొద్ది సమయం పాటు చర్మంపై ఉంచిన తర్వాత చర్మం ఆయిల్‌ను గ్రహించుకుంటుంది. ఫలితంగా పీల్చుకున్న ఆయిల్ చర్మంపై ఒక పొరలాగా ఏర్పడుతుంది. దీనిపై దుమ్ము, ధూళి వంటివి పేరుకుపోయి మొటిమలకు కారణం అవుతాయి.
- జిడ్డు చర్మం కలిగి ఉండే వారు ఆలివ్ ఆయిల్‌ను వాడకూడదు. ఒకవేళ ఆలివ్ ఆయిల్ వాడినట్లయితే, సీబం ఉత్పత్తి అధికమవుతుంది. ఫలితంగా చర్మం ఎరుపుగా మారుతుంది. దురద, స్కిన్ రాషెస్ వంటి సమస్యలు ఎదురవుతాయి.
- ఆలివ్ ఆయిల్‌ను చర్మంపై రాయడం వల్ల అలర్జీలు ఏర్పడతాయి. అయినప్పటికీ దురద పెట్టిన చోట మళ్లీ ఆలివ్ ఆయిల్ రాస్తే దురద శరీరంపై వ్యాప్తి చెందుతుంది. దురద ప్రారంభదశలోనే వైద్యుడిని సంప్రదించడం మేలు.
- ఆలివ్ ఆయిల్‌లో ఒలియిక్ ఆమ్లం ఉంటుంది. ఇది సహజ తేమను తొలిగిస్తుంది. పొడి చర్మం కలిగి ఉండే వారు ఆలివ్ ఆయిల్‌ను వాడకూదు. చర్మ వైద్య నిపుణుల సలహా మేరకు మాత్రమే చర్మానికి సంబంధించిన ఉత్పత్తులను, ఆయిల్‌లను వాడాలి.
- నవజాత శిశువులకు ఆలివ్ ఆయిల్ పూయడం మంచిది కాదు. ఎందుకంటే ఒక్కొక్కరి చర్మం ఒక్కోరకంగా ఉంటుంది. శిశువు చర్మం లేతగా, మృదువుగా ఉంటుంది కాబట్టి ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేయకపోవడమే మంచిది. ఆలివ్ నూనెతో మసాజ్ చేస్తే శిశువుల చర్మం కందిపోయే అవకాశం ఉంది.

## వంటింటి చిట్కాలు



- అల్లం, వెల్లుల్లిని కాగితంలో పొట్లం కట్టి ఫ్రిజ్‌లో ఉంచుకుంటే ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి.
- చేప ముక్కలను కొద్దిగా ఉప్పు కలిపి డీప్ ఫ్రిజర్‌లో పెడితే ముక్కలు అంటుకోకుండా ఉంటాయి.
- చాలామందికి వంకాయలు అంటే ఇష్టం. అలాంటప్పుడు ఆ ముక్కలు కడిగే నీటిలో కొద్దిగా పాలు వేస్తే నల్లబడవు.
- టీ డికాషన్‌లో పాలు పోసినప్పుడు నారింజ రంగులోకి మారితే కల్తీ పొడి అని గుర్తించండి. మంచి టీ పొడి అయితే గోధుమ రంగు ఇస్తుంది.
- పుట్టగొడుగులపై ఉన్న మట్టి ఓ పట్టాన వదలదన్న విషయం అందరికీ తెలిసిందే అయితే ఏదైనా పిండి తీసుకొని పుట్టగొడుగులపై చల్లి ఆ తర్వాత వాటిపై నీటిని పోస్తూ గట్టిగా రుద్దితే మట్టి పూర్తిగా పోయి శుభ్రంగా తయారవుతాయి.






II. నమస్తే తెలంగాణ
# చింతన
[ కరీంనగర్ ]
శుక్రవారం 21 జూన్ 2019

**ధ్యానంలోనైనా, స్వప్నంలోనైనా అద్భుతాలను దర్శించే వారెందరో. ఏకంగా దేవతలనే సాక్షాత్కరింపజేసుకున్న మహానుభావులూ ఉన్నారు. ఇలాంటి దివ్య దర్శనాలు సదరు వ్యక్తులపై తీవ్ర ప్రభావం చూపడమే కాక వారి జీవితాలనే అనూహ్య మలుపు తిప్పినవై ఉంటాయి. ఆ అపురూప సంఘటనలే ఇక్కడ చదవండి.**

దివ్య దర్శనం

## గౌతమ బుద్ధుని సాక్షాత్కారం!





భారతీయ ప్రసిద్ధ ఆధ్యాత్మిక గురువులు, యోగి పుంగవులలో ఒకరైన స్వామి వివేకానందకు ధ్యానం వెన్నతో పెట్టిన విద్య. విద్యార్థిగా ఉన్నప్పుడు ఒకసారి బాల నరేంద్రుడు (అసలు పేరు) ధ్యానంలో ఉండగా, గౌతమ బుద్ధుని దర్శించారు. అప్పుడు వివేకానంద స్వామికి 15 ఏండ్లు. ఆ రోజు తోటిమిత్రులతోపాటు నరేంద్రుడు కూడా ధ్యానంలో కూర్చున్నారు. హఠాత్తుగా ఆ పిల్లల మధ్యకు ఒక తాచుపాము వచ్చింది. అంతే! పిల్లలంతా హడలిపోయి అక్కడ్నించి పరుగెత్తారు. కానీ, గాఢ ధ్యానంలో మునిగిన నరేంద్రుడు మాత్రం అక్కడ్నించి కదలక, మెదలక ఉండిపోయారు. కాసేపటికి ఆ పాము తన తోవన తాను వెళ్లిపోయింది. వారి ధ్యాన తీవ్రత ఎలాంటిదో చెప్పడానికి ఈ చిన్న సంఘటన చాలు.

స్వామి ఆ రోజు రాత్రి గది తలుపులు మూసి గాఢ ధ్యానంలోకి వెళ్లిపోయారు. అది ఎంతటి ఏకాగ్రత అంటే అసలు సమయమే తెలియనంతగా. ఉన్నట్టుండి ఆయన కండ్ల ముందు ఒక కాంతి మానవరూపంలో అగుపించింది. ఆ గదిలోని దక్షిణం వైపు గోడనుండి వచ్చిన ఆ ఆకారం ఆయన దగ్గరకు వచ్చి ఆగింది. అదొక సన్యాసి రూపం. చాలా స్పష్టంగా కనిపించింది. రెండు చేతులలో ఒక దండ, కమండలం పట్టుకొని ఎంతో ప్రశాంత వదనంతో ఉన్నారు. 'ఆయన నా వంక కొద్దసేపు చూసి ఏదో మాట్లాడబోయారు. కానీ, నాకు భయం వేసి, వెంటనే తలుపులు తెరిచి బయటికి వచ్చేశాను' అని వివేకానంద స్వామి చెప్పారు. 'నిజానికి ఆయనెవరో కాదు, సాక్షాత్తు గౌతమ బుద్ధుడే. అలా మూర్ఖంగా ఎందుకు పారిపోయి వచ్చానో. వారు నాతో ఏం చెప్పబోయారో కదా!' అని ఆయన ఆ తర్వాత బాధపడ్డట్టూ చెప్పారు.

**- సావధానశర్మ**

జీవిత సత్యం



**అనురాగం అమృతం**
**కాకపోతే అద్దాల బిడ్డలు**
**జీవచ్ఛవాలే కదా!**

**- అష్టకాల నరసింహరామశర్మ**

మల్లాది వెంకట కృష్ణమూర్తి

తీర్థయాత్ర 9



# నర్మద పరిక్రమ




## లౌకిక కోరికలు తీర్చే సిద్ధమాయి!

(గత సంచిక తరువాయి)

**ముంబైలోని** ఒకరు వ్యాపారంలో బాగా నష్టపోయారు. అతని భార్య ఆత్మహత్య చేసుకోవాలని కూడా ఆలోచించింది. ఆయన నర్మద పరిక్రమకు దేశాయ్‌తో వచ్చినప్పుడు సిద్ధమాయిని 'తన వ్యాపారం అభివృద్ధి అయ్యేలా' చేయమని కోరాడు. సిద్ధమాయి అతనికి ఓ రాయిని ఇచ్చి దాన్ని జాగ్రత్తగా దాచుకొంటే మళ్లీ లాభాలు వస్తాయని, అది పోతే వ్యాపారం పడి పోతుందని' చెప్పింది. ఆయన దాన్ని జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లి ఓ వస్త్రంలో కట్టి పూజగదిలో ఉంచుకొన్నాడు. ఆవిడ చెప్పినట్లుగానే అతని నష్టాలు తీరి, తర్వాతి సంవత్సరం పదిహేను లక్షల లాభం వచ్చింది.

దేశాయ్ భార్య వృషాలికి మోకాళ్ల నొప్పులు. క్రితం సారి వచ్చినప్పుడు ఆ సంగతి సిద్ధమాయికి చెప్తే, ఆవిడ వృషాలి కాళ్లను చాలాసేపు రుద్దింది. 'మోకాళ్ల నొప్పులు ఆరు నెలల్లో తగ్గుతాయని, తర్వాతి ఏడు యాత్రలో ఆవిడ పాల్గొనదని' చెప్పింది. ఆవిడ చెప్పినట్లే నొప్పులు మాయమయ్యాయి. ఆసక్తి ఉన్నా ఆవిడ ఆ యాత్రలో ఏదో కుటుంబ సమస్యవల్ల పాల్గొనలేదు. భక్తులు సిద్ధమాయికి ఏం ఇచ్చినా తీసుకొని ఇంకెవరికైనా ఇచ్చేస్తుంది. దేశాయ్‌తో వెళ్లిన యాత్రికుల్లోని ఒకరు ఆవిడకు మిఠాయి ఇచ్చి దాచుకొని తినమంటే తను చిటికెడు మాత్రం తిని మిగిలిందంతా అందరికీ పంచేసింది. డబ్బిస్తే తీసుకొని అక్కడికి వచ్చే సన్యాసులకు అన్నదానం చేస్తుందని చెప్పారాయన.



మిసెస్ కపాలీని ఆలింగనం చేసుకుంటున్న సిద్ధమాయి

**హిమాలయాల్లో నేను కొందరు మహాత్ములను చూశాను. కానీ, సిద్ధమాయిలా లౌకిక కోర్కెలను తీర్చేవారు నాకు అంతదాకా తారస పడలేదు.**

2007నాటి యాత్రలో జరిగిన ఓ సంఘటనను దేశాయ్ చెప్పారు. యాత్రికుల్లోని ఒక లాయరు సిద్ధమాయికి ఓ గ్లూకోజ్ బిస్కెట్ల ప్యాకెట్‌ను ఇచ్చారు. ఆమె తన గుడిసెలోని ఓ డబ్బాలో దాచిన కొన్ని బిస్కెట్ ప్యాకెట్లను తీసి విప్పి అందరికీ తలొకటి ఇచ్చింది. ఐతే, లాయరు భార్య ఆ ప్యాకెట్‌మీది డేట్ చదివి అది ఎక్స్‌పైర్ అయిన ప్యాకెట్‌గా తెలుసుకొని, ఆ సంగతి తన భర్తకు చెప్పింది. వారిద్దరూ ఆ బిస్కెట్‌లను తినడానికి నిరాకరించారు. అంతా తిరిగి ఆశ్రమానికి వచ్చాక సిద్ధమాయి ఇచ్చిన బిస్కెట్‌లను తిన్న వారికి ఏం కాలేదు. కానీ, ఆ దంపతులకు అకస్మాత్తుగా డిసెంట్రీ (విరేచనాలు) మొదలైంది. అది తగ్గక, మర్నాడు వారు ఇక బస్సులో కూర్చుని ప్రయాణం చేయలేనంత నీరసపడ్డారు. అలా వారి పరిక్రమ మధ్యలో అమర్‌కంటక్‌లోనే ఆగిపోయింది. వారు తేరుకున్నాక మళ్లీ సిద్ధమాయి దగ్గరకు వెళ్లి ఆవిడ ఆశీర్వాదం తీసుకొని ముంబైకి తిరిగి వెళ్లిపోయారు.

మిసెస్ టిల్లు అనే ఆవిడ కుర్చీలో తప్ప కింద కూర్చోలేదు. సిద్ధమాయి ఆవిడను చేయి పట్టుకొని కింద కూర్చో పెట్టింది. ఆ తర్వాత ఆవిడ కీళ్ల జబ్బు పోయి హాయిగా కింద కూర్చుంటున్నది. ప్రభాకర్ లిమాయే అనే అతనికి ఊపిరితిత్తులు పాడయ్యాయి. పడుకుంటే దగ్గు వచ్చేది. దాంతో అతను కూర్చునే నిద్రపోతాడు. సిద్ధమాయి అతని నోట్లో తన వేలును ఉంచి, దాన్ని చీకమంది. తర్వాత చెప్పింది, 'వెళ్లు. నీకు బాగవుతుంది.' అతని ఊపిరితిత్తులు బాగై దగ్గు పోయింది. సిద్ధమాయి అందరి రోగాలను కుదురుస్తుందని అనుకోకూడదు. ఒకావిడకు కీళ్ల నొప్పి. 'మోకాళ్ల ఆపరేషన్‌కు లక్షా ఎనభై వేలు అవుతాయి. తనకా రోగం తగ్గించమంటే' సిద్ధమాయి ఆవిడతో చెప్పింది, ''నువ్వు మంచం మీద పడుకొనే ఉండాలి. అది నీ ప్రారబ్ధ కర్మ.'' సిద్ధమాయి అన్నట్లుగానే ఇప్పుడామె మంచం మీదే ఉందిట.

★★★

''భోజనాలు సిద్ధం'' అని జగ్గూ వచ్చి చెప్పాడు. ఆఖరుగా దేశాయ్ చెప్పారు, ''సిద్ధమాయి గుడిసె ముందున్న ఓ అడవి కుక్క నన్ను కరిచింది. సిద్ధమాయి ఆ గాయం మీద తన ఉమ్మిని రాసి, 'ఇంక వేరే మందేం వేయనక్కర్లేదని' చెప్పింది. మర్నాడు చూస్తే గాయం పూర్తిగా మాని పెచ్చు రాలి పోవడం విచిత్రమే.'' ఇలా 'చాలామంది లౌకిక బాధలను ఆవిడ తొలగిస్తుందని, ఎవరికి ఏం కోరికలున్నా ఆవిడకు అవి తమ మనసులోనే విన్నవించుకోమని, నోరు విప్పి చెప్పాల్సిన పని లేదని, ఆవిడకు తెలుస్తాయని' దేశాయ్ చెప్పారు. హిమాలయాల్లో నేను కొందరు మహాత్ములను చూశాను. కానీ, సిద్ధమాయిలా లౌకిక కోర్కెలను తీర్చేవారు నాకు అంత దాకా తారస పడలేదు. సాయిబాబా, వెంకయ్య స్వామి లాంటి వారు భక్తుల కోరికలను తీర్చడం గురించి వారి ఆత్మకథల్లో చదువుతాం. ఈ యాత్రలో సిద్ధమాయి దర్శనాన్ని నేను, వెంకటేశ్వరరావు బోనస్‌గా భావించాం. వెంకటేశ్వరరావుకు కూడా ఇలాంటి మహాత్ములను దర్శించడమంటే ఇష్టం.


అందరినీ ఎవరి ప్లేట్లు, గ్లాసులను వాళ్లే తెచ్చుకోవాలని ముందే దేశాయ్ పంపిన బ్రోచర్‌లో ఉంది. దాంతో నేను, వెంకటేశ్వరరావు మా పళ్లేలు, బాటిల్డ్ వాటర్‌ను తీసుకెళ్లాం. నీటిద్వారా వ్యాపించే వ్యాధులతో మా యాత్ర మధ్యలో ఆగిపోకూడదని, మా యాత్రా సమయంలో మినరల్ వాటర్ బాటిల్స్ తప్ప మేమిద్దరం బయటి నీటిని తాగదలచుకోలేదు.

**-సశేషం**

# పరావిద్యతోనే పరమపదం!

**'పరబ్రహ్మ సాక్షాత్కారం' పొందిన వారికి జగత్తంతా అర్థమవుతుందని, జన్మజరామరణాది దు:ఖాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని ముండకోపనిషత్తు ఉద్ఘాటించింది. వరుసక్రమంలో ఐదవదైన ఈ ఉపనిషత్తు అథర్వవేదానికి సంబంధించిందే అయినా, ఈశావాస్యోపనిషత్తులాగా వేదాంతర్గతమైంది కాదు. 'ముండక' నామధేయుడైన ఒక ఋషి ప్రణీతమై ఉంటుంది. ఇందులోని ఆధ్యాత్మిక విజ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోదగ్గది. పరబ్రహ్మ తత్వాన్ని ఎరుక పరిచే పరావిద్య విశేషాలూ దీనిలోనివే.**

తత్వబోధ



**నాలుగు** వేదాలను అధ్యయనం చేసిన విద్వాంసుణ్ణి 'బ్రహ్మ' అంటారు. ఇది వైదిక సంప్రదాయం. విద్వాంసులలో శ్రేష్ఠుడైన బ్రహ్మ తన శిష్యుడైన అధర్వునికి బ్రహ్మవిద్యను ఉపదేశించాడు. అధర్వుడు అంగిరునికి, అంగిరుడు సత్యవాహునికి, సత్యవాహుడు అంగిరసునికి, అంగిరసుడు శౌనకునికి క్రమానుగతంగా బోధించారు. శౌనకుడు అంగిరసునితో 'కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి?' అని ప్రశ్నిస్తాడు. 'ఏది తెలుసుకుంటే సర్వం బోధపడుతుంది?' అని ఆశిష్యుడు అడిగిన ప్రశ్నకు గురువు, 'పర-అపర విద్యలను తెలుసుకోవాలని' సమాధానమిచ్చాడు. నాలుగు వేదాలు, వేదాంగాలు, యజ్ఞయాగాదులు 'అపర' విద్యలోకి వస్తాయి. ఏ విద్యతో అక్షర బ్రహ్మ ఆవిష్కృతమవుతాడో అదే 'పరావిద్య'.

సత్యం, తపస్సు, బ్రహ్మచర్యం, యథార్థ జ్ఞానం అనేవి పరావిద్యలో ఉంటాయి. పై రెండు విద్యలలో పరావిద్య మోక్షానికి ముఖ్యసాధనంగాను, అపరవిద్య పరంపరా సాధనంగాను చెప్పబడినవి. ముండకోపనిషత్తులో 64 శ్లోకాలు మూడు భాగాలుగా ఉన్నాయి. పరబ్రహ్మ సంకల్పంతోనే సూక్ష్మమైన ప్రకృతి స్థూలరూపంతో సృష్టిగా అవతరించింది. సృష్టికి మూలప్రకృతి ఉపాదాన కారణం కాగా, పరబ్రహ్మ చేతనత్వం నిమిత్త కారణమైంది. అదే క్రమంలో వేదాలు, విశ్వం, ఓషధులు ఆవిర్భవించాయి. శాస్త్రవిధిని అనుసరించి యజ్ఞయాగాది సత్కర్మలు కర్తవ్య కర్మలుగా, ప్రత్యేకించి యజ్ఞం పరోపకార కర్మగా ఈ ఉపనిషత్తులో పేర్కొనబడింది.

ప్రజ్వలిస్తున్న అగ్నినుంచి మంటలు వస్తాయని, అవి అగ్నిదేవుని ఏడు నాలుకలని, యజ్ఞంలో అగ్ని ప్రజ్వరిల్లుతున్నప్పుడే హోమద్రవ్యాన్ని ఆహుతిగా ఇవ్వాలని, అప్పుడే అది సూర్యకిరణాలలో చేరుతుందని, ఒక విధంగా ఈ ఆహుతులే యజ్ఞకర్తను 'రమ్ము రమ్ము'ని ఆహ్వానిస్తూ బ్రహ్మలోకానికి తీసుకెళ్లగలవని ఈ ఉపనిషత్తు వర్ణిస్తున్నది. ఐతే, యజ్ఞాదులు కూడా అపరవిద్యలో భాగమే కనుక, యజ్ఞాదుల మూలంగానే మోక్షం వస్తుందని భావించరాదు. అట్లే ఇష్టాపూర్తములవల్ల కూడా మోక్షం రాదని, అవి కూడా అపరవిద్యలోనే భాగమని ఈ ఉపనిషత్తు తెలియజేస్తున్నది. స్త్రీ, పుత్ర, ధనాదుల కోసం చేసే క్రతువులే 'ఇష్టము'లు. వాపీ, కూప, తటాక, ఆరామ, అనాథాలయాల నిర్మాణమే 'పూర్తము'. ధనవంతులే ఇష్టాపూర్తములను ఇష్టపడితే, విద్వాంసులు పరావిద్యను ఆశ్రయించి మోక్షం సాధిస్తారు.


మూడు లోకాలలో దేవలోకమే శ్రేష్ఠమైందన్నది ఈ ఉపనిషత్ వాక్కు. తిండికోసమే బతకడం మానవలోకమని, పుణ్యకర్మలు చేసేవారిది పితృలోకమని, కేవలం జ్ఞానంతోనే సంపాదించగల్గింది దేవలోకమని ముండకోపనిషత్తు పేర్కొంది. అపరవిద్య పునర్జన్మకు అవకాశం ఇస్తుంటే, పరావిద్య పరబ్రహ్మను చేరటానికి దారి చూపుతుంది. అందుకు, ఆ పరబ్రహ్మ తత్వం తెలుసుకోవాలి. అదెలా? దీనినే ఈ ఉపనిషత్తు ప్రబోధించింది. సూక్ష్మమైన మూలప్రకృతి కంటేకూడా పరబ్రహ్మ చాలా సూక్ష్మమైన వాడు. అంతేకాదు, 'అతడు దివ్యుడు, పూర్ణుడు. విశ్వం లోపల- బయటా అంతటా ఉన్నవాడు. చావు పుట్టుకలు లేని వాడు. ప్రాణ సంబంధం- మన:స్సంబంధం లేనివాడు. నాశరహితమైన ప్రకృతికంటే కూడా సూక్ష్మమైన వాడు. అతడే సృష్టికి కర్త' అని ఈ ఉపనిషత్తు పరబ్రహ్మ గొప్పతనాన్ని తెలియజేసింది.

పరబ్రహ్మ సృష్టిని సృష్టించాడు. కనుక తానే సృష్టి అంతటా నిండి ఉన్నాడని చెబుతూ, అతని విశ్వవిరాట్ స్వరూపాన్ని శౌనకునికి అంగిరసుడు ఈ విధంగా తెలియజేశాడు. 'అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ/ దిశ: శ్రోత్రే వాగ్ వివృతాశ్చ వేదా:/ వాయు: ప్రాణో హృదయం విశ్వమస్య/ పద్భ్యాం పృథివీహ్యేష సర్వభూతాంతరాత్మా' (2-1-4). విశ్వమే పరబ్రహ్మ అనుకున్నప్పుడు అతడెట్లా వుంటాడో చెప్పిన మాటలివి. ధనుర్ధారి లక్ష్యాన్ని ఛేదించడానికి ప్రయత్నించినట్లే సాధకుడు యోగం ద్వారా పరబ్రహ్మమనే లక్ష్యాన్ని చేరుకుంటాడు. 'ప్రణవోధను: శరో హి ఆత్మా/ బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే' (2-2-4). ఓం కారాన్ని ధనుస్సుగా చేసుకొని ఆత్మను శరం (బాణం)గా సంధించినట్లైతే పరబ్రహ్మ లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం. భగవంతుడే సంసార దు:ఖాన్ని దాటించే సేతువు. 'అమృత స్యైవ సేతు:' అంటూ ఆత్మసాక్షాత్కారం వల్ల హృదయ గ్రంథి విడిపోతుందని ఈ ఉపనిషత్తు ఉపదేశిస్తున్నది.

'భిద్యతే హృదయగ్రంథి:/ ఛిద్యంతే సర్వసంశయా:/ క్షీయంతే చాస్యకర్మాణి/ తస్మిన్ దృష్టే పరావరే' (2-2-8). పరబ్రహ్మ సాక్షాత్కారం వల్ల హృదయంలోని అజ్ఞానవాసన తొలగిపోతుంది. సందేహాలన్నీ విడిపోతాయి. శుభాశుభ కర్మలు కూడా తమ ఫలాలను అనుభవింపజేయకుండానే క్షీణిస్తాయి. పరబ్రహ్మ ఒక్కడే స్వయంప్రకాశక శక్తిగల దేవుడు. తాను ప్రకాశించడానికి ఇతరుల సహాయమక్కరలేదు. సృష్టిలోని ఆయా పదార్థాలు పరబ్రహ్మ ప్రకాశంలోనే వెలుగుతున్నాయి. ఏవీకూడా పరబ్రహ్మను వెలిగింపజాలవని ఈ ఉపనిషత్తు బోధిస్తున్నది. 'నతత్ర సూర్యోభాతి నచంద్ర తారకం/ నేమా విద్యుతో భాంతి కుతోయమగ్ని:/ తమేవ భాంతమను భాతి సర్వం/ తస్యభాసా సర్వమిదం విభాతి (2-2-10). సూర్యచంద్రులు, తారకలు, విద్యుత్తు, అగ్ని ఇవేవీ పరబ్రహ్మను వెలిగించచాలవు. పరబ్రహ్మ వెలుగులోనే ఇవన్నీ, అతనిని ఆదర్శంగా తీసుకొని వెలుగుతున్నాయి. పరావిద్యలో సత్యమే ఉత్తమోత్తమమైందని 'సత్యమేవం జయతే' అన్న వాక్యం వల్ల తెలుస్తుంది. ఈ సత్యంతోపాటు వేదజ్ఞానం అలవర్చుకొని, వైరాగ్యభావంతో బుద్ధిని పరిశుద్ధం చేసుకొని, యోగం ద్వారా పరబ్రహ్మను సాక్షాత్కారింపజేసుకున్న వాళ్లు ముక్తిని పొందుతారు. వారు మహాప్రళయం వరకు పరబ్రహ్మలో ఉండి ఆనందాన్ని అనుభవిస్తారని, ఆ తర్వాత సృష్టి ఆరంభంలో మళ్లీ భూలోకంలోకి ప్రవేశిస్తారని ముండకోపనిషత్తు వెల్లడిస్తున్నది. 'యదానద్య: స్యందమానా సముద్రే/ స్తంగచ్ఛంతి నామరూపే వి హాయ/ తథా విద్వాన్నామ రూపాద్విముక్త:/ పరాత్పరం పురుషముపైతి దివ్యమ్ (3-2-8). పరబ్రహ్మ నిర్బలులకు అందడు. కేవలం యోగబలంతోనే అందుతాడు. వేదాది విద్యలకంటే కూడా తపస్సుకే ముండకోపనిషత్తు అధిక ప్రాధాన్యమిచ్చినట్లు దీనినిబట్టి తెలుస్తున్నది. ఒక్క పరబ్రహ్మ రహస్యం తెలిస్తే సమస్తం అవగతమైనట్లేనన్న ఈ ఉపనిషత్ వాక్యం ఎల్లరకూ శిరోధార్యం.

**కర్మలనుబట్టే ఫలితాలు!**

మనుషులు మూడు విధాలుగా ఉంటారని ముండకోపనిషత్తు పేర్కొన్నది. మనుషులు, పితరులు, దేవతలు వీరంతా వారి వారి కర్మలనుబట్టి వ్యవహరించవలసిందే. కేవలం తిండికోసం బతికే వారిది మనుష్యలోకం, పుణ్యకర్మలు చేసే వారిది పితృలోకం, జ్ఞానంతో సంపాదించుకొనే వారిది దేవలోకం. అలాగే, దేవతలు రెండు రకాలుగా ఉంటారు. పూర్వజన్మలో చేసిన సత్కర్మలవల్ల ఈ జన్మలో ధర్మాత్ములుగా ఉండేవారు సిద్ధపురుషులైతే, ఈ జన్మలో చేసిన పనులవల్ల సిద్ధి పొందిన వారు 'సాధ్యులు'గా పిలువబడుతారని ఈ ఉపనిషత్తు వివరించింది.




**ఆచార్య మసన చెన్నప్ప**
**సెల్: 9885654381**



జీవన వేదం

## అమృతమూర్తి!




స్త్రీ ధర్మం మహోన్నతమైంది. ఆమె పదహారు కళలలో నేర్పరి. యావత్ ప్రపంచం స్తుతింపదగింది. భాగ్యాన్ని, బలాన్ని ప్రసాదించేది. అత్యంత శక్తివంతురాలు. అపారమైన త్యాగగుణం గలది. ఇతరుల భాగ్యానికి ఆశపడనిది. గృహస్థాశ్రమంలో స్థిరపడి ఉత్తమ సంతానాన్ని పొందుతుంది.

**- యజుర్వేదం**


పద్యనీతి

**చేతులారంగ శివుని బూజింపడేని**
**నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని**
**దయయు సత్యంబు లోనుగా దలపడేని**
**గలుగ నేటికి దల్లుల కడుపు జేటు.**

**- శ్రీ మదాంధ్ర మహాభాగవతం,**
**(ప్రథమ స్కంధం)**



మానవునికి ఈ శరీరం దేవుడిచ్చింది. ఆయన ఇచ్చిన ఈ చేతులతో శివుని పూజించాలి. ఈ నోటితోనే హరికీర్తన చేయాలి. ఇవేవీ చేయని వాడు కృతఘ్నునితో సమానం కదా. అలాగే, దయ, సత్యవాక్కులను ఆచరణలో పెట్టనివాడు మానవుడని అనిపించుకోడు. అలాంటి మనిషి తల్లి కడుపున పుట్టడం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు.



**ఆహార శుద్ధౌ సత్వ శుద్ధి:**
**సత్వశుద్ధౌ ధ్రువా స్మృతి:**
**స్మృతిలంభే సర్వగ్రంథీనాం**
**విప్రమోక్ష:**

**-ఛాందోగ్యోపనిషత్తు**
**(7.26.2)**

అర్థం పరమార్థం

మానవుడు శుద్ధమైన (పవిత్రమైన) ఆహారాన్నే తినాలి. అప్పుడు అతని మనసు పరిశుద్ధమవుతుంది. మనసు పవిత్రమైతే జ్ఞాపకశక్తి బలంగా, స్థిరంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి బాగా ఉన్నప్పుడు అతను అన్ని బంధాల నుంచీ విముక్తుడవుతాడు.

మంచిమాట



నువు విశ్వసించే వేళ అనుభవం ఎదురవుతుంది. నువు నమ్మినప్పుడు దానిని తెలుసుకోవడంతో జ్ఞానోదయం అవుతుంది. అప్పుడు, ఇకపై ఈ ప్రపంచం ఒక ప్రపంచం వలె ఉండదు. నీకు వలె (స్వీయ ఉనికి)నే ప్రపంచమూ ఉంటుంది. అది దేవుడిలానూ ఉంటుంది. ఆ తర్వాత, ఎక్కడైనా, ఎందులోనైనా దైవ జ్యోతిని భౌతిక నేత్రాలతో మనం చూడగలం.

**- గురుమయి చిద్విలాసానంద**
★పుట్టిన తేది: జూన్ 24, 1955

## సుడోకు

దైలీ సుడోకు 69 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 5 | 7 | 4 | 2 | 8 | 3 | 6 | 9 |
| 8 | 2 | 9 | 6 | 3 | 5 | 7 | 4 | 1 |
| 6 | 3 | 4 | 1 | 7 | 9 | 2 | 5 | 8 |
| 2 | 7 | 8 | 9 | 6 | 4 | 1 | 3 | 5 |
| 9 | 6 | 3 | 5 | 1 | 2 | 8 | 7 | 4 |
| 5 | 4 | 1 | 7 | 8 | 3 | 9 | 2 | 6 |
| 4 | 1 | 5 | 3 | 9 | 7 | 6 | 8 | 2 |
| 7 | 9 | 2 | 8 | 5 | 6 | 4 | 1 | 3 |
| 3 | 8 | 6 | 2 | 4 | 1 | 5 | 9 | 7 |


1. నిలువుగా, అడ్డంగా ప్రతివరుసలోనూ 1 నుంచి 9 వరకు అంకెలను నింపాలి.
2. ఒకసారి రాసిన అంకెను మరోసారి నింపకూడదు.
3. ప్రతి గడిలోనూ నింపిన అంకెను మళ్లీ నింపకూడదు.

సమాధానం రేపటి సంచికలో

దైలీ సుడోకు -70

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 3 | | 2 | | | | | 1 |
| | | 8 | | | | | | 4 |
| | 7 | 4 | | 3 | | 9 | 6 | |
| | | | 1 | 8 | | | | 7 |
| | 1 | | 6 | | 9 | | 3 | |
| 8 | | | | 7 | 5 | | | |
| | 4 | 1 | | 6 | | 8 | 9 | |
| 7 | | | | | | 4 | | |
| 9 | | | | | 3 | | 7 | |


## ట్వీట్





**భారతదేశంలో వ్యాపారరంగాల్లో రాణిస్తున్న మహిళలకు తగినంత గౌరవం లభిస్తున్నదని మీరు అనుకుంటున్నారా? తగిన హక్కులు ఇస్తున్నారని భావిస్తున్నారా?**

**ఉపాసన కొణిదెల**
@upasanakonidela



ఉపాసనను ట్విట్టర్‌లో ఫాలో అవుతున్న వారి సంఖ్య

10,03,167

## కామన్‌మ్యాన్ వాయిస్

ఎన్నడూ ఎద్దు ముఖం సూడనోళ్లు, ఎవుసం అంటే తెలవనోళ్లు, నాట్లు అంటే తెలవనోళ్లు, గిట్టుబాటు ధర అంటే తెలవనోళ్లు, అసలు రైతు కష్టం అంటే ఏందో తెలవనోళ్లు కూడా కాళేశ్వరం ఎందుకు అనవట్టే. కేసీఆర్ ఏమన్నా సొంత పైసలతోటి కట్టిండా అని అడగవట్టే. ఇందుకు గదా.

–Sudheer Kumar Thandra

జీవితం అన్నింటిని పరిచయం చేస్తుంది. తిని ఖాళీగా కూర్చునే రోజులను, తినడానికి టైం దొరకని రోజులను, నిద్రపట్టని రాత్రులను, నిద్రలేని రాత్రులను, ఘోరమైన ఓటమిని, ఘనమైన గెలుపుని, ఆకాశానికి ఎత్తే అభిమానాన్ని, పాతాళానికి తొక్కే మోసాన్ని, బాధలో తోడుగా ఉండే బంధాన్ని, బాధించే బంధువులను.. ఇలా అందరినీ..

–Bhaskar Rudroji

## వైరల్ వీడియో





**ఓ మహిళా క్రికెటర్ జీవిత చరిత్ర తెరకెక్కుతున్న చిత్రం కౌసల్య కృష్ణమూర్తి. ఈ సినిమాకు సంబంధించిన టీజర్ యూట్యూబ్‌లో విడుదలయింది. ట్రెండింగ్ వీడియోగా కొనసాగుతున్నది.**

Kousalya Krishnamurthy Official Teaser | Aishwarya Rajesh, Rajendra Prasad, Sivakarthikeyan

Total views : 5,85,194+

Published on Jun 18, 2019

# మూడో రాజుగారి గది ప్రారంభం!




అశ్విన్, తమన్నాలపై క్లాప్‌నిస్తున్న దిల్‌రాజు

హారర్ ఎంటర్‌టైనర్ ఇతివృత్తాలతో రూపొందిన 'రాజుగారి గది' 'రాజుగారి గది-2' చిత్రాలు వినోదాన్ని పంచుతూనే భయపెట్టాయి. తాజాగా ఈ సిరీస్‌లో 'రాజుగారి గది-3' రూపొందుతున్నది. తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం గురువారం ప్రారంభమైంది. ఓంకార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓక్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్నది. అశ్విన్ ముఖ్య పాత్రధారి. పూజా కార్యక్రమాల అనంతరం చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత దిల్‌రాజు క్లాప్‌నివ్వగా, అలోక్ జైన్ కెమెరా స్విఛాన్ చేశారు. 'విభిన్నమైన కథ, కథనాలతో తెరకెక్కుతున్న చిత్రమిది. తమన్నా పాత్ర నవ్యపంథాలో ఉంటుంది. శుక్రవారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్‌లో ప్రధాన తారాగణంపై కీలక ఘట్టాలను చిత్రీకరిస్తాం' అని చిత్రబృందం తెలిపింది. ఊర్వశి, అలీ, బ్రహ్మాజీ, ప్రభాస్ శ్రీను, హరితేజ, అజయ్‌ఘోష్ కీలక పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ఛోటా కె నాయుడు, ఎడిటర్: గౌతం రాజు, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా.

నమస్తే తెలంగాణ
చిత్రం
[ కరీంనగర్ ]
శుక్రవారం 21 జూన్ 2019

# శేఖర్‌కమ్ముల దర్శకత్వంలో..



నాగచైతన్య



సాయిపల్లవి

శేఖర్ కమ్ముల సినిమాలకు ఓ బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఆయన దర్శకత్వం వహించే సినిమాలు నిర్మాణ దశ నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి. 'ఫిదా' తర్వాత ఆయన సినిమా ఏమిటన్నది అందరిలోనూ ఉత్సుకతను కలిగించింది. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల తాజా చిత్రాన్ని ప్రకటించారు. నాగచైతన్య కథానాయకుడిగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. ఏషియన్ మూవీస్ పతాకంపై నారాయణదాస్ నారంగ్, ఎఫ్‌డీసీ ఛైర్మన్ పీ.రామ్మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. నాగచైతన్యకు జోడీగా సాయిపల్లవి నటించనుంది.'ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ కార్యక్రమాలు మొదలయ్యాయి. సెప్టెంబర్ మొదటివారంలో చిత్రీకరణ ఆరంభించి డిసెంబర్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. 70రోజుల్లో షూటింగ్ పూర్తి చేసేలా ప్లాన్ చేశాం. ఈ సినిమాకు పనిచేయబోయే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తాం' అని నిర్మాణ సంస్థ తెలిపింది.



సతీష్ వేగేశ్న, మెహరీన్, కల్యాణ్‌రామ్, శివలెంక కృష్ణప్రసాద్, ఉమేష్ గుప్తా

# కల్యాణ్‌రామ్ చిత్రం మొదలైంది

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సతీష్ వేగేశ్న దర్శకుడు. మెహరీన్ కథానాయిక. ఈ సినిమా ద్వారా ఆడియో కంపెనీ ఆదిత్య మ్యూజిక్ నిర్మాణరంగంలోకి అడుగుపెడుతున్నది. శివలెంక కృష్ణప్రసాద్ సమర్పణలో ఉమేష్ గుప్తా నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి సంగీత దర్శకుడు గోపీసుందర్ క్లాప్‌నివ్వగా, జగదీష్‌గుప్తా కెమెరా స్విచాన్ చేశారు. నిర్మాత ఉమేష్ గుప్తా గౌరవ దర్శకత్వం వహించారు. 'జూలై 24 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్, రాజమండ్రి, ఊటీ పరిసర ప్రాంతాల్లో నిరవధికంగా చిత్రీకరణ జరుపుతాం. చక్కటి భావోద్వేగాలు మేళవించి దర్శకుడు సతీష్ వేగేశ్న ఈ చిత్ర కథను సిద్ధం చేశాడు. అన్ని వర్గాలను అలరించే చిత్రమవుతుంది' అని నిర్మాత తెలిపారు. వి.కె.నరేష్, సుహాసిని, తనికెళ్ల భరణి, పవిత్రాలోకేష్, రాజీవ్ కనకాల, వెన్నెల కిషోర్, ప్రవీణ్, ప్రభాస్‌శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రాజ్ తోట, సంగీతం: గోపీసుందర్, ఎడిటింగ్: తమ్మిరాజు, ఆర్ట్: రామాంజనేయులు, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సతీష్ వేగేశ్న.

# బెదిరింపులకు భయపడకుండా..



ప్రశాంత్‌గౌడ్

'ఓటర్' సినిమాను కొందరు అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. విడుదలను ఆపాలంటూ ఫోన్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. వారి బెదిరింపులకు భయపడకుండా నేడు ఈ సినిమాను విడుదల చేస్తున్నాం' అని అన్నారు ప్రశాంత్‌గౌడ్. మంచు విష్ణు, సురభి జంటగా నటిస్తున్న చిత్రం 'ఓటర్'. జి కార్తిక్ దర్శకుడు. జాన్ సుధీర్ పూదోట నిర్మించారు. సార్థక్ మూవీస్ పతాకంపై ప్రశాంత్ గౌడ్ ఈ చిత్రాన్ని విడుదలచేస్తున్నారు. నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్ర నిర్మాత, దర్శకుడిపై 24ఫిల్మ్ ఫ్యాక్టరీ సంస్థ విడుదలను ఆపాలంటూ కోర్టులో కేసు పెట్టింది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ 'ఓటర్ విలువను చాటిచెప్పే చిత్రమిది. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకులు తప్పు చేస్తే ప్రజలు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో చర్చిస్తున్నాం. చిత్ర హక్కులు తీసుకున్న తర్వాత వివాదంలో ఉన్నట్లు తెలిసింది. న్యాయపరమైన సలహాలు తీసుకొని విడుదల చేస్తున్నాం. సినిమాకు సంబంధించి సృజనాత్మకపరమైన విభేదాలతో నిర్మాతకు, నాకు సంబంధం ఉండదు' అని తెలిపారు.

# నటుడికి ఇమేజ్ ఓ శాపం!

**'2016లో మల్లేశంగారికి పద్మశ్రీ పురస్కారం వచ్చినప్పుడు ఇలాంటి గొప్పవాళ్ల కథలు చెప్పాలని తరుణ్ భాస్కర్, నేను అనుకున్నాం. అది ఇప్పటికి కుదిరింది' అన్నారు ప్రియదర్శి. ఆయన నటించిన తాజా చిత్రం 'మల్లేశం'. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా రాజ్ ఆర్ తెరకెక్కించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ప్రియదర్శి గురువారం హైదరాబాద్‌లో పాత్రికేయులతో ముచ్చటించారు.**



ప్రియదర్శి

**రాజ్ నన్ను నమ్మారు..**

'చింతకింది మల్లేశం పాత్రను నేను చేయగలనా? అనే నమ్మకం నాకు లేదు. కానీ రాజ్ నేను చేయగలనని నన్ను నమ్మి స్క్రిప్ట్ చదవమన్నాడు. స్క్రిప్ట్ చదివిన తరువాత అద్భుతంగా అనిపించింది. నన్ను కేవలం హీరో స్నేహితుడిగా, హాస్య నటుడిగానే కాకుండా ఇలాంటి పాత్రల్లోనూ ప్రేక్షకులు చూస్తారనే నమ్మకం ఏర్పడింది. ఆ తరువాత ఈ పాత్రని ఎలా చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని దర్శకుడు రాజ్, నేను చర్చించుకున్నాం.

**ఓ సవాల్‌గా తీసుకున్నాను..**

ఈ పాత్ర చేయాలని నిర్ణయించుకున్నాక ఇమేజ్ గురించి అసలు ఆలోచించలేదు. నా దృష్టిలో ఒక నటుడికి ఇమేజ్ అనేది శాపం లాంటిది. ఇండస్ట్రీలో ఒక పాత్రలో సక్సెస్ అయితే చుట్టూ ఓ ఇమేజ్ ఏర్పాటవుతుంది. దీనికి నేను ఎప్పుడూ భిన్నంగా వెళ్లాలనే ఆలోచించాను. నటీనటుల్ని ఒకే చట్రానికి పరిమితం చేయడం అన్నది నాకు నచ్చదు. ఇండస్ట్రీలో చాలా మంచి నటులున్నారు. అందరిని కొత్త కోణంలోనే చూడాలనుకుంటాను. అలాగే నన్ను కూడా. 'పెళ్లి చూపులు' రిలీజైన తరువాత 'ఘాజీ' విడుదలైంది. ఆ సినిమాలో నేను సీరియస్ పాత్రలో కనిపించినా థియేటర్లలో తెరపై నన్ను చూసిన ప్రేక్షకులు నవ్వుకున్నారు. అప్పుడే నిర్ణయించుకున్నాను. నా పాత చిత్రాల్ని మర్చిపోయే స్థాయిలో నేను ఏదైనా చేయాలని 'మల్లేశం'ని సవాల్‌గా తీసుకున్నాను. వైఫ్ ఆఫ్ రామ్, కణం చిత్రాల్లో గత చిత్రాలకు భిన్నంగా నటించాను. అవిచ్చిన ధైర్యంతోనే 'మల్లేశం'లో నటించాను.

**ప్యాడ్‌మెన్, మాంజీల తరువాత..**

శారాజీ పేట అనే ఓ మారుమూల గ్రామంలో పుట్టి మధ్య తరగతి ఇబ్బందుల్ని ఎదుర్కొని మగ్గం నేసే చేనేత కళాకారుడిగా పేరు తెచ్చుకుని అమ్మ బాధ చూడలేక ఆసు యంత్రాన్ని కనిపెట్టాలన్న తపనే ఈ చిత్రానికి ప్రధాన బలం. ఇంత కంటే నేను గొప్ప ప్రేమకథను వినలేదు. ఒక కొడుకు తల్లి కోసం ఇంత చేయగలడా? అనిపించింది. ఆరవ తరగతి డ్రాపౌట్ ఇంత అచీవ్ చేయగలరని ఎవరూ ఊహించరు. మల్లేశం టెడ్ టాక్ చూసినప్పుడు ఆయనలో ఎంత అవగాహన పెరిగితే ఇంతటి అసాధారణమైనది సాధించగలడు అనిపించింది.

**కొత్త ఒరవడికి శ్రీకారం..**

సినిమాలో పనిచేస్తున్న మహిళలపై మగవాళ్లు శారీరకంగా ఎలాంటి ఇబ్బందులు కలిగించ కూడదని ఖచ్చితమైన నిబంధనలు పెట్టుకున్నాం. 24 శాఖలకు సంబంధించిన వారిలో ఎవరైనా ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించినా? అది రుజువైతే అతన్ని సినిమా నుంచి తొలగించడంతో పాటు సదరు మహిళకు జరిగిన నష్టపరిహారాన్ని సదరు వ్యక్తి నుంచి వసూలు చేయాలని నిబంధనలు పెట్టుకున్నాం. ఇది కీలక పాత్ర నుంచి ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. ఇలాంటి నిబంధనలతో ఈ సినిమా తెలుగు చిత్ర పరిశ్రమలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా భావిస్తున్నాను.

# విలువలున్న 'అక్షర'



నందితాశ్వేత

నందితా శ్వేత ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'అక్షర'. బి. చిన్నికృష్ణ దర్శకుడు. అహితేజ బెల్లంకొండ, సురేష్‌వర్మ అల్లూరి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్ర టీజర్‌ని గురువారం హైదరాబాద్‌లో దర్శకుడు అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ 'ఒక పాత్రికేయుడు రాసే అక్షరం వేల మందిని కదిలిస్తుంది. ఒక వివేకవంతుడు రాసే అక్షరం చాలా మందికి జ్ఞానాన్ని పంచుతుంది. ఒక రచయిత తెరమీద రాసే అక్షరం చాలా మందిలో ఆలోచనలను కదిలిస్తుంది. అక్షరానికి అంత విలువ, బాధ్యత వుంది. అలాంటి అక్షరం అనే టైటిల్‌తో వస్తున్న సినిమా మంచి విలువలతో వుంటుందని నమ్ముతున్నాను. టీజర్ బాగుంది. ఇలాంటి చిత్రాన్ని ముందుకు తీసుకొస్తున్న నిర్మాతలకు అభినందనలు. నందితా శ్వేత మంచి నటి. ఈ సినిమాలో తన లుక్స్ బాగున్నాయి. నాకున్న మంచి స్నేహితులలో చిన్నికృష్ణ ఒకరు. నా మొదటి సినిమా 'పటాస్' టేకాఫ్ అవడానికి అతను చేసిన సహాయం మర్చిపోలేను. ఒక దర్శకుడి ఆలోచన ఫెయిల్ అవ్వొచ్చు కానీ ప్రయత్నం ఫెయిల్ అవ్వకూడదు' అన్నారు. 'ఇప్పటి వరకు కామెడీ చిత్రాలు చేశాను. కానీ 'అక్షర'లో ఓ సీరియస్ పాయింట్‌ని చర్చించాను. నా జీవితంలో ప్రత్యేకమైన సినిమాగా నిలిచిపోతుంది' అని దర్శకుడు తెలిపారు. సందేశాత్మక చిత్రమిదని నందితా శ్వేత పేర్కొంది. ఆగస్టులో విడుదల చేస్తున్నామని నిర్మాతలు తెలిపారు.

**'ఏఐబీ అనే యూట్యూబ్ చానెల్‌కు చేసిన 'హానెస్ట్ వెడ్డింగ్' వీడియో వైరల్ అయ్యింది. 10 మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఓ పనిమీద ఆమ్‌స్టర్ డామ్ వెళ్లినప్పుడు కొంత మంది తెలుగు వాళ్లు నన్ను గుర్తుపట్టి ప్రోత్సహించారు. ఆ తరువాత తెలుగు దర్శకుల నుంచి మెసేజ్‌లు రావడం మొదలైంది. అలా వచ్చిందే 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ' అన్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ'. స్వరూప్ ఆర్.ఎస్.జె దర్శకుడు. రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో నవీన్ పొలిశెట్టి పాత్రికేయులతో ముచ్చటించారు.**

# రెండేళ్ల శ్రమ ఇది!



నవీన్ పొలిశెట్టి

**థియేటర్ ఆర్ట్స్ నుంచి..**

నా స్వస్థలం హైదరాబాద్. పుట్టింది పెరిగింది ఇక్కడే. నాన్న బిజినెస్‌మెన్. ఎన్ఐటి భోపాల్‌లో ఇంజినీరింగ్ చేశాను. వరంగల్ నిట్‌లో సీటొస్తే నేను దగ్గర వుండకూడదని భోపాల్ ఎన్ఐటీలో చేర్పించారు. చదువుకుంటూనే అక్కడ థియేటర్ ఆర్ట్స్ చేశాను. మా వాళ్ల బలవంతం మీద ఐఐటీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ఆ తరువాత హైదరాబాద్‌లో సూత్రధార్‌తో పాటు ముంబయిలో కూడా థియేటర్ ఆర్ట్స్ చేశాను. ముంబయిలో సినిమా ప్రయత్నాలు చేస్తూ రోజుకు రెండు మూడు ఆడిషన్‌లకు హాజరయ్యేవాడిని. ఎక్కడికి వెళ్లినా యాక్టింగ్ బాగుందన్నారు కానీ అవకాశాలు మాత్రం రాలేదు. కొన్ని ఆడిషన్‌లకు వెళ్లినప్పుడు ఢిల్లీ, హర్యానా నుంచి చాలా మంది సిక్స్ ప్యాక్ బాడీతో వచ్చేవాళ్లు. వాళ్ల మధ్య నన్ను చూసిన వాళ్లంతా వీడికి బాడీ లేదు. స్కిన్ కలర్ లేదని చెప్పి పంపించేస్తుండేవాళ్లు. అలా థియేటర్ ఆర్ట్స్ నుంచి మొదలైన జర్నీ యూట్యూబ్‌లో పాపులర్ అయ్యాక సినిమాల్లోకి మారింది. యూట్యూబ్ వీడియో చూసే నాకు 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'లో అవకాశం వచ్చింది.

**'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'తో...**

ఓ నాటక ప్రదర్శన కోసం హైదరాబాద్ వచ్చిన సందర్భంలో విజయ్ దేవరకొండతో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత ఇద్దరం కలిసి ఆ సమయంలో శేఖర్ కమ్ముల చిత్రం 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్' సినిమాకు హీరో పాత్ర కోసం ఆడిషన్‌లో పాల్గొన్నాం. అయితే మాకు విలన్ బ్యాచ్‌లో నటించే అవకాశం ఇచ్చారు. అలా 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'లో నటించాం. ఆ సినిమా తరువాత నేను ముంబయి వెళ్లిపోయాను.

**లోకల్ డిటెక్టివ్..**

మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో స్వరూప్ నేను చేసిన ఇంజినీరింగ్ వీడియో చూసి 'ఏజెంట్ సాయిశ్రీనివాస్ ఆత్రేయ' కోసం నన్ను ఎంపిక చేసుకున్నారు. నెల్లూరు లోకల్ డిటెక్టివ్ కథ ఇది. స్వరూప్ కథ చెప్పినప్పుడే టైటిల్ చెప్పాడు. నెల్లూరు లోకల్ స్లాంగ్‌ని అక్కడున్న నా మిత్రుల ద్వారా నేర్చుకున్నాను. తనని తాను ఓ ఇంటిలిజెంట్ డిటెక్టివ్‌గా ఫీలయ్యే వ్యక్తి కథ ఇది. అయితే అతని చుట్టూ వున్న వాళ్లు మాత్రం ఎల్ఐసీ ఏజెంట్ అంటూ హేళన చేస్తుంటారు. ఎక్కడికి వెళ్లినా ఎవరూ పట్టించుకోరు. అలాంటి వ్యక్తి ఓ సీరియస్ కేసుని ఎలా పరిష్కరించాడు? అది అతని జీవితాన్ని ఎలాంటి మలుపులు తిప్పింది అన్నదే ఈ చిత్ర కథ. స్వరూప్‌తో కలిసి స్క్రీన్‌ప్లే రాశాను. మా రెండున్నరేళ్ల శ్రమ ఇది. ప్రస్తుతం 'దంగల్' దర్శకుడు నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న హిందీ చిత్రం 'చిచోర్'లో నటిస్తున్నాను. తెలుగులో ఇంకా ఏ సినిమా అంగీకరించలేదు.

# అందమైన ప్రేమకథ



సుమయ

రామ్‌ప్రణీత్, సుమయ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం 'ప్రేమ జంట'. మహేష్ మొగుళ్ళూరి నిర్మాత. నిఖిలేష్ తొగరి దర్శకత్వం వహిస్తున్నారు. దగ్గుబాటి వరుణ్ విడుదలచేస్తున్నారు. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు సాగర్ మాట్లాడుతూ 'ప్రేమ జంటకు ఎదురయ్యే అవరోధాలను హృద్యంగా ఆవిష్కరించారు. నిర్మాణ విలువలు, నటీనటుల అభినయం బాగున్నాయి' అని తెలిపారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ 'యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. పెళ్లి చేసుకోవడానికి కనీస వయసు ఉంది కానీ ప్రేమకు మాత్రం ఎందుకు లేదనే ఇతివృత్తంతో రూపొందిస్తున్నాం. చిన్న వయసులోనే ప్రేమలో పడితే జరిగే అనర్థాలను చర్చించే చిత్రమిది' అని తెలిపారు. అందమైన అమ్మాయికి, చలాకీ అబ్బాయికి జరిగే ప్రేమకథ ఇదని నిర్మాత తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సుమయ తదితరులు పాల్గొన్నారు.

# నిపుణ — విద్య ఉద్యోగ సమాచారం —

## ఎన్ఐఆర్ఆర్‌హెచ్‌లో

**ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ రిప్రొడక్టివ్ హెల్త్ (ఎన్ఐఆర్ఆర్‌హెచ్) వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలచేసింది.**

icmr NIRRH
INDIAN COUNCIL OF MEDICAL RESEARCH
NATIONAL INSTITUTE FOR RESEARCH IN REPRODUCTIVE HEALTH

- **మొత్తం ఖాళీలు:** 11 (అసిస్టెంట్-5, పర్సనల్ అసిస్టెంట్-1, లోయర్ డివిజన్ క్లర్క్-5)
- **అర్హతలు :** ఏదైనా బ్యాచిలర్ డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఎల్‌డీసీ పోస్టులకు ఇంటర్‌తోపాటు ఇంగ్లిష్/హిందీలో టైపింగ్ సామర్థ్యం ఉండాలి.
- **వయస్సు:** 27 ఏండ్లకు మించరాదు. (అసిస్టెంట్‌కు 30/40 ఏండ్లు)
- **పే స్కేల్:** ఎల్‌డీసీ పోస్టులకు రూ. 19,900-63,200, మిగతా పోస్టులకు రూ. 35,400-1,12,400/-
- **ఎంపిక:** రాతపరీక్ష ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 2
- **పరీక్షతేదీ:** జూలై 26
- **వెబ్‌సైట్:** www.nirrh.res.in

## నేవీలో 2700 సెయిలర్ పోస్టులు

**కేంద్ర రక్షణశాఖ పరిధిలోని ఇండియన్ నేవీ సెయిలర్ పోస్టుల భర్తీకి నిర్వహించే ఏఏ & ఎస్ఎస్ఆర్ -ఫిబ్రవరి/2020 బ్యాచ్‌లో ప్రవేశాల కోసం అర్హత గల అవివాహిత పురుషుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది.**



- ఏఏ &ఎస్ఎస్ఆర్-ఫిబ్రవరి 2020 బ్యాచ్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 2700 (ఆర్టిఫైజర్ అప్రెంటిస్ (ఏఏ)-500, సీనియర్ సెకండరీ రిక్రూట్స్ (ఎస్ఎస్ఆర్)-2200)
- **విద్యార్హతలు:** ఇంటర్/10+2 లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. ఇంటర్ స్థాయిలో మ్యాథ్స్, ఫిజిక్స్‌తోపాటు కెమిస్ట్రీ/బయాలజీ లేదా కంప్యూటర్ సైన్స్‌లలో ఏదో ఒక సబ్జెక్టు చదివి ఉండాలి.
- **వయస్సు:** 2000 ఫిబ్రవరి 1 నుంచి 2003 జనవరి 31 మధ్య జన్మించి ఉండాలి.
- **పే & అలవెన్సులు:** శిక్షణలో నెలకు రూ. 14,600/- ఇస్తారు. ట్రెయినింగ్ పూర్తయిన తర్వాత రూ. 21,700 - 69,100 + ఎంఎస్‌పీ రూ. 5,200/- + ఎక్స్ గ్రూప్ పే రూ. 6200/- + డీఏ ఇస్తారు.
- **పదోన్నతులు:** సెయిలర్ నుంచి మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ - 1 (సుబేదార్‌కు సమాన స్థాయి) వరకు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామ్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ద్వారా
- రాతపరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఈ పరీక్షలో ఇంగ్లిష్, సైన్స్, మ్యాథ్స్, జనరల్ నాలెడ్జ్‌పై ప్రశ్నలు ఇస్తారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నపత్రం ఇంటర్ స్థాయిలో ఉంటుంది. పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు
- ప్రతి తప్పు సమాధానానికి 0.25 లేదా 1/4 మార్కులను తగ్గిస్తారు. అభ్యర్థులు ప్రతి సెక్షన్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాలి.

**ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ (పీఎఫ్‌టీ):**

- 7 నిమిషాల్లో 1.6 కి.మీ దూరాన్ని పరుగెత్తాలి. 20 ఉతక్, బైఠక్ (గుంజీలు), 10 పుష్ అప్స్ చేయాలి.
- **శారీరక ప్రమాణాలు:** 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు, ఛాతీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ వ్యాకోచించాలి.
- **శిక్షణ:** 2020 ఫిబ్రవరిలో ఆర్టిఫైజర్ అప్రెంటిస్ (ఏఏ)లకు 9 వారాల పాటు బేసిక్ ట్రెయినింగ్ & సీనియర్ సెకండరీ రిక్రూట్స్ (ఎస్ఎస్ఆర్)లకు 22 వారాల పాటు బేసిక్ ట్రెయినింగ్‌ను ఐఎన్ఎస్ చిల్కాలో ఇస్తారు. దీనితోపాటు ప్రొఫెషనల్ ట్రెయినింగ్‌ను నేవల్ ట్రెయినింగ్ కేంద్రాల్లో ఇస్తారు.
- శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్న వారికి ఏఏలకు 20 ఏండ్లు, ఎస్ఎస్ఆర్‌లకు 15 ఏండ్లు కాలపరిమితికి నియామక ఉత్తర్వులు ఇస్తారు.
- **అప్లికేషన్ ఫీజు:** 205/- (ఎస్సీ/ఎస్టీలకు ఫీజులో మినహాయింపు ఉంటుంది)
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **రిజిస్ట్రేషన్ ప్రారంభం:** జూన్ 28
- **చివరితేదీ:** జూలై 10
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

## ఎస్‌బీఐలో జేఎస్ మేనేజర్లు


**ఎస్‌బీఐ పేమెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జోనల్ సేల్స్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**



- **పోస్టు:** జోనల్ సేల్స్ మేనేజర్
- **అర్హతలు:** డిగ్రీ/పీజీ ఉత్తీర్ణులు.
- **అనుభవం:** సంబంధిత రంగంలో కనీసం నాలుగేండ్ల అనుభవం ఉండాలి.
- **ఖాళీలు ఉన్న ప్రదేశాలు:** సికింద్రాబాద్, నిజామాబాద్, నల్లగొండ, వరంగల్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 26
- **వెబ్‌సైట్:** www.sbipspl.com

## ఐఎంఎస్‌లో

**చెన్నైలోని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ (ఐఎంఎస్)లో ప్రాజెక్టు పొజిషన్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**




- **పోస్టు:** ప్రాజెక్టు పొజిషన్
- **మొత్తం ఖాళీలు:** 10
- ఈ పోస్టులను పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేస్తారు. అర్హతలు, ఎంపిక వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** www.imsc.res.in

## టొబాకో బోర్డులో

**గుంటూరులోని టొబాకో బోర్డులో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.**

- **మొత్తం ఖాళీలు:** 41 (ఫీల్డ్ ఆఫీసర్/టెక్నికల్ అసిస్టెంట్-25, అకౌంటెంట్/సూపరింటెండెంట్-16)
- **అర్హత:** ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులకు బీఎస్సీ (అగ్రికల్చర్), అకౌంటెంట్ పోస్టులకు ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. ట్యాలీ అకౌంట్స్ సాఫ్ట్‌వేర్‌లో డిప్లొమా/సర్టిఫికెట్ ఉండాలి.
- **పే స్కేల్:** రూ.9,300-34,800 +గ్రేడ్ పే రూ.4200/-
- **అప్లికేషన్ ఫీజు :** రూ. 500 + జీఎస్‌టీ
- **ఎంపిక:** రాతపరీక్ష ద్వారా
- ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులకు రాతపరీక్షలో భాగంగా నాలెడ్జ్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్-60, జనరల్ నాలెడ్జ్-20, జనరల్ ఇంగ్లిష్-20 ప్రశ్నల చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు.
- అకౌంటెంట్ పోస్టులకు రాతపరీక్షలో భాగంగా రీజనింగ్ ఎబిలిటీ-25, జనరల్ అవేర్‌నెస్/నాలెడ్జ్ ఆఫ్ అకౌంటింగ్ ప్రిన్స్‌పుల్స్-50, ఇంగ్లిష్ లాంగ్వేజ్-25, న్యూమరికల్ ఎబిలిటీ-25, ఆఫీస్ వర్క్ ఆప్టిట్యూడ్-25 విభాగాల నుంచి మొత్తం 150 ప్రశ్నలు ఇస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** www.indiantobacco.com



హార్ధిక కృతజ్ఞాభివందనములు
నమస్తే తెలంగాణ దిన పత్రికకు
8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రారంభోత్సవం
21-06-2019
ఇంతటి మహోత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను
ప్రారంభం చేయనున్న మన ప్రియతమ
ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి
కృతజ్ఞతాభివందనములు.
మీ అడుగు జాడలో నడిచే..శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు
ZP.చైర్ పర్సన్, సూర్యపేట జిల్లా
TANISHKA MULTIVISIONS




THE WARRIOR OF TELANGANA
అపర భగీరథుడు కే సీ ఆర్ మానస పుత్రిక,
తెలంగాణా జల స్వప్నం అత్యల్ప కాలంలో పూర్తయిన
అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం
ప్రాజెక్టు ప్రారంభోత్సవ శుభ సందర్భంగా
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
లక్ష్మణ్ కొణతం
నిర్మాత
SAMANVI CREATIONS
గులాల్
THE WARRIOR OF TELANGANA
LAKSHMAN KONATHAM RAVIKUMAR PANASA
K.V.VIJAYENDRA PRASAD PEDDINTI ASHOK KUMAR KISHORE KUMAR PULLA
నమస్తే తెలంగాణ పత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




DOLPHIN ENTERTAINMENT
A GEETHA FILM DISTRIBUTION RELEASE
నేడే
విడుదల
1ST
ఫస్ట్ ర్యాంక్ రాజు
విద్య 100% బుద్ధి 0%
100% FUN GUARANTEED FUN 100%
PRODUCED BY MANJUNATH V KANDKUR DIRECTED BY NARESH KUMAR HN (HOSAHALLI)
DOP SHEKAR CHANDRA MUSIC KIRAN RAVINDRANATH LYRICS VANAMAALI EDITOR GIRI MAHESH ART SATYA SRINIVAS DIALOGUES AYYAN SHRAVAN
ACTION REAL SATISH CO-DIRECTOR MADHU KUMAR K.T PRO VAMSI SHEKAR BACKGROUND SCORE JEEVAN BABU
/RajuRank /FirstRankRajuTelugu /Dolphin_Entertainment /DolphinEntertainment
U/A




నేడే విడుదల
SWADHARM
AGENT సాయి శ్రీనివాస ఆత్రేయ
PRODUCER RAHULYADAV NAKKA STORY DIALOGUES & DIRECTION SWAROOP RSJ
SCREENPLAY SWAROOP RSJ -NAVEEN POLISHETTY MUSIC MARK K ROBIN DOP SUNNY KURAPATI
AMIT TRIPATI ART DIRECTOR KRANTHI PRIYAM NAGARJUN THALAPALLI LYRICS KRISHNA KANTH
MONIKA YADAV -VANAJA YADAV PRO VAMSI-SHEKAR SRIHARI PEDAMALLU
STARRING NAVEEN POLISHETTY SHRUTI SHARMA
CASHBACK
madhura audio